


RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in




ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :270 సోమవారం , జనవరి 26, 2026, పేజీలు -20 వెల :5/-

# జాగృతి పార్టీలో చేరండి..

## మహేశ్ గౌడ్‌కు కవిత ఆఫర్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌కు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక సూచన చేశారు. మహేశ్ కుమార్ గౌడ్‌ను జాగృతి పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. జాగృతిలో చేరితే ఆయనకు మంచి పోస్ట్ ఇస్తానంటూ ఆఫర్ చేశారు. ఆదివారం నాడు హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో మీడియాతో కవిత మాట్లాడారు. కాంగ్రెస్ ఓడిపోయే పార్టీ.. తనను కాంగ్రెస్‌లో చేర్చుకోమని టీపీసీసీ అధ్యక్షుడు అంటున్నారని కవిత అన్నారు. అసలు తానెందుకు కాంగ్రెస్‌లో చేరతాను..? అంటూ ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయే పార్టీ అని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో జాగృతి గెలువబోతుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. తనను బద్నాం చేసే పనిలో మహేశ్ గౌడ్ ఉన్నారని ఆరోపించారు. తాను కాంగ్రెస్‌లో చేరతానని మహేశ్ కుమార్ గౌడ్‌కు కల వచ్చిందా..? అని ఎద్దేవా చేశారు. ఆయన మానసిక పరిస్థితి చెక్ చేసుకోవాలని హితవు పలికారు. బలమైన రాజకీయ పార్టీగా జాగృతిని మార్చే ప్రయత్నం చేస్తున్నానని కవిత పేర్కొన్నారు. సృజన్‌రెడ్డికి కాంట్రాక్ట్‌లు ... -మిగతా 2లో




### తెలంగాణ ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు..





**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** ప్రజాస్వామిక, గణతంత్ర, లౌకిక, సామ్యవాద, సార్వభౌమ దేశంగా భారత దేశం ప్రగతి పథంలో దూసుకెళ్లాలని, అందుకు అధారమైన రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26వ తేదీ దేశ ప్రజలందరికీ పండుగ వంటిదని సీఎం పేర్కొన్నారు . జాతీయోద్యమ నాయకులు, రాజ్యాంగ నిర్మాతలు ఆకాంక్షలకు అనుగుణంగా అనేక అభివృద్ధి, సంక్షేమ, ప్రజాహిత కార్యక్రమాలను తమ ప్రభుత్వం అమలు చేస్తోందని సీఎం తెలియజేశారు.

# కేంద్ర ప్రభుత్వం 2026 సంవత్సరానికి పద్మ పురస్కారాల ప్రకటన

●సినీ నటులు మురళీమోహన్, రాజేంద్రప్రసాద్ లకు 'పద్మశ్రీ'... మొత్తం 113 మంది 'పద్మశ్రీ'ల జాబితా ఇదిగో! ●వివిధ రంగాలకు చెందిన 113 మంది ప్రముఖులకు పద్మశ్రీ అవార్డులు ●తెలుగు రాష్ట్రాల నుంచి మురళీ మోహన్, దీపికా రెడ్డి, గద్దె రాజేంద్ర ప్రసాద్‌లకు పురస్కారం ●మరణానంతరం గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్, రామారెడ్డి మామిడిలకు గౌరవం ●క్రీడాకారులు రోహిత్ శర్మ, హర్మన్‌ప్రీత్ కౌర్‌లకు పద్మశ్రీ 2



### పద్మ పురస్కారాలకు ఎంపికైన వారికి సీఎం రేవంత్‌రెడ్డి అభినందనలు

వివరాలు 2లో..

# సింగరేణి స్కామ్‌లో సీఎం రేవంత్ సూత్రధారి



- సింగరేణిలో భారీ అవినీతి జరిగిందన్న హరీశ్ రావు
- సీఎం రేవంత్ సూత్రధారని, ఆయన బావమరిది లబ్ధిదారుడని ఆరోపణ
- సైట్ విజిట్ సర్టిఫికెట్ టెండర్లను రద్దు చేసి, సీబీఐ విచారణ జరపాలని డిమాండ్
- సింగరేణి లాభాలను దాచిపెట్టి కార్మికుల బోనస్ తగ్గించారని విమర్శ
- అవినీతిపై కేంద్రం మౌనం వీడాలని, బీజేపీ-కాంగ్రెస్ కుమ్మక్కయ్యాయని ఆరోపణ

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** సింగరేణి కాలరీస్‌లో భారీ అవినీతి జరిగిందని, దీని వెనుక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన ఆరోపణలు చేశారు. 'సైట్ విజిట్ సర్టిఫికెట్' నిబంధనతో జారీ చేసిన టెండర్లన్నింటినీ తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివారం మీడియాతో మాట్లాడిన ఆయన, ఈ కుంభకోణంపై జ్యుడీషియల్ లేదా సీబీఐ విచారణ జరపాలని కోరారు. ఈ కుంభకోణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే సూత్రధారి అని, ఆయన బావమరిది సృజన్ రెడ్డి ప్రధాన లబ్ధిదారుడని హరీశ్ రావు ఆరోపించారు. -మిగతా 2లో

# నాంపల్లి అగ్నిప్రమాదం..

## మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా

-నాంపల్లి అగ్నిప్రమాద మృతుల కుటుంబాలకు ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా
-ఒక్కో కుటుంబానికి రూ. 5 లక్షల చొప్పున ఆర్థిక సాయం
-షాపు యజమాని నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని ప్రాథమిక నిర్ధారణ
-బాధ్యులపై కఠిన చర్యలు తప్పవన్న మంత్రి పొంగులేటి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** హైదరాబాద్‌లోని నాంపల్లిలో జరిగిన భారీ అగ్నిప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలిచింది. మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందిస్తామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. ఈ ఘటన అత్యంత దురదృష్టకరమని, ఐదుగురు ప్రాణాలు కోల్పోవడం తనను 2లో







# బీఆర్ఎస్ ఓ పెద్ద జోక్ వేసింది

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఛానెల్‌ను నిషేధిస్తున్నట్లు బీఆర్ఎస్ పార్టీ ప్రకటించడం పెద్ద జోక్ అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ పార్టీని ఎన్నడో నిషేధించారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ అడుగులకు మడుగులొత్తే అనుకూల మీడియా మాదిరిగానే ఇతర మీడియా ఉండాలనుకోవడం మిగతా 2లో

# ఏబీఎన్ ఛానెల్ చర్చల్లో పాల్గొనబోమని బీఆర్ఎస్ ప్రకటన


BHARAT RASHTRA SAMITHI

- ఎమ్మెల్సీ రవీందర్ రావు పట్ల ఏబీఎన్ ప్రతినిధి తీరుపై నిరసన
- పార్టీ కార్యాలయాల్లోకి ఏబీఎన్, ఆంధ్రజ్యోతికి ప్రవేశం లేదని స్పష్టం
- గతంలోనూ ఆంధ్రజ్యోతి వైఖరిపై బీఆర్ఎస్ ఆరోపణలు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** ఏబీఎన్-ఆంధ్రజ్యోతి మీడియా సంస్థలను బహిష్కరిస్తున్నట్టు బీఆర్ఎస్ పార్టీ సంచలన నిర్ణయం తీసుకుంది. ఇకపై ఏబీఎన్ ఛానెల్‌లో జరిగే చర్చా కార్యక్రమాల్లో తమ పార్టీ నేతలు పాల్గొనరని, అలాగే తమ పార్టీ కార్యాలయాల్లోకి ఆ సంస్థ ప్రతినిధులను అనుమతించబోమని అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీ ఓ ప్రకటన విడుదల చేసింది. -మిగతా 2లో

# జమిలి ఎన్నికలకు ముహూర్తం ఫిక్సా?

-నియోజకవర్గాల పునర్విభజన
-దేశ రాజకీయాల్లో కొత్త దశకు సంకేతాలు
-స్థిర పాలనకా... రాజకీయ పార్టీల లాభాలకా

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** దేశ రాజకీయ వ్యవస్థ దిశానిర్దేశాన్ని మార్చే స్థాయిలో జమిలి ఎన్నికల ప్రతిపాదన మళ్లీ కేంద్రబిందువుగా మారుతోంది. ప్రస్తుత సమావేశాల్లో కాకపోయినా, వచ్చే పార్లమెంటు సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్నట్లు కొన్ని సంకేతాలు బలపడుతున్న వేళ, రాజకీయ వర్గాల్లో 2




## ధరణి లోని లొసుగులను ఆసరాగా చేసుకుని రూ.కోట్ల స్కాంకి పాల్పడ్డారు

-మంత్రి పొంగులేటి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి**



భూభారతి వచ్చాకే అక్రమాలు, అవకతవకలు జరిగాయని తప్పుడు ప్రచారం చేస్తున్నారు .దీనిపై నిపుణులతో ఓ కమిటీ వేశాం .గత బీఆర్ఎస్ హయాంలోనే మేజర్ గా అక్రమాలు జరిగినట్లు నిర్ధారణ అయింది .దాదాపు రూ 3.9 కోట్ల అక్రమాలు జరిగాయి.

## మేడారం జాతరకు రవాణా శాఖ తరపున అన్ని ఏర్పాట్లు చేశాం

-మంత్రి పొన్నం ప్రభాకర్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:**

రాష్ట్రవ్యాప్తంగా 51 కేంద్రాల నుంచి 4 వేల స్పెషల్ బస్సులు అందుబాటులో ఉంచాం చిన్న పిల్లలు తప్పిపోకుండా ఉండేందుకు కూడా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం జాతరకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలతో ఏర్పాట్లు పూర్తి చేసింది .






### త్వరలోనే మూడో ప్రపంచ ఆర్థిక వ్యవస్థగా భారత్..

జాతిని ఉద్దేశించి రాష్ట్రపతి గణతంత్ర ప్రసంగం

వివరాలు 2లో..

## తెలంగాణలో అమల్లోకి కొత్త రిజిస్ట్రేషన్ విధానం..

-కొత్త వ్యక్తిగత వాహనాలకు షోరూంలలోనే శాశ్వత రిజిస్ట్రేషన్
-ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే తిప్పలు తప్పాయని హర్షం
-వాణిజ్య, పాత వాహనాలకు మాత్రం పాత విధానమే వర్తింపు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణలో కొత్త వాహనాల కొనుగోలుదారులకు ప్రభుత్వం శుభవార్త అందించింది. ఇకపై వాహన రిజిస్ట్రేషన్ కోసం రవాణా శాఖ (ఆర్‌టీఏ) కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వాహనం కొనుగోలు 2

## పద్మ పురస్కారాలకు ఎంపికైన వారికి సీఎం రేవంత్‌రెడ్డి అభినందనలు

**-మొదటి పేజీ తరువాయి:** పద్మ పురస్కారాలకు ఎంపికైన వారికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభినందనలు తెలిపారు. పద్మశ్రీ వరించిన 11 మంది తెలుగువారికీ సీఎం శుభాకాంక్షలు తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, ప్రముఖ క్యాన్సర్ వ్యాధి నిపుణులు నోరి దత్తాత్రేయుడుకి పద్మ భూషణ్ వరించడంపై హర్షం వ్యక్తం చేశారు. సైన్స్ అండ్ టెక్నాలజీ రంగం నుంచి గడ్డమణుగు చంద్రమౌళి, కృష్ణమూర్తి బాలసుబ్రహ్మణ్యన్, కుమారస్వామి తంగరాజ్, వైద్య రంగంలో గూడూరు వెంకట్ రావు, పాల్కొండ విజయానంద్ రెడ్డి, పశు సంవర్థక రంగంలో మామిడి రామారెడ్డి, కళా రంగం నుంచి దీపికారెడ్డి, మురళీ మోహన్, రాజేంద్ర ప్రసాద్, గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ లకు పద్మ శ్రీ పురస్కారాలు దక్కడంపై ముఖ్యమంత్రి సంతోషం వ్యక్తం చేశారు. సేవా, కళా, ఇతర రంగాల్లో వారు చూపిన అంకితభావం, సేవలతోనే ప్రతిష్టాత్మక పురస్కారాలకు ఎంపికయ్యారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## నాంపల్లి అగ్నిప్రమాదం..

**-మొదటి పేజీ తరువాయి:** నిన్న నాంపల్లి స్టేషన్ రోడ్డులోని బచ్చా క్యాజిల్ ఫర్నిచర్ మాల్‌లో ఈ ఘోర ప్రమాదం చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ప్రకటించిన నష్టపరిహారాన్ని తక్షణమే అందించేలా చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందనకు మంత్రి పొంగులేటి ఆదేశాలు జారీ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, అగ్నిమాపక భద్రతా నిబంధనలను కఠినంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.ప్రాథమిక విచారణలో షాపు యజమాని నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లు తేలిందని మంత్రి వెల్లడించారు. ఇప్పటికే సంబంధిత వ్యక్తిని అదుపులోకి తీసుకున్నామని, ఘటనకు బాధ్యులైన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## ఏబీఎన్ ఛానెల్ చర్చల్లో పాల్గొనబోమని బీఆర్ఎస్ ప్రకటన

**-మొదటి పేజీ తరువాయి:** తెలంగాణ ఉద్యమకారుడు, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు పట్ల ఏబీఎన్ ఛానెల్ ప్రతినిధి వెంకటకృష్ణ వ్యవహరించిన తీరుకు నిరసనగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు బీఆర్ఎస్ తన ప్రకటనలో పేర్కొంది. తెలంగాణ ఏర్పడిన తొలినాళ్లలోనే రాష్ట్ర నాయకత్వం పట్ల ఆంధ్రజ్యోతి అసభ్యకరంగా వ్యవహరించిన చరిత్ర ఉందని కూడా పార్టీ ఆరోపించింది. ఈ నేపథ్యంలోనే పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్‌తో పాటు, జిల్లా కార్యాలయాల్లో జరిగే సమావేశాలకు ఏబీఎన్, ఆంధ్రజ్యోతి ఛానెల్ ప్రతినిధులను అనుమతించరాదని నిర్ణయించినట్లు స్పష్టం చేసింది. ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని పార్టీ వర్గాలు తెలిపాయి. దీంతో బీఆర్ఎస్, ఏబీఎన్-ఆంధ్రజ్యోతి మధ్య వివాదం మరింత ముదిరినట్లయింది.

## తెలంగాణలో అమల్లోకి కొత్త రిజిస్ట్రేషన్ విధానం..

**-మొదటి పేజీ తరువాయి:** పౌరులకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు రవాణా శాఖ అధికారులు తెలిపారు. ఈ కొత్త విధానంలో వాహనం కొనుగోలు చేసిన వెంటనే డీలర్లే సేల్స్ సర్టిఫికేట్ (ఫారం 21), రోడ్ వర్తినెస్ సర్టిఫికేట్ (ఫారం 22), ఇన్సూరెన్స్, ఇతర పత్రాలను ప్రభుత్వ 'వాహన్' పోర్టల్‌లో ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తారు. రవాణా శాఖ అధికారులు ఆ వివరాలను పరిశీలించి, వెంటనే పర్మనెంట్ రిజిస్ట్రేషన్ నంబర్‌ను కేటాయిస్తారు. ఆ తర్వాత రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ (ఆర్‌సీ) కార్డు నేరుగా స్పీడ్ పోస్టు ద్వారా యజమాని చిరునామాకు చేరుకుంటుంది. ఈ విధానం ప్రస్తుతం వ్యక్తిగత అవసరాలకు వినియోగించే కార్లు, ద్విచక్ర వాహనాలకు మాత్రమే వర్తిస్తుంది. వాణిజ్య వాహనాలు, పాత వాహనాల రిజిస్ట్రేషన్ బదిలీలకు యథావిధిగా ఆర్‌టీఏ కార్యాలయాలకే వెళ్లాల్సి ఉంటుంది. శనివారం సాయంత్రం 6 గంటల వరకు రాష్ట్రవ్యాప్తంగా 490 వాహనాల రిజిస్ట్రేషన్ ఈ పద్ధతిలో పూర్తయింది. తొలిరోజు కొన్నిచోట్ల పెట్రోల్ వాహనాల విషయంలో సాంకేతిక సమస్యలు తలెత్తినా, ఎలక్ట్రిక్ వాహనాల రిజిస్ట్రేషన్లు వేగంగా జరిగాయి. ఈ విధానంపై వాహనదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. "మధ్యాహ్నం 12 గంటలకు వివరాలు నమోదు చేయగా, సాయంత్రం 6 గంటలకు రిజిస్ట్రేషన్ నంబర్ వచ్చింది" అని హైదరాబాద్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఒకరు తన అనుభవాన్ని పంచుకున్నారు.

## త్వరలోనే మూడో ప్రపంచ ఆర్థిక వ్యవస్థగా భారత్..

**-మొదటి పేజీ తరువాయి:** భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య గణతంత్ర దేశమైన భారతదేశానికి మూలస్తంభమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు.సోమవారం జనవరి 26 సందర్భంగా రాజ్యాంగ నిర్మాతలకు ఘనంగా నివాళులర్పించారు రాష్ట్రపతి. దేశ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ హోదా, గతం, వర్తమానం, భవిష్యత్తులో దేశ దిశానిర్దేశాన్ని చాటిచెప్పే అమూల్యమైన సందర్భం ఇదని రాష్ట్రపతి అన్నారు. ప్రపంచంలో పలుచోట్ల అనిశ్చిత పరిస్థితి ఉన్నప్పటికీ భారతదేశం త్వరలోనే ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలువనుందని చెప్పారు. సోమవారం నాడు దేశం 77వ గణతంత్ర దినోత్సవాన్ని (=వజూబఎశ్రీఅఎ ఖుఎ జుజవ) జరుపుకోనున్న నేపథ్యంలో రాష్ట్రపతి ఆదివారం నాడు దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. భారతదేశ ప్రజాస్వామ్య జర్నీని వివరిస్తూ, భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య గణతంత్ర దేశమైన భారతదేశానికి మూలస్తంభమని, న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే ఆదర్శాలు భారత రాజ్యాంగంలో పొందుపరిచి ఉన్నాయని అన్నారు. రాజ్యాంగ నిబంధనల ద్వారా పటిష్టమైన జాతీయ స్ఫూర్తిని, దేశ సమైక్యతను రాజ్యాంగ నిర్మాతలు పాదుకొలిపారని చెప్పారు. బలమైన స్వాతంత్రోద్యమంతో 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్రం వచ్చిందని, స్వతంత్ర దేశ పౌరులుగా మన భవిష్యత్తును మనమే నిర్దేశించుకునే హక్కు పొందామని, 1950 జనవరి 26 నుంచి మన గణతంత్ర దేశాన్ని రాజ్యాంగ నిర్మాతలు ఆశించిన దిశగా ముందుకు తీసుకువెళ్తున్నామని అన్నారు. నారీశక్తి ప్రాధాన్యతను ద్రౌపది ముర్ము ప్రముఖంగా ప్రస్తావిస్తూ.. వికసిత్ భారత్ నిర్మాణంలో నారీశక్తి కీలకమని అన్నారు. సంప్రదాయ స్టీరియోటైప్‌ను బ్రేక్ చేస్తూ మహిళలు ముందుకు దూసుకెళ్తున్నారని, దేశాభివృద్ధిలో చురుకుగా పాల్గొంటున్నారని ప్రశంసించారు. వ్యవసాయ రంగం నుంచి అంతరిక్షం వరకూ, స్వయం ఉపాధి నుంచి సాయుధ బలగాల వరకూ మహిళలు ప్రతిరంగంలోనూ తమదైన బలమైన ముద్రను చాటుతున్నారని అన్నారు. గత ఏడాది నవంబర్‌లో ఐసీసీ మహిళా క్రికెట్ వరల్డ్ కప్‌ను, బ్లయిండ్ ఉమన్ టీ-20 వరల్డ్ కప్‌ను మన ఆడకూతుళ్లు సొంతం చేసుకున్నారని అన్నారు. గత ఏడాది చెస్ వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ కూడా ఇద్దరు భారతీయ మహిళల మధ్యే జరిగిందని గుర్తు చేశారు.

## జాగృతి పార్టీలో చేరండి.. మహేశ్ గౌడ్‌కు కవిత ఆఫర్

**-మొదటి పేజీ తరువాయి:** 'సృజన్ రెడ్డికి కాంట్రాక్టులు ఇప్పించింది హరీశ్‌రావే. సృజన్‌రెడ్డి పెద్ద తిమింగలంగా మారటానికి ఆయనే కారణం. సృజన్‌రెడ్డి.. రేవంత్‌రెడ్డి బావమరిది అని హరీశ్‌రావుకు అప్పుడు తెలియదా..?. ఆయన తవ్విన గుంతలో మాజీ మంత్రి కేటీఆర్ పడటం బాధాకరం. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు లేఖ రాయనని హరీశ్‌రావు అనటం దళిత ఉప ముఖ్యమంత్రిని అవమానించటమే. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి మాత్రమే లేఖ రాస్తానని హరీశ్‌రావు అంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అడగకుండా రాష్ట్రానికి సీబీఐ ఎలా వస్తుంది..?. సీనియర్ అయిన హరీశ్‌రావుకు ఈవిషయం తెలియదా?. 2014 నుంచి జరిగిన సింగరేణి టెండర్లపై విచారణ జరపాలని ఆయన అంటున్నారు. అంటే కేసీఆర్ పాలనపైనా హరీశ్‌రావు విచారణ కోరుతున్నట్లే కదా..?' అని కవిత ప్రశ్నల వర్షం కురిపించారు. హరీశ్‌రావు బాధ కమీషన్ల కోసమే.. 'హరీశ్‌రావు లేఖ రాయగానే కిషన్‌రెడ్డి మీటింగ్ పెడుతున్నారు. హరీశ్‌రావు బాధ అంతా ఆయన కమీషన్ల కోసమే. ఆయనకు చెందిన కంపెనీకి సింగరేణి టెండర్ ఎలా వచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న బొగ్గు గనులను తెలంగాణకు కేటాయించటానికి కిషన్‌రెడ్డి చొరవ తీసుకోవాలి. బీఆర్ఎస్ కాంట్రాక్టర్ల పక్షాన మాట్లాడటం బాధాకరం. జీతాలు ఇవ్వటానికి కూడా సింగరేణి వద్ద నిధులు లేవు. జాగృతి రెండేళ్లుగా సింగరేణి టెండర్‌లపై మాట్లాడుతుంటే భట్టి విక్రమార్క కనీసం స్పందించలేదు. సింగరేణికి చెందిన 25టెండర్లలో ఎక్కువ బీఆర్ఎస్ నేతలకు చెందిన కంపెనీలకే దక్కాయి. ఓబీ వర్క్సుకు సైట్ విజిట్ సర్టిఫికెట్ విధానం తీసుకురావడం కాంగ్రెస్ చేసిన పెద్ద తప్పు. సింగరేణి కార్మికుల కోసం జాగృతి పోరాటం చేస్తుంది' అని కవిత స్పష్టం చేశారు.

## కేంద్ర ప్రభుత్వం 2026 సంవత్సరానికి పద్మ పురస్కారాల ప్రకటన

**-మొదటి పేజీ తరువాయి:** ప్రముఖ సినీ నటులు, నటకిరీటి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, సీనియర్ నటుడు, మాజీ ఎంపీ మాగంటి మురళీ మోహన్‌లకు ప్రతిష్ఠాత్మక పద్మశ్రీ పురస్కారం లభించింది. కళారంగంలో వారు అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం వారిని ఈ అత్యున్నత పౌర పురస్కారంతో గౌరవించింది. 2026 సంవత్సరానికి గాను గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ శనివారం రాత్రి పద్మ పురస్కారాల జాబితాను విడుదల చేసింది. ఈ ఏడాది మొత్తం 131 మందిని పద్మ అవార్డులు వరించాయి. ఇందులో 5 పద్మ విభూషణ్, 13 పద్మ భూషణ్, 113 పద్మశ్రీ పురస్కారాలు ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల నుంచి పలువురు ప్రముఖులు ఈ జాబితాలో చోటు దక్కించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి రాజేంద్ర ప్రసాద్, మురళీ మోహన్‌లతో పాటు, మరణానంతరం గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ (కళలు), వెంపటి కుటుంబ శాస్త్రి (సాహిత్యం, విద్య)లకు పద్మశ్రీ లభించింది. తెలంగాణ నుంచి చంద్రమౌళి గడ్డమనుగు (సైన్స్ అండ్ ఇంజనీరింగ్), దీపికా రెడ్డి (కళలు), గూడూరు వెంకట్ రావు (వైద్యం) సహా పలువురు ఈ గౌరవాన్ని అందుకున్నారు. కళలు, సామాజిక సేవ, సైన్స్, వాణిజ్యం, వైద్యం, విద్య వంటి వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన వారికి ఏటా ఈ పురస్కారాలను అందజేస్తారు. ఈసారి అవార్డు గ్రహీతలలో 19 మంది మహిళలు, 6 మంది విదేశీ/ఎన్‌ఆర్‌ఐలు ఉండగా, 16 మందికి మరణానంతరం ఈ గౌరవం దక్కింది. ఈ పురస్కారాలను మార్చి లేదా ఏప్రిల్ నెలలో రాష్ట్రపతి భవన్‌లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో భారత రాష్ట్రపతి ప్రదానం చేస్తారు.

## సింగరేణి స్కామ్‌లో సీఎం రేవంత్ సూత్రధారి

**-మొదటి పేజీ తరువాయి:** ఈ కుంభకోణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే సూత్రధారి అని, ఆయన బావమరిది సృజన్ రెడ్డి ప్రధాన లబ్ధిదారుడని హరీశ్ రావు ఆరోపించారు. నైనీ టెండర్‌ను రద్దు చేయడమే ఇందులో తీవ్ర అక్రమాలు జరిగాయనడానికి నిదర్శనమని అన్నారు. సీఎంకు సన్నిహితులైన కాంట్రాక్టర్లకు ప్రయోజనం చేకూర్చేందుకే టెండర్ నిబంధనలను మార్చారని విమర్శించారు. జనవరి 2025లో ఎలాంటి సైట్ విజిట్ నిబంధన లేకుండా అంచనా వ్యయం కంటే 7 శాతం తక్కువకు ఖరారైన భూపాలపల్లి పనుల టెండర్లను, మూడు నెలల్లోనే మే 2025లో కొత్త నిబంధనలతో ఎందుకు జారీ చేశారని హరీశ్ రావు ప్రశ్నించారు. ఈ మార్పుల వల్ల పోటీ తగ్గి, సీఎం బంధువుకు చెందిన కంపెనీకి అంచనా కంటే ఎక్కువ ధరకు పనులు అప్పగించారని ఆరోపించారు. సైట్ విజిట్ సర్టిఫికెట్ విధానంతో మొదటి లబ్ధి పొందింది సృజన్ రెడ్డికి చెందిన 'శోధా కన్‌స్ట్రక్షన్స్' అని ఆయన పేర్కొన్నారు. అవినీతిపై సూటిగా సమాధానం చెప్పకుండా, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సంబంధం లేని పత్రాలు చూపి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని హరీశ్ రావు విమర్శించారు. కుంభకోణానికి బాధ్యులెవరు, ఎంత నష్టం వాటిల్లింది, ఎవరు లబ్ధి పొందారనే మూడు ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. సింగరేణికి వచ్చిన సుమారు రూ. 6,900 కోట్ల లాభాలను కాంగ్రెస్ ప్రభుత్వం దాచిపెట్టి, కార్మికుల బోనస్‌ను తగ్గించిందని కూడా ఆయన ఆరోపించారు. సింగరేణిలో 49 శాతం వాటా ఉన్న కేంద్ర ప్రభుత్వం ఈ అవినీతిపై మౌనంగా ఉండటం అనుమానాలకు తావిస్తోందని, సింగరేణిని ప్రైవేటీకరించేందుకు కాంగ్రెస్, బీజేపీలు కలిసి పనిచేస్తున్నాయని విమర్శించారు.

## బీఆర్ఎస్ ఓ పెద్ద జోక్ వేసింది: బండి సంజయ్

**-మొదటి పేజీ తరువాయి:** బీఆర్ఎస్ అడుగులకు మడుగులొత్తే అనుకూల మీడియా మాదిరిగానే ఇతర మీడియా ఉండాలనుకోవడం మూర్ఖత్వమని మండిపడ్డారు. బీఆర్ఎస్ అనుకూల మీడియాలో మాట్లాడినట్లుగానే... ఇతర మీడియాలో మాట్లాడతానంటే ఎలా? అని ప్రశ్నించారు కేంద్రమంత్రి. ఏబీఎన్ టీవీ చర్చలో హద్దు దాటిందెవరు..? సరిదిద్దాలని అనుకుందెవరు..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. అభ్యతరకరంగా బీఆర్ఎస్ నేత దూషించడం తప్పు కాదా? అని నిలదీశారు. ఆ పదాన్ని వెనక్కు తీసుకోవాలని ఏబీఎన్- ఆంధ్రజ్యోతి కోరినా వినకుండా.. మూర్ఖంగా వ్యవహరించడం హుందాతనం ఎలా అవుతుందని ప్రశ్నించారు. అడ్డగోలుగా మాట్లాడుతారా.. ఇష్టమొచ్చినట్లు అడ్డగోలుగా మాట్లాడటం బీఆర్ఎస్ నేతలకు అలవాటుగా మారిందని బండి సంజయ్ కుమార్ సెటైర్లు గుప్పించారు. ఏబీఎన్- ఆంధ్రజ్యోతి ఛానల్‌ను బహిష్కరించడం కూడా వాళ్ల వంతేనా..? అని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నేతలు ఏం చేసినా తలూపడానికి తెలంగాణ ప్రజలు ఏం తెలియని వారని అనుకుంటున్నారా.. అని ఫైర్ అయ్యారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు కర్రు కాల్చి వాత పెట్టినా సిగ్గు రాలేదని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఒక్కటంటే ఒక్క సీటు ఇవ్వకుండా చెంప చెళ్లుమనేలా తీర్పునిచ్చిన సంగతి మరిచారా? అని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పక్షాన పోటీ చేయడానికి అభ్యర్థులు కూడా ముందుకు రాక ఎలక్షన్స్‌కు ముందే చేతులెత్తేసినా బుద్ధి మారదా? అని మండిపడ్డారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో చేసిన తప్పులను, అవినీతిని ఒప్పుకోకుండా టీవీ డిబేట్లలో, మీడియా సమావేశాల్లో శ్రుతి మించి ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే సహించాలా? అని ధ్వజమెత్తారు. అందులో తప్పేముంది... అభ్యంతరకరంగా మీడియాను దూషించడం బీఆర్ఎస్ దృష్టిలో కరెక్టా..? అని బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. ఆ పదాన్ని వెనక్కు తీసుకోవాలని పదేపదే కోరినా వినకుండా అడ్డగోలుగా మాట్లాడుతుంటే.. "గెట్ అవుట్ ఫ్రమ్ మై డిబేట్" అని ఏబీఎన్ ఛానల్ ప్రతినిధి అనడంలో తప్పేముంది? అని ప్రశ్నల వర్షం కురిపించారు. నిజం మాట్లాడితే వ్యక్తిత్వ హననం చేస్తున్నారంటూ... కూని రాగాలు పాడటం బీఆర్ఎస్ నేతలకు అలవాటైందని విమర్శించారు. వ్యక్తిత్వమే లేని బీఆర్ఎస్ నేతలు 'వ్యక్తిత్వ హననం' గురించి మాట్లాడటం సిగ్గు చేటని ఎద్దేవా చేశారు. అవినీతి, అక్రమాలు చేయడంలోనే కాదని.. అభ్యంతరకరంగా మీడియాను తమ చేతల్లో ఉంచుకోవాలని అనుకోవడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఆరితేరిపోయాయని దెప్పిపొడిచారు. తెలంగాణ ప్రజలు అన్నీ గమనిస్తున్నారనే సోయి కూడా లేకుండా మాట్లాడితే... రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయమని బండి సంజయ్ కుమార్ హెచ్చరించారు.

## జమిలి ఎన్నికలకు ముహూర్తం ఫిక్సా?

**-మొదటి పేజీ తరువాయి:** ఇది కేవలం ఎన్నికల నిర్వహణలో మార్పు మాత్రమే కాదు; కేంద్రరాష్ట్రాల అధికార సమతుల్యత, ఫెడరల్ వ్యవస్థ స్వరూపం, భవిష్యత్ రాజకీయ శక్తుల సమీకరణఖుశ్రీశ్రీ కలిపి ప్రభావితం చేసే నిర్ణయంగా ఈ ప్రతిపాదనను చూడాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయం బలపడుతోంది. జమిలి ఎన్నికలు అంటే లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం. తరచూ జరిగే ఎన్నికల వల్ల పాలన స్తంభించిపోతుందన్న వాదన, మోడల్ కోడ్ కారణంగా అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోతున్నాయన్న ఆందోళన, ఎన్నికల నిర్వహణపై వేల కోట్ల ప్రజాధనం ఖర్చవుతోందన్న అంశాలను కేంద్ర ప్రభుత్వం ప్రధాన కారణాలుగా ముందుకు తెస్తోంది. మూడోసారి అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం, స్థిర పాలన మరియు దీర్ఘకాల విధాన అమలే లక్ష్యంగా ఈ సంస్కరణను ప్రతిపాదిస్తున్నట్టు రాజకీయ సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అయితే ఈ చర్చ వెనుక దాగి ఉన్న మరో కీలక అంశం నియోజకవర్గాల పునర్విభజన. 1976 తర్వాత అమల్లో ఉన్న జనాభా ఆధారిత సీట్ల పరిమితి 2026తో ముగియనుంది. పునర్విభజన జరిగితే ఉత్తర భారత రాష్ట్రాలకు లోక్‌సభలో సీట్ల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశం ఉండగా, జనాభా నియంత్రణలో ముందున్న దక్షిణ రాష్ట్రాలకు రాజకీయంగా నష్టం వాటిల్లుతుందన్న భయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే జమిలి ఎన్నికల ప్రతిపాదనను ముందుగా తెచ్చి, పునర్విభజనపై వచ్చే వ్యతిరేకతను రాజకీయంగా సమతుల్యం చేయాలన్న వ్యూహం కేంద్రానికి ఉందన్న విశ్లేషణను కొట్టిపారేయలేము. ప్రస్తుత సమావేశాల్లో పూర్తి స్థాయి రాజ్యాంగ సవరణ బిల్లు ప్రవేశపెట్టే అవకాశాలు పరిమితంగానే ఉన్నప్పటికీ, అఖిలపక్ష సంప్రదింపులు, కమిటీ నివేదికల ప్రస్తావనల ద్వారా వచ్చే సమావేశాలకు అవసరమైన రాజకీయ భూమికను సిద్ధం చేస్తున్నట్టు స్పష్టమైన సంకేతాలు కనిపిస్తున్నాయి. ఇది ట్రైలర్ మాత్రమే, అసలు రాజకీయ సినిమా వచ్చే దశలో ప్రారంభమవుతుందన్న భావన రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. ఈ బిల్లు ముందుకు వస్తే ఎన్డీఏకు సంఖ్యాబలం అత్యంత కీలకంగా మారుతుంది. లోక్‌సభలో బీజేపీతో పాటు టీడీపీ, జేడీయూ, శివసేన (షిండే వర్గం), ఎల్‌జేపీ, ఆర్‌ఎల్‌డీ వంటి మిత్రపక్షాలతో ఎన్డీఏకు స్పష్టమైన ఆధిక్యం ఉంది. సాధారణ బిల్లైతే పెద్ద అడ్డంకులు ఉండవు. కానీ జమిలి ఎన్నికలు రాజ్యాంగ సవరణకు సంబంధించిన అంశం కావడంతో లోక్‌సభ, రాజ్యసభల్లో మూడింట రెండు వంతుల మెజారిటీ తప్పనిసరి అవుతుంది. ఇక్కడే ఈ బిల్లుకు అసలైన రాజకీయ పరీక్ష మొదలవుతుంది. ఈ పరిస్థితుల్లో ఎన్డీఏకు బయట ఉన్న కొన్ని ప్రాంతీయ పార్టీల మద్దతు కీలకంగా మారుతోంది. రాజకీయ అంచనాల ప్రకారం బిల్లు ప్రవేశపెడితే ఎన్డీఏతో పాటు మరో 8 నుంచి 12 ప్రాంతీయ పార్టీలు షరతులతో మద్దతు ఇచ్చే అవకాశముందని భావిస్తున్నారు. బీజేడీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, కొన్ని ఈశాన్య రాష్ట్రాల పార్టీలు, బీఎస్పీ వంటి పార్టీలు తమ రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించిన హామీలు లభిస్తే కేంద్రానికి అనుకూలంగా నిలబడవచ్చన్న విశ్లేషణలు ఉన్నాయి. దీని ద్వారా లోక్‌సభలోనే కాదు, రాజ్యసభలో కూడా ఎన్డీఏ అవసరమైన సంఖ్యాబలానికి దగ్గరవుతుందన్న అంచనాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఈ బిల్లుతో నిజంగా బీజేపీ మరింత శక్తివంతమవుతుందా అన్న ప్రశ్న ప్రతిపక్షాల్లోనే కాదు, రాజకీయ విశ్లేషకుల్లోనూ వినిపిస్తోంది. ఒకేసారి ఎన్నికలు జరిగితే జాతీయ అంశాల ప్రభావం పెరిగి, రాష్ట్రస్థాయి సమస్యలు పక్కన పడిపోతాయన్న భయం ప్రధానంగా వ్యక్తమవుతోంది. ముఖ్యంగా ప్రాంతీయ అస్తిత్వం, స్థానిక రాజకీయాలపై ఆధారపడి ఎదిగిన పార్టీలకు ఇది దీర్ఘకాలంలో ప్రమాదకరంగా మారుతుందన్న ఆందోళనను వారు వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్, డీఎంకే, టీఎంసీ వంటి పార్టీలు ఈ ప్రతిపాదనను ఫెడరల్ వ్యవస్థపై దాడిగా, రాష్ట్రాల స్వయం నిర్ణయాధికారాన్ని కుదించే చర్యగా చూస్తున్నాయి. మరోవైపు కొన్ని ప్రాంతీయ పార్టీలు పూర్తిగా వ్యతిరేకత ప్రకటించకుండా మౌనంగా ఉండటం, పరిస్థితిని గమనిస్తూ లాభనష్టాల ఆధారంగా నిర్ణయం తీసుకునే ధోరణి అవలంబించడం ఎన్డీఏకు రాజకీయంగా అదనపు బలంగా మారే అవకాశాన్ని ఇస్తోంది. ఇది నిజంగా అందరికీ ఉపయోగమా అన్న ప్రశ్నకు ఇంకా స్పష్టమైన సమాధానం దొరకలేదు. పాలనా వ్యయం తగ్గడం, విధాన స్థిరత్వం రావడం వంటి లాభాలు ఒకవైపు ఉంటే, రాష్ట్రాల రాజకీయ స్వరం బలహీనపడే ప్రమాదం మరోవైపు ఉందన్న వాదనలు కూడా అంతే బలంగా ఉన్నాయి. అందుకే ఈ బిల్లు దేశవ్యాప్తంగా ఏకాభిప్రాయం కంటే ముందుగా తీవ్రమైన రాజకీయ ధ్రువీకరణకు దారితీసే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. మొత్తం మీద వచ్చే పార్లమెంటు సమావేశాలు జమిలి ఎన్నికలు, నియోజకవర్గాల పునర్విభజన అంశాలకు రాజకీయ ఆరంభ ఘట్టంగా మారనున్నాయి.

# జనం మెచ్చిన వారికే టికెట్లు...!

- పైరవీలకు తావులేదు.. వారసత్వానికి చోటులేదు
- ఏదులాపురం మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దే బాధ్యత నాది
- శివరాత్రి లోపే ఎన్నికల ప్రక్రియ పూర్తి!
- మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో మంత్రి పొంగులేటి

తెలంగాణ పత్రిక జనవరి 25 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

ఖమ్మం : "మున్సిపల్ ఎన్నికల నగారా మోగనుంది.. మనమంతా సిద్ధం కావాలి. అభ్యర్థుల ఎంపికలో ప్రజాభిప్రాయమే తుది నిర్ణయం. పైరవీలకు ఇక్కడ తావులేదు. జనం కోరుకునే వ్యక్తికే బి-ఫామ్ అందుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో పాలేరు నియోజకవర్గ పరిధిలోని ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని వార్డుల నుంచి తరలివచ్చిన పార్టీ ఇంచార్జీలు, ముఖ్య నాయకులకు ఆయన దిశానిర్దేశం చేశారు. సర్వేల ఆధారంగానే ఎంపిక టికెట్ల కేటాయింపుపై మంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. "వారసత్వ రాజకీయాలకు నా వద్ద చోటు లేదు. నా రక్తసంబంధీకులకు ఎవరికీ టికెట్లు ఇవ్వను. ఇప్పటికే రెండు మూడు బృందాలతో క్షేత్రస్థాయిలో సర్వేలు చేయిస్తున్నాం. ప్రజలు ఎవరినైతే ఆదరిస్తారో, ఎవరికైతే గెలిచే సత్తా ఉందో వారికే అవకాశం దక్కుతుంది. ఓటర్ల మనసు గెలుచుకున్న వారే అభ్యర్థులుగా బరిలోకి దిగుతారు" అని పేర్కొన్నారు. రెచ్చగొడితే మోసపోవద్దు పార్టీలో టికెట్ రాని వారు నిరాశ చెందవద్దని, అసంతృప్తితో ఇతర పార్టీల వైపు చూడవద్దని మంత్రి సూచించారు.



"అధికారంలో ఉన్నాం కాబట్టి అందరికీ ఏదో ఒక రూపంలో సముచిత స్థానం కల్పిస్తాం. కొందరిని కో-ఆప్షన్ సభ్యులుగా, మరికొందరికి నామినేటెడ్ పదవుల ద్వారా గౌరవిస్తాం. పార్టీని కాదని స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేయాలని ఎవరైనా రెచ్చగొడితే మోసపోవద్దు. అటువంటి వారి రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుంది" అని హెచ్చరించారు. మోడల్ మున్సిపాలిటీగా చేయడమే లక్ష్యం ఏదులాపురం మున్సిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా మార్చడమే తన లక్ష్యమని మంత్రి వివరించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధి పనులను ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 15న శివరాత్రి లోపు ఎన్నికలు, కౌంటింగ్, ప్రమాణ స్వీకార కార్యక్రమం అంతా పూర్తయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. కార్యకర్తలే నా బలం మీరు నా కళ్ళు, చెవుల వంటి వారు. మీ కష్టమే నాకు గౌరవం. నేను ఎప్పుడూ కార్యకర్తలను విస్మరించను. ప్రజలతో నిరంతరం మమేకమై ఉండే వారికే నా మద్దతు ఉంటుంది" అని మంత్రి పొంగులేటి ఉద్ఘాటించారు. అనంతరం ఒక్కో వార్డు నాయకులతో ఆయన ముఖాముఖి చర్చించి, స్థానిక పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

# ప్రజాస్వామ్య బలోపేతానికి ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించాలి

-జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

సంగారెడ్డి జనవరి 25 తెలంగాణ పత్రిక న్యూస్....

యువతే దేశ భవిష్యత్తు అని, ప్రజాస్వామ్య బలోపేతానికి ఓటు హక్కు వినియోగం కీలకమని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం సంగారెడ్డి స్థానిక ఐబీ నుంచి జిల్లా కలెక్టరేట్ వరకు విద్యార్థులు, అధికారులు, కళాకారులు, ఉద్యోగులు, యువత తదితరులతో పెద్ద ఎత్తున అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా కలెక్టర్ జండా ఊపి ప్రారంభించారు. అనంతరం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు, ఓటు వినియోగం ఎంత కీలకమో ప్రజలకు అవగాహన కల్పించేందుకే జాతీయ ఓటరుదినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. సక్రమమైన ఓటరు జాబితాతోనే పారదర్శక ఎన్నికలు సాధ్యమవుతాయని, అప్పుడే సరైన నాయకత్వాన్ని ఎన్నుకునే అవకాశం ఉంటుందని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరు జాబితాలో తమ పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ విషయమై చుట్టుపక్కల వారిలో అవగాహన కల్పించడంలో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని కోరారు. పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం కేవలం 50 నుంచి 60 శాతం వరకు మాత్రమే ఉందని, అర్బన్ ఓటర్లలో ఓటు హక్కు






వినియోగంపై మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ దిశగా బీఎల్ఓలు, విద్యార్థులు ప్రత్యేక దృష్టి సారించి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. దివ్యాంగులు, వయోవృద్ధులు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా, సులభంగా వినియోగించు కునేలా అన్ని పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన కనీస మౌలిక వసతులను ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. మంచి నాయకత్వాన్ని ఎన్నుకునేలా ఓటు వేయాలని, ప్రతి ఎన్నికలోనూ ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించి దేశ అభివృద్ధి, భవిష్యత్తుకు దోహదపడాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ పాండు మాట్లాడుతూ, పారదర్శక ప్రజాస్వామ్యానికి ఓటు వేయడం తప్పనిసరి అని అన్నారు. మొట్టమొదటిసారి ఓటు హక్కు వినియోగించుకునే అనుభూతి ఎంతో గొప్పదని అన్నారు. యువతే దేశ భవిష్యత్తుకు పునాది అని, ఓటు ఒక వజ్రాయుధం లాంటిదని తెలిపారు. ఓటు హక్కును వినియోగించుకొని తమకు నచ్చిన నాయకున్ని ఎన్నుకోవాలని యువతకు సూచించారు. అంతకుముందు అందరిచేత ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కొత్తగా నమోదైన యువ ఓటర్లకు ఓటరు ఐడీ కార్డులు ఇచ్చారు. ఉత్తమ సేవలు అందించిన బూత్ లెవల్ అధికారులను (బీఎల్ఓలు) సర్టిఫికెట్లతో సన్మానించారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా నిర్వహించిన రంగోలి పోటీలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్?డీఓ జ్యోతి, ఎస్సీ, బీసీ సంక్షేమ శాఖల అధికారులు, అఖిలేష్ రెడ్డి, రామాచారి, జగదీష్, రెవెన్యూ డివిజనల్ అధికారి రాజేందర్, డీఎం అండ్ హెచ్?వో వసంత్ రావు, తహసిల్దార్, విద్యార్థులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చిత్తారమ్మ తల్లి కరుణతో ప్రజలందరికీ శుభం కలగాలి

-ఎమ్మెల్యే కెపి. వివేకానంద్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జనవరి 25:

గాజులరామారం డివిజన్ పరిధిలోని శ్రీ చిత్తారమ్మ దేవి జాతర మహోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ, చింతలను తీర్చే చిత్తారమ్మ తల్లి భక్తులందరిపై కరుణ చూపి, సుఖసంతోషాలతో కాపాడాలని ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరికీ ఆరోగ్యం, ఐశ్వర్యం, శాంతి కలగాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రాచకొండ బాల్?రాజ్, నర్సింహులు, శంకర్ రెడ్డి, వంశీ గౌడ్, కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, నిజాంపేట్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రవి యాదవ్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. అలాగే కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాం రెడ్డి, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అంజన్ గౌడ్, కస్తూరి బాల్?రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, తెలంగాణ



సాయి, సుంకరి చందు, గోవర్ధన్ రెడ్డి, దూలప్ప, చిన్నా చౌదరి, చంద్రశేఖర్ రెడ్డి, బాబీ చౌదరి, చెట్ల వెంకటేష్, రాములు గౌడ్, సమ్మయ్య యాదవ్, ప్రసాద్, నవీన్, శివా నాయక్, జునైద్, గౌస్, వాహిద్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా చిత్తారమ్మ దేవి జాతర మహోత్సవాలు

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జనవరి 25:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం పరిధిలో ప్రసిద్ధిగాంచిన శ్రీశ్రీశ్రీ చిత్తరమ్మ దేవి జాతర మహోత్సవాలు భక్తులసందడిమధ్యఘనంగా కొనసాగుతున్నాయి. జాతర సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిత్తారమ్మ తల్లి కరుణతో నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం జాతర నిర్వహణకు సంబంధించి పోలీస్ శాఖ, మున్సిపల్ శాఖలు చేపట్టిన ఏర్పాట్లను ఆయన పరిశీలించి, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సముచిత చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## చిత్తారమ్మ తల్లిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జనవరి 25:



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం పరిధిలో అంగరంగ వైభవంగా జరుగుతున్న శ్రీ శ్రీ శ్రీ చిత్తారమ్మ దేవి జాతరలో భాగంగా ఆదివారం నిర్వహించిన అమ్మవారి జాతర సందర్భంగా, ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, పేదల కొంగుబంగారమైన చిత్తారమ్మ తల్లి ఆశీస్సులు, కృపా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని కోరారు. జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్, మున్సిపల్ అధికారులు చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించి, మరింత సమన్వయంతో పనిచేయాలని అధికారులను సూచించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు కూన శ్రీశైలం గౌడ్‌ను శాలువాతో సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. చిత్తారమ్మ దేవి ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడగా, భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పిస్తూ తమ మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కూన అంతయ్య గౌడ్, సలహాదారు కూన శ్రీనివాస్ గౌడ్, సభ్యులు బాలరాజు, నరసింహ, ఇంద్రసేన గుప్తా, బుచ్చిరెడ్డి, పెంట రెడ్డి, గౌరిశెట్టి శివ, సత్తయ్య, ఇంద్రసేనారెడ్డి, స్థానిక డివిజన్ నాయకులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గౌతమ్ అడ్వాన్స్ ఫిజియోథెరపీ క్లినిక్ నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన తుంగతుర్తి రవి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 24 తెలంగాణ పత్రిక

పీర్జాదిగూడ లోని డాక్టర్ ఇమ్మడి రమేష్ గారిచే స్థాపించబడిన గౌతమ్ అడ్వాన్స్ ఫిజియోథెరపీ క్లినిక్ యొక్క నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆర్ వి ఫౌండేషన్ పీర్జాదిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించబడింది తుంగతుర్తి రవి మాట్లాడుతూ గౌతమ్ అడ్వాన్స్ ఫిజియోథెరపీ సేవలు ఎంతో అమోఘమనీయమైనవి అని కొనియాడుతూ నీరు పేదలకు తక్కువ ధరలకే వైద్యం అందించాలని డాక్టర్ ఇమ్మడి రమేష్ ను కోరారు అందుకు డాక్టర్ ఇమ్మడి రమేష్ స్పందిస్తూ అనేకమార్లు ఉచిత క్యాంపులు ఏర్పాటు చేసి నీరుపేదలకు సేవ చేస్తున్నమని గుర్తు చేశారు. ఇట్టి కార్యక్రమంలో పారా మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పులసరి వీరయ్య కిన్నెర రవీందర్ తలారి ప్రవీణ్ అడ్వకేట్ నాగరాజు శ్రీకాంత్ పటేల్ శరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.ద

## జోషి స్కూల్ స్పోర్ట్స్ అండ్ అన్యువల్ డే లో ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 25 తెలంగాణ పత్రిక




చిల్కానగర్ డివిజన్లోని జోషి విద్యానికేతన్ ఎస్ ఎస్ సి/ సి బి ఎస్ సి స్కూల్ వారు ఏర్పాటు చేసిన స్పోర్ట్స్ అండ్ అన్యువల్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ విచ్చేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు ప్రారంభించారు అనంతరం కార్యక్రమంలో వారు మాట్లాడుతూ జగదీష్ జోషి అరవింద జోషి చాలా కష్టపడే తత్వం ఉన్న వ్యక్తులని వారి విజయానికి వారు చేసే కృషి అని వారి అభినందిస్తూ తన నియోజకవర్గంలో ఎవరికీ ఎటువంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న తనను సంప్రదించాలని ముఖ్యంగా ఎంబిబిఎస్ గవర్నమెంట్ సీటు వచ్చిన వారందరికీ ప్రతి విద్యార్థికి తన ట్రస్టు ద్వారా సొంత నిధులతో చదువుపిస్తున్నానని "ర్యాంకు మీది ఫీజు నాది"అన్న ఒక గొప్ప కాన్సెప్ట్ తో పిల్లలకు ఆర్థికంగా సాయం చేయాలన్న గొప్ప ఉద్దేశంతో ముందుకు సాగుతున్నామని మీరందరూ కూడా బాగా చదువుకొని ప్రయోజకులు కావాలని అన్నారు కార్యక్రమంలో ఎం ఈ ఓ రామారావు ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మధుసూదన్ ముదిరాజ్ జోషి విద్యానికేతన్ పిల్లల పేరెంట్స్ మొదలగువారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఇస్నాపూర్ లో జనసేన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం



పటాన్చెరు నియోజకవర్గం జనవరి 25 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్ మున్సిపాలిటీలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం పటాన్చెరు నియోజకవర్గ ఇంచార్జ్ ఎడమ రాజేష్ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి మెదక్ జిల్లా ఎన్నికల ఇంచార్జ్, జిహెచ్ఎంసి అధ్యక్షులు రాధా రామ్ రాజలింగం హాజరయ్యారు.ఌఈ సందర్భంగా రాధా రామ్ రాజలింగం మాట్లాడుతూ, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ ఖచ్చితంగా పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. అందులో భాగంగానే ఈరోజు ఇస్నాపూర్?లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించామని తెలిపారు. ఇస్నాపూర్ మున్సిపాలిటీలో 17 వార్డ్ స్థానాల్లో జనసేన పార్టీ తరఫున అభ్యర్థులు పోటీలో ఉంటారని, అన్ని స్థానాల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించే దిశగా నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకే మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థులను రంగంలోకి దింపుతున్నామని తెలిపారు. త్వరలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో అభ్యర్థులు తమ తమ వార్డుల్లో ప్రజా సమస్యలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రూ. 35 లక్షలు వెచ్చించి స్వశక్తి భవన నిర్మాణం తప్పని తిప్పలు



సంగారెడ్డి జనవరి 25 తెలంగాణ పత్రిక....

సంగారెడ్డి జిల్లా శాంతినగర్ లో స్వసక్తి భవన నిర్మాణం అధికారుల నిర్లక్ష్యానికి సజీవ సాక్షంగా నిలుస్తుంది. 14 ఏళ్ల క్రితం రూ. 35 లక్షలతో ప్రారంభించిన ఈ పనులు పూర్తికాక ఐదేళ్లుగా అసంపూర్తిగానే ఉన్నాయి. ప్లాస్టింగ్ లేక, రంగులు వేయలేక, తలుపులు బిగించలేక, ప్లాస్టింగ్ మెట్లు వేయలేక, అందుబాటులో లేకుండా పోయింది వచ్చే అవకాశం ఉన్న అధికారులు పట్టించుకోవడం లేదు. ఇలా ప్రజాధనం వృధా కాకుండా, పనులు పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. మున్సిపల్ ఓట్లు వస్తున్నాయి మేము చేపిస్తామంటే మేము చేపిస్తామని చెప్పడం తప్ప చేపించే వాళ్ళు ఎవరు లేరు. ఓట్లు అయ్యే వరకే ప్రజల వద్దకు తిరుగుతారు ఓట్లు అయిపోయాక ఎక్కడ పనులు అక్కడే. దీనికి నిదర్శనం ఈ యొక్క భవనమే అందరూ చూస్తుంటారు చూడండి 14 ఏళ్ల క్రితం భవనం ఇప్పటికీ పూర్తి కాకపోవడం సాక్షాత్తు జిల్లా కేంద్రమైన సంగారెడ్డి లోనే ఇలా జరుగుతుంటే మరి పల్లెటూర్ల సంగతి ఏంటని జిల్లా వాసులు నిందితుల్లోనూ అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజల సొమ్ము ప్రజాధనం తీసుకొని భవనాలను కూడా పూర్తి చేయలేని ప్రభుత్వాలు ఏమిటి పనికొస్తాయని ప్రశ్నకంగా మిగిలిపోతున్నాయి. మంత్రులు ఉన్న ఎమ్మెల్యేలు ఉన్న ఇక ఇతర నామినేట్ పోస్ట్ పదవులు ఉన్నాయి కానీ ఎవరు చేసే అవకాశం లేదు. అందుకని అధికారులు తెలుసుకొని భవనంపై శ్రద్ధ పెట్టి పూర్తిచేయాలని కాలనీవాసులు కోరుచున్నారు.

# పౌరులందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి





-జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.
-కలెక్టరేట్ లో ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం.

నిర్మల్ జిల్లా:- ప్రతినిధి జనవరి 25 తెలంగాణ పత్రిక

ఆదివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులందరూ సమాజంలో ప్రజలకు ఓటు హక్కు పై అవగాహన కల్పించాలన్నారు. ఓటు హక్కు అనేది ప్రజాస్వామ్యానికి సూచిక అని తెలిపారు. భారతదేశంలో ఓటు హక్కు అమలైన తీరును వివరించారు. విద్యాసంస్థల్లో ఉపాధ్యాయులు, పిల్లలందరికీ చిన్ననాటి నుంచే ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలపాలన్నారు. సమావేశానికి హాజరైన వారితో కలిసి ఓటరు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమాలలో పాలుపంచుకున్న విద్యార్థులకు, అధికారులకు, క్రమం తప్పకుండా పలు ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకుంటున్న ఓటర్లను, కలెక్టర్ సన్మానించి, ప్రశంసా పత్రాలు అందజేశారు. వీరంతా సమాజానికి ఆదర్శమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సైకిల్



ర్యాలీని కలెక్టరేట్ ప్రాంగణంలో జెండాను ఊపి కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డిఓ రత్నకళ్యాణి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# "శ్రీ మాతా యోగా అన్నపూర్ణేశ్వరి సేవలో " ఎమ్మెల్యే...!!

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జనవరి 25:

గాజులరామారం డివిజన్?లోని శ్రీ మాతా యోగా అన్నపూర్ణేశ్వరి దేవాలయంలో యోగాచార్య పూజ్య శ్రీ జగన్ గురూజీ ఆధ్వర్యంలో నిర్వహించిన దేవాలయ 26వ వార్షికోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన అన్నపూర్ణేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ, శ్రీ మాతా యోగా అన్నపూర్ణేశ్వరి అమ్మవారి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రావుల శేషగిరి, జగన్, మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, మేడ్చల్ మార్కెట్



కమిటీ మాజీ చైర్మన్ రవి యాదవ్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాం రెడ్డి, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అంజన్ గౌడ్, కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, మక్సూద్ అలీ, నవాబ్ భాయ్,



తెలంగాణ సాయి, సుంకరి చందు, గోవర్ధన్ రెడ్డి, దూలప్ప, చిన్నా చౌదరి, చంద్రశేఖర్ రెడ్డి, బాబీ చౌదరి, చెట్ల వెంకటేష్, రాములు గౌడ్, సమ్మయ్య యాదవ్, ప్రసాద్, నవీన్, శివా నాయక్, జునైద్, గౌస్, అన్నపూర్ణేశ్వరి దేవాలయ కమిటీ సభ్యులు మురళీకృష్ణ, భాస్కర్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, కార్తీక్, చందు, చరణ్, భాను, భవన్, వాహిద్ తదితరులు పాల్గొన్నారు.

# నగర జీవన ఒత్తిడికి ఉపశమనంగా పార్కులు

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జనవరి 25:

గాజులరామారం డివిజన్ పరిధిలోని బాలాజీ లేఔట్?లో ?45 లక్షల వ్యయంతో అభివృద్ధి చేసిన కాలనీ పార్కును బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేటి గజిబిజి యాంత్రిక జీవనశైలిలో మానసిక ప్రశాంతతకు, పిల్లలకు ఆటవిడుపు కల్పించేందుకు పార్కులు ఎంతో అవసరమని తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో పచ్చని పార్కులు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీ లేఔట్ సంక్షేమ సంఘం సభ్యులు విశ్వనాథ్ రెడ్డి, అర్జున్ రావు, సతీష్ రెడ్డి, కాంతారావు, అనూప్ కుమార్, రవీందర్ రెడ్డి, సీతారామరెడ్డి, రాందాస్, కృష్ణారెడ్డి, గోపాల్ రెడ్డి, కేశవ, కోటిరెడ్డి పాల్గొన్నారు. అలాగే కార్పొరేటర్ రావుల శేషగిరి, జగన్, మంత్రి సత్యనారాయణ,



సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రవి యాదవ్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాం రెడ్డి, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అంజన్



గౌడ్, కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, మక్సూద్ అలీ, నవాబ్ భాయ్, తెలంగాణ సాయి, సుంకరి చందు, గోవర్ధన్ రెడ్డి, దూలప్ప, చిన్నా చౌదరి, చంద్రశేఖర్ రెడ్డి, బాబీ చౌదరి, చెట్ల వెంకటేష్, రాములు గౌడ్, సమ్మయ్య యాదవ్, ప్రసాద్, నవీన్, శివా నాయక్, జునైద్, గౌస్, వాహిద్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు విలువ తెలుసుకుని ప్రతి ఒక్కరు సద్వినియోగం పరుచుకోవాలి

-జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జనవరి 25

ప్రజాస్వామ్యంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు తన ఓటు హక్కును బాధ్యతాయుతంగా, సద్వినియోగపరుచుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. ఆదివారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నూతన ఓటర్లతో నిర్వహించిన సైకిల్ ర్యాలీని కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ వద్ద జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ప్రజలే పాలకులను ఎన్నుకునే అత్యున్నత హక్కు ఓటు హక్కు అని అన్నారు. ప్రజల అభిప్రాయాలకు ఆమోదయోగ్యంగా, ఎక్కువమంది ఆదరణ పొందిన ప్రజాప్రతినిధులను ఎన్నుకునేందుకు భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి ఓటు హక్కును కల్పించిందని తెలిపారు. గతంలో ఓటు హక్కు సాధన కోసం అనేక త్యాగాలు, ఉద్యమాలు, పోరాటాలు జరిగాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జాతీయ ఓటరు దినోత్సవం ప్రతి పౌరుడు ఓటు హక్కు విలువ, విశిష్టతను అవగాహన చేసుకునేందుకు, ప్రజాస్వామ్య వ్యవస్థలో తన పాత్రను గుర్తించేందుకు ఒక మంచి అవకాశమని జిల్లా కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా నూతన ఓటర్లు, యువత ఎన్నికల ప్రక్రియలో చురుకుగా పాల్గొని ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ నూతన ఓటర్లు, యువత, ప్రజలు, అధికారులతో కలిసి ఓటరు ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ ప్రతిజ్ఞలో భాగంగా "భారతదేశ పౌరులమైన మేము ప్రజాస్వామ్యంపై సంపూర్ణ విశ్వాసంతో మన దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను కాపాడుతామని, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల నిర్వహణను పరిరక్షిస్తామని, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా మా ఓటు హక్కును వినియోగిస్తామని" ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ వద్ద ఓటు హక్కు వినియోగం, పై నిర్వహించిన నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ప్రజాస్వామ్య విలువలు, ఓటు ప్రాముఖ్యతను ప్రతిబింబించేలా ఈ ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుంచి ప్రారంభమైన సైకిల్ ర్యాలీ రైల్వే స్టేషన్ వరకు కొనసాగగా, ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున యువత, నూతన ఓటర్లు ఉత్సాహంగా పాల్గొని ఓటు హక్కు వినియోగంపై అవగాహన సందేశాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖల అధికారి పరంధామ రెడ్డి, ఎన్నికల సూపర్డెంట్ రంగ ప్రసాద్ , పాల్వంచ తాసిల్దార్



ధారా ప్రసాద్, ఎన్నికల ట్రైనర్ సాయి కృష్ణ,ఎన్నికల సిబ్బంది నవీన్,సంబంధిత శాఖల అధికారులు, జిల్లా యువజన క్రీడల శాఖ సిబ్బంది, విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

## ఏరియా పీవీకే-5 అండర్ గ్రౌండ్ మైన్ వద్ద బొగ్గుగని కార్మికులతో

# కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి ఆత్మీయ సమ్మేళనం






భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జనవరి 25

తెలంగాణ ఆడబిడ్డలు అండర్ గ్రౌండ్ లో పనిచేస్తున్నారు. వారందరికీ అభినందనలు. 136 చరిత్ర గల సింగరేణి.. తెలంగాణ రాష్ట్రానికి, దేశానికి ఒక ప్రత్యేకమైన సంస్థ. లక్షలాది కుటుంబాలకు ఉపాధి కల్పిస్తోంది. నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఈ గనిలోకి వచ్చాను. ఇవాళ ఈ శాఖకు మంత్రిగా వస్తానని ఏనాడూ ఊహించలేదు. ఇది నాకు గర్వకారణం. నేను తెలంగాణ పోరుయాత్ర చేపట్టినపుడు కూడా ఈ సింగరేణి ప్రాంతంలో అద్భుతమైన స్పందన లభించింది.మనమంతా మరింత అంకితభావంతో పనిచేద్దాం.. సింగరేణిని ముందుకు తీసుకెళ్దాం. నేను కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి ఏడాదిన్నర అయింది. ఓసారి హైదరాబాద్ సింగరేణి కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించాను. సింగరేణి గురించి నిరంతరం తెలుసుకుంటున్నాను. 25 లక్షల కుటుంబాలు ఈ సంస్థ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా లబ్ది పొందుతున్నాయి. మన ఉద్యోగం.. మన కుటుంబం కోసమే కాకుండా.. దేశ సేవగా భావించాలి.మీ శ్రమ ద్వారా ఈ దేశంలో మారుమూల ప్రాంతాల్లోని అనేక ఇళ్లలో వెలుగులు అందుతున్నాయి. దేశంలో 74% విద్యుత్.. బొగ్గు ద్వారానే ఉత్పత్తి అవుతోంది. ఇందులో మీ శ్రమ కారణంగానే.. వివిధ రంగాల్లో కోట్లాది మందికి ఉపాధి లభిస్తోంది. గతంలో బొగ్గు వెలికితీత చాలా ప్రమాదకరంగా ఉండేది. అప్పుడు కూడా మీరు ప్రాణాలను లెక్కచేయకుండా పనిచేశారు. ఇవాళ సాంకేతికత పెరిగింది, భద్రతా ప్రమాణాలు పెరిగాయి.మాకు ప్రతి కార్మికుడి ప్రాణం విలువైనది. అందుకే జీరో యాక్సిడెంట్ మైన్ పాలసీతో ముందుకెళ్లాలని.. కోల్ కంపెనీలకు సూచిస్తున్నాను. దురదృష్టవశాత్తూ కార్మికులకు ఏమైనా జరిగితే.. వారి కుటుంబాలకు భరోసా ఇచ్చే బాధ్యత కంపెనీలది. అందుకే.. దేశవ్యాప్తంగా 4 లక్షల మంది బొగ్గు గని కార్మికులకు కోటి రూపాయల ఇన్సూరెన్స్ స్కీమ్ తీసుకొచ్చాం. ఇవాళ ఈ పథకాన్ని దేశవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ విభాగాల్లో, కార్పొరేట్ సంస్థల్లో అమలుచేస్తున్నారు. సింగరేణిలోని 40, 50వేల మంది కార్మికులు, వారి కుటుంబాలు, అనుబంధ పరిశ్రమల్లో పనిచేస్తున్న వారెందరికో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పిస్తున్నాం. మన సింగరేణి. పరిస్థితి ఊహించినత గొప్పగా లేదు. అందుకే ఈ సంస్థను మనం రాజకీయాలకు అతీతంగా కాపాడుకోవాలి. సంస్థ బాగుంటేనే మనమంతా బాగుంటాం. మీ రక్తాన్ని చెమటగా మార్చి, రాత్రనక, పగలనక పనిచేస్తున్నారు. తెలంగాణ బిడ్డగా, కేంద్ర మంత్రిగా నేను సింగరేణికి అన్నిరకాల సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నాను. కార్మికులు ఐకమత్యంతో పనిచేయాలి. సంస్థను కాపాడుకోవాలి. మిగిలిన బొగ్గు ఉత్పత్తి సంస్థలతో పోలిస్తే సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి ధర ఎక్కువగా ఉంది. ఇదే విషయాన్ని అధికారులకు కూడా చెప్పాను.మీ ముందు దాచిపెట్టాల్సిందేమీ లేదు. మీకు అన్నీ తెలుసు. అందుకే ఖర్చులను తగ్గించుకుని ముందుకెళ్లాలి. ఖర్చు తగ్గించుకోవడంతోపాటు ఉత్పత్తిని పెంచాలి. అందులోనూ నాణ్యమైనటువంటి బొగ్గు ఉత్పత్తి జరగాలి. నేను, ముఖ్యమంత్రి, సీఎండీ మొదలుకుని సామాన్య కార్మికుడి వరకు మనమంతా సింగరేణి కుటుంబ సభ్యులం. రానున్న రోజుల్లో మనమంతా మరింత కష్టపడాల్సిన అవసరం ఉంది. మార్కెట్లో పోటీతత్వం పెరిగింది. ఇతర దేశాలనుంచి బొగ్గు దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి నుంచి బయటకు రావాలి. మన దేశం నుంచి బొగ్గు ఎగుమతి జరగాలనేది ప్రధానమంత్రి మోదీ ఆలోచన. మన బొగ్గు నాణ్యత పెరిగితేనే. ఇతరదేశాల నుంచి దిగుమతి తగ్గుతుంది. ప్రతి కార్మికుడికీ దేశం గురించి, వాస్తవ పరిస్థితుల గురించి, ప్రధానమంత్రి మోదీ ఆలోచన గురించి తెలియాలి. అప్పుడే అనుకున్న ఫలితాలను సాధించగలం. కోల్ గ్యాసిఫికేషన్ ను కేంద్ర ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా ముందుకు తీసుకెళ్తోంది. ఏ కార్మిక సంఘమైనా సంస్థ విషయంలో ఐకమత్యంతో పనిచేయాలి. కార్మిక సంఘాల ఎన్నికలు జరిగితే.. పోటీ ఉండాలి. కానీ సంస్థ భవిష్యత్తు కోసం మాత్రం కలిసి పనిచేయాలి. సింగరేణి సంస్థ ప్రైవేటీకరణ అవుతుందని దుష్ప్రచారం చేస్తున్నారు. అది వాస్తవం కాదు. ఇది కార్మికుల సంస్థ.. లాభాల్లో మొదటి వాటా కార్మికులకే అందాలనేది మోదీ ఆలోచన అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవనీయులు జి కిషన్ రెడ్డి, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రివర్యులు తో పాటు సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డి కృష్ణ భాస్కర్ రూపేందర్ బ్రార్ ఐఆర్ఎస్ (ఐటి), అడిషనల్ సెక్రటరీ మినిస్ట్రీ ఆఫ్ కోల్, సింగరేణి సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) కే.వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (పా) గౌతమ్ పొట్రూ (ఐఏఎస్), డైరెక్టర్ (ఈ ఆండ్ ఎం) ఎం. తిరుమల రావు, అడ్వైజర్ కోల్ మినిస్ట్రీ బి. వీర రెడ్డి, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు, జిఎం (పర్సనల్) వెల్ఫేర్ అండ్ సి.ఎస్.ఆర్ జి.వి కిరణ్ కుమార్, కొత్తగూడెం ఏరియా ఏఐటియూసి యూనియన్ బ్రాంచ్ సెక్రటరీ వి.మల్లికార్జునరావు, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్, అధికారుల సంఘం ప్రెసిడెంట్ ఎం.వి నరసింహారావు, ఎస్ఓటు జిఎం జివి కోటిరెడ్డి, ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, ఏజిఎం (సివిల్) సిహెచ్.రామకృష్ణ, ఏజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, ఏరియా రక్షణ అధికారి ఎం. వెంకటేశ్వర్లు, పద్మావతి కానీ ఏజెంట్ రామ్ భరోస్ మహాతో, మేనేజర్ ఎం.వి.ఎన్ శ్యాం ప్రసాద్, కొత్తగూడెం ఏరియాలోని వివిధ విభాగాల అధిపతులు, అధికారులు పద్మావతి ఖని ఉద్యోగులు, కాంట్రాక్ట్ ఉద్యోగులు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్‌పై అపారమైన అభిమానంతో

# మంగళగిరి వైపు పాదయాత్ర

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 25
తెలంగాణ పత్రిక




ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్?పై ఉన్న అచంచలమైన అభిమానమే నేపాల్?కు చెందిన రాజును పాదయాత్రకు ప్రేరేపించింది. గత కొన్ని సంవత్సరాలుగా సంగారెడ్డిలో స్థిరపడ్డ రాజు, పవన్ కళ్యాణ్ ఎన్నికల్లో విజయం సాధిస్తే పాదయాత్ర చేస్తానని మనసారా మొక్కుకున్నాడు.కొన్ని అనివార్య పరిస్థితుల కారణంగా తన మొక్కు నెరవేర్చడంలో ఆలస్యం జరిగినప్పటికీ, తన సంకల్పం ఏమాత్రం తగ్గలేదని రాజు పేర్కొన్నారు. ఈ రోజు సంగారెడ్డిలోని గణేష్ గడ్డ గణేష్ టెంపుల్?లో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన అనంతరం, సంగారెడ్డి నుంచి పటాన్చెరు పట్టణం గుండా పాదయాత్రగా ఆంధ్రప్రదేశ్?లోని మంగళగిరి వైపు తన ప్రయాణాన్ని ప్రారంభించారు. పవన్ కళ్యాణ్?ను ప్రత్యక్షంగా కలుసుకుని తన అభిమానాన్ని వ్యక్తపరచడమే తన లక్ష్యమని రాజు తెలిపారు. అభిమానంతో మొదలైన ఈ పాదయాత్ర స్థానికుల దృష్టిని ఆకర్షిస్తోంది.

# నూతన బొగ్గు బావులను సింగరేణికే కేటాయించాలి

-రద్దు చేసిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే పునరుద్ధరించాలి
-కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని కోరిన ఐఎఫ్?టీయూ



భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 25:( తెలంగాణ పత్రిక)

సింగరేణి సంస్థకు చెందిన బొగ్గుగనులను వేలం ద్వారా ప్రైవేటు సంస్థలకు అప్పగించే నిర్ణయాన్ని విరమించుకుని, సింగరేణి సంస్థ ద్వారానే బొగ్గు తవ్వకాలు నిర్వహించాలని ఐఎఫ్?టీయూ కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డిని కోరింది. 130 ఏళ్ల ఘన చరిత్ర కలిగిన సింగరేణి సంస్థకు అపారమైన బొగ్గు నిల్వలు, బొగ్గు ఉత్పత్తి చేయగల సాంకేతిక పరిజ్ఞానం, అనుభవజ్ఞులైన కార్మిక బలగం ఉన్నాయని గోదావరిలోయ బొగ్గుగని కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు ఐ. కృష్ణ, ప్రధాన కార్యదర్శి జే. సీతారామయ్య తెలిపారు. ఈ నేపథ్యంలో సింగరేణి బొగ్గుగనులను అమ్మకానికి పెట్టకుండా సంస్థకే అప్పగించాలని వారు డిమాండ్ చేశారు. ఆదివారం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని ఐఎఫ్?టీయూ ప్రతినిధి బృందం కలిసి వినతి పత్రం అందజేసింది. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి ఏ. వెంకన్న, ఎన్. సంజీవ్ కూడా పాల్గొన్నారు. సింగరేణిలో పనిచేస్తున్న ముప్పై వేల మంది కాంట్రాక్ట్ కార్మికులకు జాతీయ బొగ్గు వేతన ఒప్పందం ప్రకారం నిర్ణయించిన అధిక వేతనాలను వెంటనే అమలు చేయాలని వారు కోరారు. అలాగే దేశవ్యాప్తంగా కార్మికులకు రక్షణ కల్పిస్తున్న ఇరవై తొమ్మిది కార్మిక చట్టాలను రద్దు చేసి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు కార్మిక సంకలన చట్టాలు కార్మిక హక్కులకు ప్రమాదకరమని పేర్కొంటూ, వాటిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 25 జనవరి

గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు .జిల్లా కేంద్రంలోని పోలీసు పెరేడ్ గ్రౌండ్ లో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను ఆదివారం జిల్లా అదనపు ఎస్పీ మహేందర్, మెదక్ ఆర్ డి ఓ రమాదేవి లతో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని, స్టేజి,మైకూ, పార్కింగ్,సంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ,త్రాగు నీరు, విద్యుత్,శకటాల ప్రదర్శన,వందన సమర్పణ,ఉపన్యాసం ,చివరగా ముగింపు వరకు వీక్షకులకు, ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, ప్రభుత్వ అన్ని శాఖల అధికారుల సమన్వయంతో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్, రెవెన్యూ శాఖ అధికారులు ఉన్నారు.

# ప్రజాస్వామ్యములో ఓటు హక్కు వజ్రాయుధము






-16వ జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలి
-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 25 జనవరి

ప్రజాస్వామ్య ములో ఓటు హక్కు వజ్రాయుధమని 18 సంవత్సరాలు పూర్తి అయిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. ఆదివారము మెదక్ జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయం నుండి బాలుర జూనియర్ పాఠశాల మరియు కళాశాల మైదానం వరకు 16 వ జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలి నిర్వహించారు. కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు పాల్గొన్నారు జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా జిల్లా అధికారులు, ఓటర్ల అందరిచే ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం 16 వ జాతీయ ఓటరు దినోత్సవము సందర్భంగా కళాశాల మైదానం గ్రౌండ్లో. నందు ఏర్పాటు చేసిన సమావేశములో కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని అందరు ఓటు హక్కు ప్రాధాన్యతను గుర్తించాలని, ప్రతి ఒక్కరు ఓటు హక్కుపై అవగాహనా కలిపించికోవాలని సూచించారు. పద్దెనిమిది సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావడంతో పాటు, ఎన్నికల్లో విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. 18 సంవత్సరాలు పూర్తి అయిన ఎనిమిది మందికి ఓటు హక్కు కలిపిస్తూ బ్యాడ్జీలు పంపిణి చేశారు. ప్రజాస్వామ్యములో 85 సంవత్సరాల నుండి ఓటు హక్కు వినియోగించుకున్న03 మంది సీనియర్ సిటిజన్స్ కు ఈ సందర్భంగాశాలువా లతో సన్మానం చేశారు. ఓటరు అవగాహనా కార్యక్రమాలలో విస్తృతంగా పాల్గొని అత్యుత్తమ ప్రతిమ కనబరిచిన వారికి సర్టిఫికేట్ లు ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్, మెదక్ ఆర్ డి ఓ రమాదేవి, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి,జిల్లా విద్యాశాఖ అధికారి విజయ, వ్యవసాయ అధికారి దేవకుమార్ , మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ,ఇంటర్మీడియట్ అధికారి మాధవి , ,తాసిల్దార్ లక్ష్మణ్ బాబు , ఎన్నికల తాసిల్దార్ గఫార్, డీఎస్పీ ప్రసన్నకుమార్,, జిల్లా పౌర సంబంధాల అధికారి రామచంద్ర రాజు,,అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పోతిరెడ్డిపల్లి లో వనదేవతల జాతర ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

వీణవంక ప్రతినిధి, జనవరి 25(తెలంగాణ పత్రిక).



వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో వన దేవతలైన సమ్మక్క- సారలమ్మ జాతర ఉత్సవాల పోస్టర్ ను ఆదివారం పరిపాటి వంశీయులు లక్ష్మారెడ్డి , గ్రామ సర్పంచ్, కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ యొక్క జాతరను పరిపాటి వంశీయులు ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. ఇప్పటివరకు 48 సంవత్సరాలు పూర్తి చేసుకుని 49 వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సమ్మక్క- సారలమ్మ జాతరను ఘనంగా నిర్వహించాలని కమిటీ సభ్యులు పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికిసర్వం సిద్ధం చేశారు. ఈ సందర్భంగా గ్రామ పరిపాటి లక్ష్మారెడ్డి, సర్పంచ్ గజ్జేల మొగులయ్య మాట్లాడుతూ.. ఇతర గ్రామాలను వచ్చే చెందిన భక్తులు ఎలాంటిఅసౌకర్యాలు కలవకుండా అన్ని వసతులు ఏర్పాటు చేస్తున్నామనిభక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరుతూ వచ్చే భక్తుల కోసం రవాణా సౌకర్యంతో పాటు వైద్య సదుపాయం, నీటి సదుపాయం, మరుగుదొడ్ల, విద్యుత్ సదుపాయం, మరియు అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. పోతిరెడ్డిపల్లి మినీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతర 48 వ సంవత్సరాలు పూర్తి చేసుకోబోతున్న సందర్భంగా ఈ నెల 28 నుంచి ప్రారంభమవుతున్న ఆధ్యాత్మిక వేడుకకుమహాజాతరలో పాల్గొనాల్సిందిగా ఆహ్వాన పత్రికను రాజకీయ ప్రముఖులను కూడా జాతరకు రావాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాలకవర్గం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రిపబ్లిక్ డే వేడుకల్లో

### అంబేద్కర్ ఫోటోను తప్పక ఏర్పాటు చేయాలి

**-సామాజిక ఉద్యమ కార్యకర్త డాక్టర్ రాపాక శ్రీశైలం**

దేవరుప్పుల, జనవరి 25 తెలంగాణ పత్రిక):



దేశం లో జరిగే రిపబ్లిక్ డే వేడుకల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఫోటో ను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సామాజిక ఉద్యమ కార్యకర్త డాక్టర్ రాపాక శ్రీశైలం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. ఆదివారం మండలంలోని సింగరాజుపల్లి లో ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో సమన్యాయం జరుగుతున్నది అంటే అది అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లేనని ఆయన అన్నారు. సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్యం, గణతంత్ర రాజ్యాన్ని నిర్మించాలనే లక్ష్యం తో భారత రాజ్యాంగ డ్రాఫ్టింగ్ కమిటీని ఏర్పాటు చేసి అందులో అనేకులు మెంబర్లు అయినప్పటికీ పలు కారణాలచేత అందరు కమిటీకి దూరం అయ్యారన్నారు. ప్రపంచం లో ఉన్న అన్ని దేశాల రాజ్యాంగాలను పఠనం చేసిన అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజుల పాటు సుధీర్ఘంగా రూపకల్పన చేశారన్నారు. 1949 నవంబర్ 26 న సమర్పించారన్నారు. 1950 జనవరి 26 న భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిందని, అప్పటినుండి జనవరి 26 తేదీని భారత గణతంత్ర దినోత్సవం గా జరుపుకుంటున్నారన్నారు. ప్రస్తుతం అంబేద్కర్ ను స్మరించకుండానే గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నారన్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో అంబేద్కర్ ఫోటో ప్రదర్శించకుండానే గణతంత్ర దినోత్సవం నిర్వహించటం దురదృష్టకరమన్నారు. ఇకనైనా అన్ని జిల్లాల కలెక్టర్ లకు ప్రభుత్వం ప్రత్యేక జీవో ను జారీ చేసి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## క్రీడా అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

**-క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు**

కోదాడ : జనవరి 25 (తెలంగాణ పత్రిక )



క్రీడాకారులు క్రికెట్లో రాణించి కోదాడ పట్టణానికి పేరు ప్రఖ్యాతులు తేవాలని కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణ పరిధిలోని బాలాజీ నగర్ లో టోర్నమెంట్ క్రికెట్ పోటీల ఆటల కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడారంగా అభివృద్ధికి పెద్ద పీట వేస్తుందన్నారు. మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ల సహకారంతో క్రీడారంగా అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజం అని క్రీడా స్ఫూర్తితో క్రీడలు నిర్వహించుకోవాలన్నారు. క్రీడలకు తన వంతు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణా రావు, పిల్లుట్ల శ్రీనివాస్, కొట్యా నాయక్ స్థానిక నాయకులు, క్రీడా కారులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో నల్లగండ్ల గ్రామంలోని నల్ల పోచమ్మ అమ్మవారికి పూజా వేడుకలు





**-ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు పల్లపు సురేందర్**

**ఆలయ అభివృద్ధికి హామీ సొంత ఖర్చుతో సీసీ రోడ్డు నిర్మాణం**

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జనవరి 25,(తెలంగాణ పత్రిక)

నల్లగండ్ల గ్రామంలో గ్రామ దేవత అయిన నల్ల పోచమ్మ అమ్మవారి పూజా వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. సంప్రదాయ పద్ధతుల్లో, వేద మంత్రోచ్ఛారణలతో, గ్రామస్తుల ఐక్యతను ప్రతిబింబించేలా ఈ వేడుకలు సాగాయి. ఈ కార్యక్రమానికి నల్లగండ్ల డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లపు సురేందర్, ముఖ్య అతిథిగా హాజరై, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పల్లపు సురేందర్, గ్రామస్తులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొని, అమ్మవారి ఆశీస్సులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడగా, మహిళలు బోనాలు, కుంకుమార్చనలు, ప్రత్యేక నైవేద్యాలతో అమ్మవారిని ఆరాధించారు.
యువత, పెద్దలు, మహిళలు ఒక్కటిగా పాల్గొని గ్రామ సంప్రదాయాలకు ప్రాణం పోశారు.

**ఆలయ అభివృద్ధికి సంపూర్ణ సహకారం**

ఈ సందర్భంగా మాట్లాడిన పల్లపు సురేందర్, నల్ల పోచమ్మ ఆలయ అభివృద్ధికి తన వంతు బాధ్యతగా సంపూర్ణ సహకారం అందిస్తానని స్పష్టం చేశారు. ఆలయం చుట్టూ మౌలిక సదుపాయాల లేమి ఉందని గుర్తించిన ఆయన, తన సొంత ఖర్చుతో ఆలయం చుట్టూ సీసీ రోడ్డు నిర్మాణం చేపడతానని, ఆలయ పరిసరాల శుభ్రత, భక్తుల సౌకర్యాల మెరుగుదల కోసం నిరంతరం కృషి చేస్తానని, గ్రామస్తుల అవసరాలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. గ్రామ దేవత ఆలయాలు గ్రామ సంస్కృతికి, ప్రజల ఆధ్యాత్మిక జీవనానికి కేంద్రబిందువులని పేర్కొన్న ఆయన, వాటి అభివృద్ధి ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యత అని అన్నారు. గ్రామానికి శాంతి సుభిక్షాలు కలగాలి అమ్మవారి దయతో నల్లగండ్ల గ్రామానికి శాంతి, సుభిక్షం, ఆరోగ్యం, సమృద్ధి కలగాలని పల్లపు సురేందర్, ఆకాంక్షించారు. గ్రామ ప్రజలు ఐక్యతతో ముందుకు సాగాలని, సమస్యలన్నింటినీ కలిసి ఎదుర్కొని అభివృద్ధి దిశగా నడవాలని పిలుపునిచ్చారు. ప్రజల విశ్వాసాలకు కాంగ్రెస్ పార్టీ అండప్రజల విశ్వాసాలు, సంప్రదాయాలు, ఆచారాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని పల్లపు సురేందర్, స్పష్టం చేశారు. ప్రజల మనోభావాలను గౌరవిస్తూ, గ్రామీణ సంస్కృతి పరిరక్షణకు పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు.

**భారీగా పాల్గొన్న ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు**

ఈ కార్యక్రమంలో కిషోర్, సాయి, యాదయ్య, వినోద్ విశాల్, మహేష్, అరుణ్, అశోక్, శ్రీశైలం, రాధాకృష్ణ, హరిచందర్, గోపి, బిక్షపతి, రేవంత్, బాబి, శ్రీనాథ్, మల్లికార్జున్, భాను, చింటూ, పాండు తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామ పెద్దలు, మహిళలు, యువత, స్థానిక కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు. ఈ నల్ల పోచమ్మ పూజా వేడుకలు నల్లగండ్ల గ్రామంలో భక్తి, ఐక్యత, సంప్రదాయాల పరిరక్షణకు ప్రతీకగా నిలిచాయని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

## ఓటు హక్కు విలువ తెలుసుకుని ప్రతి ఒక్కరు సద్వినియోగం పరుచుకోవాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం జనవరి 25( తెలంగాణ పత్రిక)

ప్రజాస్వామ్యంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు తన ఓటు హక్కును బాధ్యతాయుతంగా, సద్వినియోగపరుచుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. ఆదివారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో నూతన ఓటర్లతో నిర్వహించిన సైకిల్ ర్యాలీని కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ వద్ద జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ప్రజలే పాలకులను ఎన్నుకునే అత్యున్నత హక్కు ఓటు హక్కు అని అన్నారు. ప్రజల అభిప్రాయాలకు ఆమోదయోగ్యంగా, ఎక్కువమంది ఆదరణ పొందిన ప్రజాప్రతినిధులను ఎన్నుకునేందుకు భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి ఓటు హక్కును కల్పించిందని తెలిపారు. గతంలో ఓటు హక్కు సాధన కోసం అనేక త్యాగాలు, ఉద్యమాలు, పోరాటాలు జరిగాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జాతీయ ఓటరు దినోత్సవం ప్రతి పౌరుడు ఓటు హక్కు విలువ, విశిష్టతను అవగాహన చేసుకునేందుకు, ప్రజాస్వామ్య వ్యవస్థలో తన పాత్రను గుర్తించేందుకు ఒక మంచి అవకాశమని జిల్లా కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా నూతన ఓటర్లు, యువత ఎన్నికల ప్రక్రియలో చురుకుగా పాల్గొని ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ నూతన ఓటర్లు, యువత, ప్రజలు, అధికారులతో కలిసి ఓటరు ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ ప్రతిజ్ఞలో భాగంగా "భారతదేశ పౌరులమైన మేము ప్రజాస్వామ్యంపై సంపూర్ణ విశ్వాసంతో మన దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను కాపాడుతామని, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల నిర్వహణను పరిరక్షిస్తామని, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా మా ఓటు హక్కును వినియోగిస్తామని" ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ వద్ద ఓటు హక్కు వినియోగం, పై నిర్వహించిన నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ప్రజాస్వామ్య విలువలు, ఓటు ప్రాముఖ్యతను ప్రతిబింబించేలా ఈ ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.




కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుంచి ప్రారంభమైన సైకిల్ ర్యాలీ రైల్వే స్టేషన్ వరకు కొనసాగగా, ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున యువత, నూతన ఓటర్లు ఉత్సాహంగా పాల్గొని ఓటు హక్కు వినియోగంపై అవగాహన సందేశాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖల అధికారి పరంధామ రెడ్డి, ఎన్నికల సూపర్డెంట్ రంగ ప్రసాద్ , పాల్వంచ తాసిల్దార్ ధారా ప్రసాద్, ఎన్నికల ట్రైనర్ సాయి కృష్ణ,ఎన్నికల సిబ్బంది నవీన్,సంబంధిత శాఖల అధికారులు, జిల్లా యువజన మరియు క్రీడల శాఖ సిబ్బంది, విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

## బొంతుపల్లిలో సేల్స్ పాయింట్ మంజూరు చేసిన అధికారులకు కృతజ్ఞతలు





**- గ్రామ సర్పంచ్ బావు సంపత్ , మాజీ ఉప సర్పంచ్ జితేందర్ రెడ్డి.**

వీణవంక ప్రతినిధి, జనవరి 25(తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం ఫ్యాక్స్ పరిధిలో బొంతుపల్లి గ్రామానికి సేల్స్ పాయింట్ మంజూరు సహకరించిన ఎ డి ఏ సునీత, మండల ఎ ఓ గణేష్, సీఈవో ప్రకాశ్ రెడ్డి కి మా గ్రామ రైతుల తరుపున సర్పంచ్ బావు సంపత్, మాజీ ఉపసర్పంచ్ చదువు జితేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. జితేందర్ రెడ్డి మాట్లాడుతూ... 2017 ఖరీఫ్ లో మాగ్రామనికి ధాన్యం కొనుగోలు కేంద్రం మంజూరు కొరకు కూడా ప్రకాష్ రెడ్డి పూర్తి స్థాయిలో సహకారం అందిచారని జితేందర్ రెడ్డి అన్నారు. గత ఖరీఫ్ లో యూరియా కొరత వచ్చినప్పుడు చల్లూరు, రెడ్డిపెల్లి,నర్సింగాపూర్, వెళ్లితే, బస్తాలు అందిన వారికంటే, అందక వెనుదిరిగిన రైతులే అధికంగా ఉండేవారని అన్నారు. గతంలో రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సీ ఈ ఓ కి వివరించగా సానుకూలంగా స్పందించారని,తధనాంతరం మండల వ్యవసాయ అధికారి గణేష్, ఎ డి ఏ సునీత ని కూడా కలిసి రైతుల సమస్య వారి దృష్టికి తీసుకు పోవడంతో వారు కూడా రైతులపట్ల సానుకూల నిర్ణయం తీసుకునందుకు బొంతుపల్లి రైతుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. సేల్స్ పాయింట్ కు అనుబంధాగా వీలైనంత త్వరగా ప్రభుత్వం నుండి బొంతుపల్లికి గోదాం మంజూరు చేయించుకోవడం జరుగుతుందని,అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగ పడే పనుల విషయంలో పదవులున్నా, లేకున్నా ప్రజల పక్షమే ఉంటానని చదువు జితేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నర్సింహా రెడ్డి, రైతులు బావు నాగయ్య, పొన్నాల లక్ష్మన్ చదువు గోపాల్ రెడ్డి, తోకల కొమాల్ రెడ్డి,గుర్రాల వెంకట కుమార్ సింగారపు మల్లేష్,సీ హెచ్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా చందానగర్ లో అవగాహన ర్యాలీ

**-కట్ల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటిన కార్యక్రమం**

**-ఓటు విలువను గుర్తు చేసిన యువ నాయకత్వం**

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జనవరి 25,(తెలంగాణ పత్రిక)




జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఓటు విలువను ప్రజలకు గుర్తు చేయడం, ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంలో ప్రతి పౌరుడి బాధ్యతను చాటిచెప్పే ఉద్దేశంతో శేరిలింగంపల్లి నియోజకవర్గం, చందానగర్ డివిజన్?లో అవగాహన ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీని యువ నాయకుడు కట్ల చంద్రశేఖర్ రెడ్డి, ఆధ్వర్యంలో చేపట్టారు. దేశ ప్రజాస్వామ్యానికి ఓటు ప్రాణమని, ఓటు ద్వారా మాత్రమే ప్రజల స్వరం పాలనలో ప్రతిబింబిస్తుందని ఈ ర్యాలీ స్పష్టంగా చాటి చెప్పింది. ర్యాలీ సందర్భంగా ఓటు హక్కు మన భవిష్యత్?కు పునాది అనే నినాదం ప్రజల్లో చైతన్యాన్ని రేకెత్తించింది. ఓటు హక్కు వినియోగమే ప్రజాస్వామ్యానికి బలం ఈ సందర్భంగా కట్ల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి పౌరుడు తన ఓటు హక్కును కేవలం హక్కుగా మాత్రమే కాకుండా బాధ్యతగా భావించి వినియోగించాలి అని పిలుపునిచ్చారు. ఓటు వేయకపోవడం ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచడమేనని, ప్రజల చైతన్యంతోనే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. యువత ముందుకు వచ్చి ఓటు హక్కు విలువను అర్థం చేసుకోవాలని, మంచి పాలన కోసం సరైన నాయకత్వాన్ని ఎన్నుకోవడంలో ఓటు కీలక పాత్ర పోషిస్తుందని ఆయన స్పష్టం చేశారు. జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రతి ఒక్కరికి తన హక్కు, బాధ్యతను గుర్తు చేసే రోజుగా నిలుస్తుందని తెలిపారు.

## ర్యాలీకి విశేష స్పందన

చందానగర్ డివిజన్?లో నిర్వహించిన ఈ ర్యాలీకి స్థానిక ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ర్యాలీలో పాల్గొన్న వారు ఓటు ప్రాముఖ్యతపై నినాదాలు చేస్తూ ప్రజాస్వామ్య విలువలను ప్రజలకు వివరించారు. రహదారుల వెంట ప్రజలు నిలబడి ర్యాలీని అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెంకట్రావు, దిలీప్, రాజన్, శ్రీహరి, నర్సింగ్, పాల్గొని ర్యాలీకి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు కట్ల చంద్రశేఖర్ రెడ్డి, ప్రజలకు చేరిన ప్రధాన సందేశాలు ర్యాలీ ద్వారా ప్రజలకు ఈ సందేశాలు స్పష్టంగా చేరాయి, నా ఓటు నా హక్కు. ప్రతి ఓటు ముఖ్యం. మంచి రేపటి కోసం ఈరోజే ఓటు వేయండి. ఈ అవగాహన ర్యాలీ చందానగర్ డివిజన్?లో ప్రజల్లో ఓటు హక్కుపై చైతన్యాన్ని పెంచుతూ, ప్రజాస్వామ్య విలువలను మరింత బలపరిచిందని పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు..

# మేడారం సమ్మక్క--సారక్క జాతరకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు సర్వీసు

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 25 తెలంగాణ పత్రిక

రామచంద్రాపురం నుంచి బిహెచ్ఈఎల్, మియాపూర్, కూకటపల్లి మార్గంగా మేడారం సమ్మక్క--సారక్క జాతర మహోత్సవానికి వెళ్లేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్?ఆర్టీసీ) ప్రత్యేకంగా సూపర్ లగ్జరీ బస్సు సర్వీసును ప్రారంభించినట్లు బిహెచ్ఈఎల్ డిపో మేనేజర్ తెలిపారు. 99898 సర్వీస్ నంబర్ గల ఈ సూపర్ లగ్జరీ బస్సు 26-01-2026 నుంచి 31-01-2026 వరకు ప్రతిరోజూ రాత్రి 8 గంటలకు బిహెచ్ఈఎల్ డిపో నుంచి మేడారం వరకు నడుపబడుతుందని పేర్కొన్నారు. భక్తులు ముందస్తుగా టికెట్లు బుక్ చేసుకునేందుకు ఒఒఒ.ఆ్రంతీఒఎబం.అఅ వెబ్?సైట్ ద్వారా ఆన్?లైన్?లో రిజర్వేషన్ చేసుకోవచ్చని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 9652473037 ఫోన్ నంబర్?ను సంప్రదించవచ్చని సూచించారు. ఈ ప్రత్యేక సర్వీసును జాతరకు వెళ్లే భక్తులు వినియోగించుకోవాలని డిపో మేనేజర్ విజ్ఞప్తి చేశారు.




# సైబరాబాద్ లో వీకెండ్--స్పెషల్ డ్రంక్ & డ్రైవ్... 296 మందిపై కేసులు

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జనవరి 25,(తెలంగాణ పత్రిక)

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్? స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేశారు. ఈ డ్రైవ్?లో భాగంగా మొత్తం 231 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. వీరిలో 231 ద్విచక్ర వాహనదారులు, 17 ఆటోలు, 47 కార్లు, 01 హెవీ వాహనదారులపై కేసులు నమోదయ్యాయి. బ్లడ్? ఆల్కహాల్? కాన్సన్ట్రేషన్ (బిఎసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే, 259 మంది ఎం జీ/100 ఎంఎల్ నుంచి 200 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, 26 మంది 201 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 300 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, 11 మంది 301 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 550 ఎం జీ/100 ఎంఎల్ మధ్య ఆల్కహాల్? సేవించి పట్టుబడ్డారు. వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు. మద్యం సేవించి డ్రైవింగ్? చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్? పోలీసులు పునరుద్ఘాటించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత 2023లోని సెక్షన్? 105 (కల్పబుల్? హోమిసైడ్? నాట్? అమౌంటింగ్? టు మర్డర్?) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ట శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉంది. గత వారం (19.01.2026--24.01.2026)లో మొత్తం 215 డ్రంక్? డ్రైవింగ్? కేసులను కోర్టులు పరిష్కరించాయి. వీరిలో 05 మందికి జరిమానా, జైలు శిక్ష, 08 మందికి జరిమానా, సోషల్? సర్వీస్, 202 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్? పోలీస్ అధికారులు తెలిపారు..



# కోహన్స్ ఫార్మా కార్మికుల పోరాటానికి హెచ్ఎంఎస్ యూనియన్ పూర్తి మద్దతు





జనవరి 25 (తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామికవాడలోని కోహన్స్ ఫార్మా కంపెనీ ఎదుట కార్మికుల ధర్నా ఏడో రోజుకు చేరింది. సుమారు 600 మంది కార్మికులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి న్యాయమైన హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తున్నారు. గత 20 సంవత్సరాలుగా సంస్థలో పనిచేస్తున్న కార్మికులను ఇప్పటికీ కాంట్రాక్టు విధానంలోనే కొనసాగిస్తూ పర్మనెంట్ కార్మికులుగా గుర్తించకపోవడం అన్యాయమని హెచ్ఎంఎస్ యూనియన్ తీవ్రంగా ఖండించింది. ఈ ధర్నాకు హెచ్ఎంఎస్ యూనియన్ అధ్యక్షుడు ఈశ్వర ప్రసాద్ పూర్తి మద్దతు ప్రకటించారు. కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతూ కార్మికుల శ్రమను దోచుకుంటున్న యాజమాన్యంపై పోరాటం మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. కాంట్రాక్టు కార్మికులను పర్మనెంట్ చేసే వరకు, కార్మికులకు అన్ని హక్కులు కల్పించే వరకు హెచ్ఎంఎస్ యూనియన్ అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. అవసరమైతే జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి ఉద్యమానికి సిద్ధమని యూనియన్ నేతలు తెలిపారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లపై కార్మిక శాఖ, ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని చర్యలు తీసుకోవాలని హెచ్ఎంఎస్ యూనియన్ డిమాండ్ చేసింది.

# నర్సింగాపూర్ లో ఘనంగా ఓటర్ దినోత్సవం

వీణవంక ప్రతినిధి, జనవరి 25 ( తెలంగాణ పత్రిక).



వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో ఆదివారం నేషనల్ ఓటర్ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని నర్సింగాపూర్ ప్రైమరీ స్కూల్ ఆవరణంలో ఓటర్ దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఓటర్స్ కు ఓటు హక్కు ప్రాముఖ్యత, ప్రజాస్వామ్య విలువలు, ఓటు హక్కు గురించి అవగాహన కలిగించి ఓటర్స్ ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఇటి కార్యక్రమంలో బిఎల్ఓ ( వీణవంక విపిఓ ) సూపర్వైజర్ శ్రీనివాస్, బిఎల్వోలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కునునిజాయితీగా వినియోగించుకోవాలి

**-మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్**

కామారెడ్డి, జనవరి 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ఓటు హక్కును నిజాయితీగా, నిర్భయంగా వినియోగించుకోవాలని కామారెడ్డి జిల్లా దోమకొండ మండల మాజీ జడ్పీటీసీ సభ్యులు తీగల తిరుమల్ గౌడ్ అన్నారు. ఆదివారం దోమకొండలో జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని తహసీల్దార్ సుధాకర్ ఆధ్వర్యంలో ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతి-యువకుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ప్రతి ఒక్కరి ఓటు కీలకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుధాకర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, రెవెన్యూ సిబ్బంది, బూత్ లెవల్ అధికారులు పాల్గొన్నారు.

# 19వ వార్డులో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

**-ఎన్నికల ప్రచారానికి సిద్ధంగా ఉన్న కాంగ్రెస్ నాయకులు**



కోదాడ : జనవరి 25 (తెలంగాణ పత్రిక)

19వ వార్డులో రథసప్తమి సందర్భంగా పూజా కార్యక్రమం అనంతరం కాంగ్రెస్ ఎన్నికల ప్రచారానికి సిద్ధం కానున్న వార్డు నాయకులైన ఎర్రవరం పిఎసిఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు, కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తమనబోయిన వీరబాబు, మాజీ కౌన్సిలర్ లక్ష్మీప్రసన్న కోటిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పోనగండ్ల చిన్న వీరారెడ్డి, పి. రంగారావు, ఎస్ వి. విద్యా సంస్థల చైర్మన్ శ్రీ సైదేశ్వర రావు, ముండా రామారావు, అన్నపురెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసిన కామారెడ్డి ఎమ్మెల్యే

**-ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్**

కామారెడ్డి, జనవరి 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి నియోజకవర్గ ప్రజలు ఎంతో నమ్మకంతో గెలిపిస్తే పట్టణ అభివృద్ధిని ఎమ్మెల్యే పూర్తిగా పక్కన పెట్టేశారని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ విమర్శించారు. పట్టణంలోని పలు వార్డుల్లో ఆదివారం సుమారు రూ. 2.5 కోట్లతో చేపట్టనున్న బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, కల్వర్టుల నిర్మాణంతో పాటు, అమృత్ పథకం కింద తాగునీటి పైపులైన్ల విస్తరణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.

## కామారెడ్డి అభివృద్ధే లక్ష్యంగా

ఈ సందర్భంగా షబ్బీర్అలీ మాట్లాడుతూకామారెడ్డి పట్టణ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ప్రజల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యే పట్టణ అభివృద్ధిపై నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తున్నారన్నారని విమర్శించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడం కంటే రాజకీయ ప్రయోజనాలకే ఆయన ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనలో ఆయన వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ప్రజా ప్రతినిధిగా అందరినీ సమదృష్టితో చూడాల్సింది పోయి కేవలం ప్రోటోకాల్ కులాలు, మతాలకు మాత్రమే ప్రాధాన్యమిస్తూ వర్గాల మధ్య విభేదాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. సమాజంలో సామరస్యాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించడం ఒక ఎమ్మెల్యేకు తగదన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బొల్లం బేషరతుగా క్షమాపణ చెప్పాలి

**-జిల్లా ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు కారింగుల అంజన్ గౌడ్**

కోదాడ : జనవరి 25 (తెలంగాణ పత్రిక)



ఉత్తమ్ దంపతులపై మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేసిన అనుచిత వ్యాఖ్యలు ఉపసంహరించుకొని బేషరతుగా క్షమాపణ చెప్పాలని జిల్లా ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు కారింగుల అంజన్ గౌడ్ పేర్కొన్నారు.ఆదివారం ఆయన మాట్లాడుతూ.తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశం కోసం సేవలందించిన కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి పై వ్యక్తిగతంగా చేసిన వ్యాఖ్యలు రాజకీయాలలో సరికావున్నారు. అభివృద్ధి తమ శ్వాసగా, కోట్ల రూపాయల నిధులతో ఉత్తమ్ పద్మావతి రెడ్డి దంపతులు కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాలను అభివృద్ధి చేస్తున్నారని అటువంటి వ్యక్తులపై చౌకబారు విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఇటువంటి మాటలు రాజకీయాలలోకి రావాలనుకుంటున్న యువతపై చెడు ప్రభావాన్ని చూపిస్తాయి అన్నారు. బహిరంగ సభలో ర్యాలీలలో మాట్లాడేటప్పుడు నియంత్రణతో మాట్లాడాలని హితవు పలికారు.తక్షణమే మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

## జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా వ్యాసరచన పోటీ సర్టిఫికెట్ల ప్రదానం

**-కామారెడ్డి జిల్లాఅదనపు కలెక్టర్ విక్టర్**

కామారెడ్డి ,జనవరి 25, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



జాతీయ ఓటరు దినోత్సవం ను పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.18 సంవత్సరాలు నిండిన యువతను అధికారికంగా ఓటర్లుగా నమోదు చేసుకునే ఉద్దేశంతో వారి ఎలక్టర్స్ ఫోటో ఐడెంటిటీ కార్డులు 10 మందికి అదనపు కలెక్టర్ అందజేశారు. 18 ఏళ్లకు చేరిన ప్రతీ అభ్యర్థిని ఓటర్?గా నమోదు చేసుకోవాలని సూచించారు జాతీయ ఓటరు దినోత్సవం నేపథ్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థులకు/యువతకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు యొక్క ప్రాధాన్యత, యువత పాత్ర, అర్హత పొందిన ప్రతి ఒక్కరూ ఓటర్ గా నమోదు చేసుకోవాల్సిన అవసరం పై అదనపు కలెక్టర్ విక్టర్ స్పష్టమైన వ్యాఖ్యానాలు చేశారు. అన తరం ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో ఆర్డీఓ వీణ, తహసిల్దార్ జనార్ధన్, మున్సిపల్ కమిషనర్ రాజేందర్, తదితరులు ఉన్నారు.

## కామారెడ్డి జిల్లా కేంద్రంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ర్యాలీ

కామారెడ్డి , జనవరి 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



జాతీయ ఓటర్ దినోత్సవం 2026 సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోనినిజాం సాగర్ చౌరస్తా నుండి బస్ స్టాండ్ వరకు ర్యాలీ లో ముఖ్య అతిథిగాపాల్గొన్న అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీఓ వీణ ఈ కార్యక్రమం లో పాల్గొన్న తహసిల్దార్ కామర్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ ఆర్కె కాలేజీ, వివిధ కాలేజీల ప్రిన్సిపాల్స్ , ఎన్సీసీ క్యాడెట్లు, పిడి, ఐకెపి మహిళలు, బీ.ఎల్.ఓ.లు, వివిధ విద్యార్థులు, వాకర్స్ అసోసియేషన్ పాల్గొన్నారు. ఓటర్ల దినోత్సవం ప్రతిజ్ఞ చేయించారు.

## ఆల్ ఇండియా జనతా పరివార్ పార్టీ జిల్లా ఇంచార్జ్ రఫీ

చండూరు తెలంగాణ పత్రిక జనవరి 25




ఆల్ ఇండియా జనతా పరివార్ పార్టీ కార్యాలయంలో ఆదివారం కీలక నియామక కార్యక్రమం జరిగింది. పార్టీ జాతీయ నాయకత్వ నిర్ణయానుసారం, పార్టీ జాతీయ అధ్యక్షులు కాటకం కమలాకర్ పటేల్, నల్గొండ జిల్లాకు సంబంధించిన ముఖ్య బాధ్యతల కోసం నియామకాలు చేపట్టారు.ఈ సందర్భంగా మొహమ్మద్ రఫీ, నల్గొండ జిల్లా ఇన్‌చార్జ్‌గా, తజుద్దీన్ సయ్యద్, డిప్యూటీ ఇన్‌చార్జ్‌గా నియమించారు. పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నియామక పత్రాలను అధికారికంగా అందజేశారు. ప్రజా సమస్యలపై పోరాటం చేయడంలో, పార్టీ సిద్ధాంతాలు, విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో నూతన బాధ్యతదారులు కీలక పాత్ర పోషిస్తారని ఈ సందర్భంగా కాటకం కమలాకర్ పటేల్ గారు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ ఆల్ ఇండియా జనతా పరివార్ పార్టీని నల్గొండ జిల్లాలో మరింత బలోపేతం చేయడానికి నియమితులు అంకితభావంతో పనిచేస్తారని పార్టీ పేర్కొంది.

## పరిశ్రమల స్థాపనకు వ్యతిరేకంగా భిక్కనూరులో 'జన గర్జన'

**- జేఏసీ ఏర్పాటు దిశగా అడుగులు**

భిక్కనూరు, జనవరి 25 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )



భిక్కనూరు మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో పరిశ్రమల ఏర్పాటును వ్యతిరేకిస్తూ స్థానిక ప్రజలు, వివిధ గ్రామాల ప్రజలు,రైతులు తమ గళాన్ని విప్పారు. ఆదివారం స్థానిక శ్రీ సిద్ధరమేశ్వర ఆలయ సమీపంలో మండలానికి చెందిన పలువురు కీలక వ్యక్తులు, యువకులు,రైతులు సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా పరిశ్రమల వల్ల కలిగే దుష్ప్రభావాలను అడ్డుకోవడానికి మండల వ్యాప్తంగా ఒక జేఏసీని ఏర్పాటు చేయాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు. ఈ సమావేశంలో సుమారు100 మంది పరిసర ప్రాంతాల ప్రజలు పాల్గొన్నారు. పరిశ్రమల వల్ల భూగర్భ జలాలు కలుషితమవ్వడమే కాకుండా, వాయు కాలుష్యం, స్థానిక వ్యవసాయం దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

**-సమావేశంలో వెల్లడైన ప్రధాన అంశాలు:**

-పర్యావరణ ముప్పు అనేది చాలా ముఖ్యమైన అంశం, రసాయన పరిశ్రమల వల్ల గాలి, నీరు కలుషితమై రాబోయే తరాలకు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని చర్చించారు.

-వ్యవసాయంపై ప్రభావం తీవ్ర స్థాయిలో ప్రభావం ఉంటుంది అని వాపోయారు, సాగు భూములు పరిశ్రమల పాలుకావడం వల్ల స్థానిక రైతాంగం జీవనోపాధి కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

-అందరి ఐక్యంగా పోరాటం సాగితే కాలుష్యం అడ్డుకట్ట పడుతుంది, అని అంచనాతో పార్టీలకు అతీతంగా అందరూ కలిసి 'జేఏసీ'గా ఏర్పడితేనే ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావచ్చని అభిప్రాయపడ్డారు.

కొందరు వక్తలు నియంత్రణకు పలు సూచనలు చేస్తూ పరిశ్రమల విచ్చలవిడి విస్తరణను అడ్డుకోవడానికి నాయకులు కొన్ని కీలక సూచనలు చేశారు. ప్రజాభిప్రాయ సేకరణ భాగంగా గ్రామసభ అనుమతి లేకుండా ఎలాంటి పరిశ్రమలకు అనుమతులు ఇవ్వకూడదు అని పాలకవర్గాల మీద ఒత్తిడి తేవాలని తెలియజేసారు. ఈ పరిశ్రమల మీద ముఖ్యంగా చట్టపరమైన పోరాటం చేయాలి అని గ్రీన్ ట్రిబ్యునల్ నిబంధనలను ఉల్లంఘించే పరిశ్రమలపై సరియైన సాక్ష్యాదారాలతో కోర్టును ఆశ్రయించడం ద్వారా కూడా నియంత్రణ చేయొచ్చని తెలిపారు. మరీ ముఖ్యంగా ప్రతి గ్రామంలో అవగాహన సదస్సులు నిర్వహించడం వలన గ్రామాల వారీగా ప్రతి గ్రామంలో పరిశ్రమల వల్ల కలిగే నష్టాలపై ప్రజలను చైతన్యపరచడం వలన జనాల్లో అవగాహన పెరిగి ఈ పోరాటంలో పలుపంచుకుంటారని కొందరు సూచన చేసారు. "మా ఊరు - మా భూమి" ని కాపాడుకోవడానికి ఎంతటి పోరాటానికైనా సిద్ధమని గ్రామస్థులు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. త్వరలోనే పూర్తిస్థాయి కమిటీని ప్రకటించి, జిల్లా కలెక్టర్?కు వినతిపత్రం అందజేయనున్నట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ కన్నెగంటి రవి, ప్రతినిధులు కొండల్ రెడ్డి, విజయ్ కుమార్, నబి, వివిధ గ్రామాల నుంచి వచ్చిన యువకులు పాల్గొన్నారు.

## మేడారం పనులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్న మంత్రి సీతక్క

ఏటూరునాగారం,మేడారం(ములుగు) జనవరి 25 తెలంగాణా పత్రిక ములుగు జిల్లా స్టాపర్:





శ్రీ సమ్మక్క--సారలమ్మ మహాజాతర సమీపిస్తున్న నేపథ్యంలో మేడారంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల ఏర్పాట్లను రాష్ట్ర పంచాయతీ రాజ్?, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నారు. జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు సకాలంలో పూర్తయ్యేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి తెలిపారు. ఈ నేపథ్యంలో ఆదివారం మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ లిదివాకర టి.ఎస్., ఎస్ పి సుధీర్ రామ్ నాథ్ కేకన్‌లిలతో కలిసి మేడారం పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. ఇందులో భాగంగా చిలకలగుట్ట ప్రాంతాన్ని సందర్శించి అక్కడ భక్తుల రాకపోకలు, భద్రతా ఏర్పాట్లు, మౌలిక సదుపాయాల పరిస్థితిని పరిశీలించారు. అనంతరం ట్రైబల్ మ్యూజియాన్ని సందర్శించి, అక్కడ చేపడుతున్న పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, మద్యం సేవించి జంపన్న వాగులోకి వెళ్లవద్దని భక్తులను సూచించారు. అలాగే మేడారం చేరుకున్న వెంటనే జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించి, అనంతరం అమ్మవార్ల దర్శనం చేసుకుని వంటావార్పు నిర్వహించుకోవాలని తెలిపారు. రద్దీ ఎక్కువగా ఉండే సమయాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే జాతర సమయంలో చిన్నపిల్లలు, వృద్ధులను ఒంటరిగా ఎక్కడికీ వదిలివేయకూడదని మంత్రి స్పష్టం చేశారు. కుటుంబ సభ్యులు అందరూ కలిసే ఉండాలని, ఎవరికైనా దారి తప్పితే వెంటనే సమీపంలోని పోలీసు సిబ్బందిని లేదా అధికారులను సంప్రదించాలని సూచించారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ, జాతరకు వచ్చే లక్షలాది మంది భక్తులకు తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, దర్శన సౌకర్యాలు వంటి అంశాల్లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా భక్తుల భద్రతకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## 77 వ గణతంత్ర్య దినోత్సవం,పౌరులుగా మన బాధ్యతలు ఏమిటి?

**-లెక్చరర్ ఉమాశేషారావు వైద్య**

కామారెడ్డి జనవరి 25,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి నిధి)

భారతదేశ చరిత్రలో జనవరి 26 కు ఒక ప్రత్యేకమైన రోజు గా గుర్తింపు ఉంది 1950 జన వరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి దేశంసంపూర్ణ గణతంత్రంగా అవతరించింది. అప్పటినుండి ప్రతి సంవత్స రం జనవరి 26న గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటు న్నాం. 2026వసంవత్సరంలో జరుపుకునే గణతంత్ర దినో త్సవం 77వది . జాతీయ పండుగగాప్రజాస్వామ్యవ్యవస్థకు ప్రాతిక.ప్రజలే అంతిమ సార్వభౌములని, చట్టానికిఅం దరు సమానమని ఈరోజు గు ర్తు చేస్తుంది.భారత రాజ్యాం గం ప్రపంచ రాజ్యాంగలన్నింటి లోకి పెద్దది. భారత రాజ్యాం గం ప్రతి పౌరుడికి సమాన హ క్కులు,స్వేచ్ఛ ,న్యాయం,సౌభ్రాతృత్వం వంటి విలువలను అందించింది.బలమైన కేంద్రం తో పాటు సాధారణ పరిస్థితి లో సమైక్య వ్యవస్థను సూచిం చింది.దేశాధిపతి రాష్ట్రపతి కూడా ఎన్నిక విధానం ద్వారా ఎన్నుకోబడతాడు. ప్రాథమిక హక్కులతో పాటు,ప్రాథమిక విధులు, ప్రజా సంక్షేమం అనే ది కార్యనిర్వహన శాఖ ను బాధ్యత చేస్తూ అదేశిక సూ త్రాలు,స్వాతంత్ర్య న్యాయశా ఖ ,దేశ ఐక్యతకోసంఏకపౌరసత్వం, లౌకికవిధానం,మైనారిటీ లకు ప్రత్యేక రక్షణలు ఎన్నో లక్షణాల సమూహారం. నేటి యువత హక్కుల తో పాటు బాధ్యత లను సక్రమంగానిర్వ హించాలి. దేశ ఐక్యత సమగ్ర త, సౌరార్ధం కోసం ప్రతి పౌరు డు కృషి చేయవలసిన అవస రం ఉంది. ఈ గణతంత్ర దినో త్సవం యువతలో దేశభ క్తిని పెంపొందించి రాజ్యాంగ విలు వలపై అవగాహనకల్పించాలి. స్వతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటు అభివృద్ధి చెందిన శక్తివంతమై న భారత దేశ నిర్మాణానికి మ న వంతు బాధ్యత నిర్వర్తించా లన్న సంకల్పాన్ని ఈ జండా సాక్షిగా తీసుకోవాలి.డిగ్రీలు ఉంటాయి.కానీ చట్టాల పట్ల అవగాహన ఉండాలి. ప్రతి ఇంటా రాజ్యాంగ ప్రతి ఉండి, పిల్లలను కూడా చదివించాలి.ఈరోజు న్యూఢిల్లీ రాజ్ పథ్ వద్ద జరిగే గణతంత్ర్య దినోత్సవ వేడుకలు ప్రపంచవ్యాప్తంగా ఖ్యాతి పొందాయి సైనిక దళాల పరే వివిధ రాష్ట్రాల సాంస్కృతిక ప్రదర్శనలు ఆధునిక రక్షణ సామాగ్రి ప్రదర్శన దేశ బలాన్ని వైవిధ్యాన్ని ప్రతిబింబిస్తాయి రాష్ట్రపతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి దేశాన్ని ఉద్దేశించి ప్రసంగించడం ఈ వేడుకల్లో ముఖ్య ఘట్టం రాష్ట్రాలలో కూడా ఇదే విధంగా జరుగుతుంది రాష్ట్రాల్లో గవర్నర్లు కేంద్రపాలిత ప్రాంతాలలో లెఫ్టినెంట్ గవర్నర్లు జిల్లా కేంద్రాల్లో జిల్లా కలెక్టర్లు ఆయా శాఖల ప్రత్యేక కార్యదర్శులు అధిపతులు జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపిస్తారు ఈ సంవత్సరం వందేమాతర గీతం 150 సంవత్సరాల నిండిన సందర్భంగా సందర్భంగా సామూహిక




పూర్తిస్థాయి వందేమాతర గీతాల పనిచేయాలని తెలంగాణ ప్రభుత్వం ఆదేశించింది రాజ్యాంగాన్ని ద్వేషించే ప్రజలు రాజ్యాంగం పట్ల ప్రతి పౌరుడు అవగాహన పెంచుకోవాలి రాజ్యాంగాన్ని గౌరవిస్తే దేశాన్ని గౌరవించినట్లే మతాలు కులాలు ప్రాంతాలు జాతులకు అతీతంగారాజ్యాం గమే రక్ష భారతదేశంలో ఒక సామాన్య కుటుంబం నుంచి వచ్చిన ఏపీజే అబ్దుల్ కలాం ఒక గిరిజన తెగకు చెంది న ద్రౌపతిమురుము, ప్రతిభా సింగ్పాటిల్,కె.ఆర్.నారాయణన్ తో పాటు రాష్ట్ర, స్థానిక వ్యవస్థలో బడుగు బలహీన వర్గాల కు ప్రతినిత్యము లభి స్తుంది .రాజ్యాంగాన్నివిమర్శించడం మానేయండి.దాన్ని సంపూర్ణాంగా క్రీయాశీలంగా అమలు చేయండి.

## ఘనంగా ఓటర్ దినోత్సవ కార్యక్రమం

చండూరు జనవరి 25 తెలంగాణ పత్రిక





చండూరు మున్సిపల్ కేంద్రంలో 16వ జాతీయ ఓటర్ దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపల్ కమిషనర్ మల్లేశం మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యానికి పునాది ఓటు హక్కు అని, దేశ భవిష్యత్తుకు, సమాజ మార్పుకు బలమైన ఆయుధమని అన్నారు.ప్రతి పౌరుడు దేశ భవిష్యత్తు నిర్మాణంలో ఓటు హక్కును వినియోగించుకొని ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రామ్ కాంత్ శర్మ ,ఎంఈవో సుధాకర్ రెడ్డి,రెవెన్యూ అధికారులు,జీపీఓలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నర్సింగాపూర్ గుట్టల దోపిడి యదేచ్ఛగా కొనసాగుతోంది

-ప్రభుత్వం మారినా గత ప్రభుత్వంలో జరిగిన దోపిడి ఇంకా కొనసాగుతుంది.

-స్థానిక అవసరాలకు వరద కాలువ మట్టిని వినియోగించుకోవాలి.

-పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత.ప్రజా ఆస్తుల రక్షణకు కాపలా ఉంటా.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జనవరి 25

ఇందిరా భవన్ లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.పర్యావరణ పరిరక్షణ ప్రభుత్వాల బాధ్యత.గుట్టలు ప్రకృతి ప్రసాదించిన వనరులు.నర్సింగపూర్ గ్రామ గుట్టలు జగిత్యాలకు వరం లాంటివి.దశాబ్ద కాలం లో గుట్టలు కరిగిపోయాయి. ఇల్లు లేనీ నిరుపేదలకు ఇళ్ల మంజూరు చేయించడం కమ్యూనిస్టుల నినాదం.అక్రమ మట్టి తవ్వకాలతో గుట్టలు చదును చేసినట్లుగా మట్టిని తరలించడంతో ఇళ్ల స్థలాల కోసం కమ్యూనిస్టుల పిలుపు మేరకు వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చి, గుడిసెలు వేసుకొన్నారు. ప్రజలు మార్పు కోరడంతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది.ప్రకృతి కాపాడుతారని అందరూ ఆశించినా అక్రమ తవ్వకాలు ఆగడం లేదు.గుట్టలు కాపాడాలని జిల్లా కలెక్టర్, సంబంధిత అధికాల దృష్టికి తీసుకెళ్లినా స్పందన కానరావడం లేదు.ఎస్ ఆర్ ఎస్ పి ప్రాజెక్ట్ కోసం సేకరించిన భూములు నేడు కలెక్టర్ భవనం, ప్రభుత్వ కార్యాలయాలకు వరంగా మారాయి.వరద కాలువ మట్టి వనరులు అందుబాటులో ఉన్నా నర్సింగపూర్ లోని గుట్టల తవ్వుతున్నారు.నిత్యం అక్రమ మట్టి తవ్వకాలతో గుట్టలు భూమికి సమాంతరంగా మారాయి.గూగుల్ మ్యాప్ ద్వారా 2014 లో 437 సర్వే నంబర్ లో గుట్టలను నేడు గుట్టల పరిస్థితి పరిశీలించాలి.గుట్టలు కరిగిపోవడానికి బాధ్యులు ఎవరు,ప్రభుత్వ స్థలాలు, గుట్టలు కాపాడాల్సిన బాధ్యత జిల్లా అధికారుల పై లేదా అని ప్రశ్నించారు.గుట్టలను కాపాడితే గ్రీన్ జోన్ అవుతుంది. నర్సింగపూర్ గ్రామ సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన వంశీ, పాలక మండలి గుట్టలు కాపాడాలని తీర్మానం చేసి, కలెక్టర్ల కు వినతి పత్రం అందజేశారు. అధికారులు చర్యలు తీసుకుంటామని చెప్పి 20 రోజులు అవుతున్నా గుట్టల తవ్వకం దోపిడి ఇంకా కొనసాగుతుంది.మైనింగ్ డిపార్ట్మెంట్ ఏం చేస్తోంది.ఇందిరమ్మ గృహాలకు ఇసుక ధర తగ్గించాలని, అక్రమ ఇసుక రవాణా అరికట్టాలని విజ్ఞప్తి చేసిన.అక్రమ మట్టి తవ్వకాలకు మైనింగ్ తో



పాటు రెవెన్యూ అధికారుల బాధ్యత వహించాలి.గత ప్రభుత్వ హయాంలో జరిగిన దోపిడినీ అరికట్టాలి.ప్రకృతి వనరులు కాపాడటం జిల్లా అధికారుల బాధ్యత.ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా కొనసాగుతోంది వరద కాలువ కు ఉన్న మట్టిని అధికారుల అనుమతి తో ఉపయోగించుకునే అవకాశం ఉంది.నర్సింగపూర్ గ్రామంలో ప్రభుత్వ భూములు కాపాడేందుకు నా వంతు ప్రయత్నం చేసిన.ప్రజా ఆస్తులకు కాపలా గా ఉంటా.ప్రకృతిని కాపాడేందుకు నా వంతు కృషి చేస్తున్న.నర్సింగపూర్ గుట్టలు కాపాడుకోవాలి.పర్యావరణాన్ని కాపాడడం అందరి బాధ్యత. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జున్ను రాజేందర్, శీలం సురేందర్, రాధాకిషన్, కమటాల శ్రీనివాస్, రఘువీర్ గౌడ్,అరె రంజిత్ పాల్గొన్నారు.

# గడపగడపకు మన ప్రభుత్వం రామంతాపూర్ డివిజన్ లో పర్యటన

-డివిజన్ అధ్యక్షుడు మొహమ్మద్ రఫీక్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 25 తెలంగాణ పత్రిక

రామంతాపూర్ డివిజన్ లో పర్యటించిన డివిజన్ అధ్యక్షుడు మొహమ్మద్ రఫీక్ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రామంతపూర్ లో ఉత్సాహంగా సాగుతోంది. ఇందులో పాల్గొన్న రామంతపూర్ ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమంటూ రామంతపూర్ డివిజన్ అధ్యక్షుడు మొహమ్మద్ రఫీక్ ప్ర?తి గ?డ?ప?కు వెళ్లి వారికి సంక్షేమాభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారు రామంతాపూర్ వెలుబుచ్చిన ప్రధాన సమస్యలు రామంతాపూర్ చిన్న చెరువు మురికి చెరువుగా మారిందని చెరువులోని మురికి వల్ల దోమలు ఎక్కువగా ఉన్నాయని అండర్ గ్రౌండ్ డేనేజీ మంచినీళ్లు మురికి నీళ్లుగా వస్తున్నాయని ఇవ్వరు పట్టించుకోవడం లేదని తెలిపారు వెంటనే స్పందించిన మహ్మద్ రఫీక్ మాట్లాడుతూ సమస్యలన్నిటిని ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందులు పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి



అధికారులతో చర్చించి సమస్యలన్నిటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని తెలియడం జరిగింది ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రతినిధి మొహమ్మద్ తోఫిక్ గారు రామంతపూర్ డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సంధ్యారాణి మొగిలి లింగం గంగపుత్ర భాస్కర్ అంగాల సందీప్ మెట్టు గౌడ్ హరీష్ గౌడ్ టాబ్బుస్సుమ్ బేగం లఘుసాని శ్రీనివాస్ గౌడ్ కేబుల్



అశోక్ నరసింహ మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శులు సచిన్ తోట శంకర్ ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మహమ్మద్ షకీల్ రాజ్ కుమార్ రవి సూరి ఐకాన్ ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి స్వామి శివ సదన్ కుమార్ మమ్మద్ నయీమ్ చోటు బాయ్ శివరాక్ ఎండీ జాంగిర్ ఎన్ ఎస్ యు ఐ సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ మినీ శిల్పారామంలో సాంస్కృతి కార్యక్రమాలు

-అలరించిన కూచిపూడి నృత్యం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 25 తెలంగాణ పత్రిక

ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం నర్సరావుపేట కి చెందిన న కూచిపూడి నాట్య గురువు త్రిపురసుందరి శిష్య బృందం శ్రీ గణనాధమ్ మూషిక వాహన, ముద్దుగారే యశోద బొమ్మ బొమ్మ త బ్రహ్మాంజలి మహేశ్వరి ఒకపరి కొకపరి




కొలువైతవా ఓం సర్వాణి అలువేలుమంగా వైష్ణవి భార్గవి మొదలైన అంశాలను మోక్ష సారిక మోక్షిత




జశ్వితి హర్షిని పూనమ్ రాగవిక సహస్ర సంయుక క్రిర్థిక వర్షిణి మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు

# అభివృద్ధిపై ఎక్కడికైనా చర్చకు సిద్ధం

-నువ్వు చేసిన అన్యాయాలు అక్రమాలపై గుడిబండకు రా తేల్చుకుందాం

-తప్పుడు కూతలు కూస్తే పోలిమేర దాటిస్తాం ఖబడ్దార్ బొల్లం

-కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి

కోదాడ : జనవరి 25 (తెలంగాణ పత్రిక)

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలపై మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేసిన అనుచిత వ్యాఖ్యలు రాజకీయ విజ్ఞతకు విరుద్ధమని కాంగ్రెస్ పార్టీ కోదాడ మండల అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి మండిపడ్డారు. ఆదివారం కోదాడ మండల పరిధిలోని గుడిబండ గ్రామం ఆయన నివాసంలో సర్పంచులు, నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. రాజకీయాల్లో విమర్శలు ప్రతి విమర్శలు సహజమే కానీ, వ్యక్తిగత దూషణలకు దిగడం అహంకారానికి నిదర్శనమన్నారు. బొల్లం మల్లయ్య యాదవ్ తన స్థాయిని మరిచి మాట్లాడుతున్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్థాయి ఎక్కడ బొల్లం స్థాయి ఎక్కడ అని ప్రశ్నించారు. ప్రజాప్రతినిధులపై ఇటువంటి నీచమైన వ్యాఖ్యలు చేయడం గతంలో ఎన్నడూ చూడలేదు అని ధ్వజమెత్తారు. 60 వేల ఓట్లతో ఓడిపోయిన సిగ్గు రాలేదని తక్షణమే ఆయన బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో నియోజకవర్గంలో బొల్లంను అడుగడుగునా అడ్డుకుంటామని, ఆయన రాజకీయ పతనానికి ఈ వ్యాఖ్యలే పునాది అవుతాయని ఘాటుగా విమర్శించారు. అభివృద్ధిపై మాట్లాడేందుకు తాము ఎక్కడికైనా సిద్ధమని నువ్వు చేసిన అన్యాయాలు,అక్రమాలపై చర్చించేందుకు గుడిబండకు రా తేల్చుకుందామని సవాల్ విసిరారు.



మరోసారి తమ అభిమాన నాయకులపై తప్పుడు కుతలు కుస్తే పొలిమేర దాటించి కొడతమని హెచ్చరించారు.ఈ సమావేశంలో సర్పంచుల పోరం అధ్యక్షులు కొత్త గురవయ్య, సీనియర్ నాయకులు భాష బోయిన భాస్కర్, సర్పంచులు పాలికి సురేష్, మందుల నాగయ్య, లిక్కీ గురవమ్మ వెంకటయ్య, ధరావత్ బాబ్జి, హాజీ, శరభయ్య తదితరులు నాయకులు సోమ పంగు శ్రీనివాస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్ సరిత

ఏటూరునాగారం, ఐటిడిఎ (ములుగు) జనవరి 25 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:



కోయగూడ గ్రామ పంచాయతీ లోని రాంనగర్ గ్రామం లో గోదావరి రోడ్డు వీధి 2వ వార్డ్ లో సర్పంచ్ పోరిక సరిత సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో వార్డ్ సభ్యులు గద్దె జయకృష్ణ, బొల్లె పెద్దన్న, నూకల సత్యనారాయణ, పోరిక శ్రీనివాస్, గ్రామ ప్రజలు ఉన్నారు.

## కోటి రూపాయల బిటి రోడ్డు ప్రారంభించిన షబ్బీర్ అలీ

కామారెడ్డి , జనవరి 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి పట్టణంలోని పలు వార్డులో కోటి రూపాయలతో నూతనంగా వేస్తున్న బి టీ రోడ్లను ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు, మాజీ కౌన్సిలర్లు, కాలనీ ప్రజలు, మహిళలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.ద

## ఉప్పల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షునిగా ఈగ అంజయ్య ఉపాధ్యక్షునిగా బోరంపేట జయకృష్ణ మంద చంద్రశేఖర్ ఎన్నికయ్యారు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 25 తెలంగాణ పత్రిక

ఉప్పల్ ముదిరాజ్ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉప్పల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షునిగా ఈగ అంజయ్య ముదిరాజ్ ఉపాధ్యక్షునిగా బోరంపేట జయకృష్ణ ముదిరాజ్ మంద శేఖర్ ముదిరాజ్ ప్రధాన కార్యదర్శిగా తలారి వినయ ముదిరాజ్ కోశాధికారిగా ఈగ శేఖర్ ముదిరాజ్ ఎన్నికయ్యారు సలహాదారులుగా బోరంపేట రమేష్ ముదిరాజ్ మహంకాళి నరసింహ ముదిరాజ్ ఈశ్వరయ్య ముదిరాజ్ ఎన్నికయ్యారు ఈ సందర్భంగా పలువురు నేతలు కొత్త కమిటీ నేతలకు సత్కరించారు ఈ కార్యక్రమంలో ఉప్పల్ ముదిరాజ్ సంఘం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## నాచారం మైనారిటీ గురుకుల పాఠశాలలో ఖాళీలు

-విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి కార్పొరేటర్ శాంతి శేఖర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 25 తెలంగాణ పత్రిక

నాచారం డివిజన్ పరిధిలోని తెలంగాణ మైనారిటీ గురుకుల ఉప్పల్ బాలికల పాఠశాలలో 5వ తరగతి నుండి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం వరకు అలాగే 6, 7, 8 తరగతుల బ్యాక్?లాగ్ ఖాళీలకు సంబంధించిన ప్రవేశాల నమోదు పోస్టర్?ను నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో మైనారిటీ సంఘం నాయకులు తల్లిదండ్రులు పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వము మైనారిటీ విద్యార్థినుల కోసం నాణ్యమైన విద్యతో పాటు మంచి భోజనం కూడా పూర్తిగా ఉచితంగా అందిస్తోందని తెలిపారుఈ సదావకాశాన్ని మైనారిటీ తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకొని తమ పిల్లల భవిష్యత్తును మరింత ఉజ్వలంగా తీర్చిదిద్దాలని కోరార పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థినుల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలతో పాటు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల ద్వారా మెరుగైన బోధన అందిస్తున్నామని పేర్కొన్నారు.

## జనగామ లో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం



కామారెడ్డి, జనవరి 24,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాబిబిపెట్ మండలం జనగామ గ్రామంలో జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మట్ట శ్రీనివాస్, ఉపసర్పంచ్ పాత స్వామి, నాయకులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఓటు హక్కు మన రాజ్యాంగం ఇచ్చిన గొప్ప ఆయుధం అని పేర్కొన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు కావాలని, ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ప్రతి పౌరుడు విధిగా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రాజబాబు, నరసింహాచారి, వంశీ, ఎమ్మార్వో జిపిఓ రవి, ఆకుల రాములు తదితరులు పాల్గొన్నారు.

## అడవిలో దొంగలు పడ్డారు

**-రాత్రికి రాత్రే భారీ టేకు చెట్టు నరికివేత**

**-గుంజేడు - భూపతిపేట అడవిలో ఘటన**



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 24. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలంలో స్మగ్లర్లు రెచ్చిపోయారు. గుంజేడు, భూపతిపేట మార్గ మధ్యలో, గూడూరు బిట్ పరిధిలో... రాత్రికి రాత్రే ఓ భారీ టేకు చెట్టును నరికేసి, అటవీ సంపదను దోచుకునే ప్రయత్నం చేశారు. అధికారుల నిఘా లేకపోవడంతో స్మగ్లర్లు యథేచ్ఛగా చెట్లను నరికేస్తున్నారని, ఇప్పటికైనా అటవీశాఖ అధికారులు అప్రమత్తమై, అటవీపై నిఘాను పెంచి, అటవి ప్రాంతాన్ని సంరక్షించాలని, లేకుంటే అడవి ప్రాంతమంతా అంతరించి పోతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ వార్షికోత్సవం

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 25. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలంలోని డాక్టర్ అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ మూడవ వార్షికోత్సవం సందర్భంగా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ ఏర్పాటు జరిగి 24వ, తేదీ నాటికి మూడు సంవత్సరాలు ముగిసి, నాలుగో సంవత్సరంలోకి అడుగు పెడుతున్న శుభ సందర్భాన శనివారం సాయంత్రం అనగా 24-1-2026న ఈ వార్షికోత్సవ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా అధ్యక్షుడు ముయ్యబోయిన వెంకన్న అధ్యక్షతన, వాకింగ్ గ్రౌండ్ వద్ద సమావేశం ఏర్పాటు చేశారు. అసోసియేషన్ కార్యవర్గంతో పాటు, అసోసియేషన్ సభ్యులు, పలువురు అసోసియేషన్ అభివృద్ధికి సంబంధించి చేపట్టాల్సిన భవిష్యత్ కార్యక్రమాల గురించి పలు సలహాలు సూచనలు చేశారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదంతో ఏర్పాటు చేసిన, వాకర్స్ అసోసియేషన్ సుమారు 60 మంది సభ్యులతో నిత్యం వాకింగ్ వ్యాయామాలు కొనసాగిస్తున్నది. నూతన కార్యవర్గం ఏర్పాటు జరిగిన రెండు మాసాల వ్యవధిలోనే అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ గూడూరు శాఖ, వాకర్స్ ఇంటర్నేషనల్ -303 లో సభ్యత్వం పొందడం పట్ల సమావేశంలో హర్షం వ్యక్తం చేశారు. అసోసియేషన్ స్థాపించిన నాటి నుండి గడిచిన మూడు సంవత్సరాలు పలు సామాజిక కార్యక్రమాలు చేపట్టడం జరగగా, భవిష్యత్తులో కూడా ప్రతి నెల ఏదో ఒక చిన్నపాటి సామాజిక కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించడమైనది. అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ అధికారికంగా రిజిస్ట్రేషన్ చేయించడానికి తాను సొంతంగా బాధ్యత తీసుకొని రిజిస్ట్రేషన్ చేయిస్తానని, వాకర్స్ సభ్యుల హర్షధ్వానాల మధ్య వాకర్స్ అధ్యక్షుడు మూయబోయిన వెంకన్న ప్రకటించారు. సమావేశానంతరం కేక్ కట్ చేసి, సభ్యులు అందరూ సంబరాలు జరుపుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు మచ్చిక మొగిలి తేనేటి విందును ఏర్పాటు చేశారు. ఒకరికొకరు కేక్ తినిపించుకొని పరస్పరం శు భకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ముక్తవరం సత్యనారాయణ, ఉపాధ్యక్షులు మండల వెంకటేశ్వర్లు, ఊకే లక్ష్మయ్య, సహ కార్యదర్శి నునావత్ వీరన్న, ప్రచార కార్యదర్శి వాంకుడోతు గోపీనాథ్, క్రీడా కార్యదర్శి పెనుక ప్రభాకర్, కోశాధికారి బత్తుల శ్రీనివాస్, సలహాదారులు కన్న వెంకటేశ్వర్లు, సంగెపు స్వామి, అయిలబోయిన వీరయ్య, బుర్రి కొమురయ్య, బట్టు సారయ్య, గజ్జి మల్లయ్య, బెజ్జం రమేష్, మడిపెద్ది భాస్కర్, అసోసియేషన్ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

## మహిళ సంఘాల సభ్యులు వ్యాపారవేత్తలుగా ఎదగాలి.... జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**-కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం... శాసనసభ్యులు సంజీవరెడ్డి**

**-నారాయణఖేడ్ రైతు వేదికలో మహిళా సంఘాల ఉత్పత్తులు, విక్రయాల మేళా ప్రారంభం**

సంగారెడ్డిజనవరి 25 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి





మహిళా సంఘాల సభ్యులు వ్యాపార వేత్తలుగా ఎదిగి సమాజంలో ఉన్నతంగా రాణించాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు, స్వయం ఉపాధికి బాట వేస్తూ మహిళా సంఘాల జాతర పేరిట నారాయణఖేడ్ డివిజన్ స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారుచేసిన ఉత్పత్తుల ప్రదర్శన మరియు విక్రయ మేళాను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, నారాయణఖేడ్ శాసనసభ్యులు సంజీవరెడ్డి తో కలిసి ఆదివారం నారాయణఖేడ్ రైతు వేదికలో ప్రారంభించారు. ఈ మేళా ఈరోజు, రేపు రెండురోజులపాటునిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎమ్మెల్యే మహిళా సంఘాల సభ్యులు ఏర్పాటు చేసిన ఉత్పత్తుల విక్రయ కేంద్రాలను పరిశీలించారు. ఆయా ఉత్పత్తుల తయారీ విధానం, మార్కెటింగ్ వివరాలను మహిళలతో నేరుగా మాట్లాడి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,మహిళా సంఘాల ఆర్థిక ప్రగతిని ప్రజలకు చేరువ చేయాలనే లక్ష్యంతో ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారుచేసిన నాణ్యమైన ఉత్పత్తులను ఒకే వేదికపై ప్రదర్శించి విక్రయించేలా ఈ మేళాను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా రుణాలు పొంది మహిళలు ఏ విధంగా స్వంత వ్యాపారాలు ప్రారంభించి స్థిర ఆదాయం సాధిస్తున్నారో ప్రజలకు తెలియజేయడమే ఈ మేళా ఉద్దేశమన్నారు. నారాయణఖేడ్ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల మహిళా సంఘాల ఉత్పత్తులు ఇక్కడ ప్రదర్శించారని, ఇతర మహిళలకు స్ఫూర్తి దాయకంగా ఉండేలా సేర్ఫ్, మెప్మా సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నాణ్యమైన ఉత్పత్తులను చూసి పెద్ద మొత్తంలో ఆర్డర్లు ఇచ్చి కొనుగోలు చేయడం ద్వారా మహిళలకు చేయూత నివ్వాలని ఆమె ప్రజలను కోరారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు సంజీవరెడ్డి మాట్లాడుతూ, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. వడ్డీ లేని రుణాలు, బ్యాంకు లింకేజీ ద్వారా మహిళా సంఘాలకు ఆర్థిక సహాయం అందించి వారిని వివిధ వ్యాపారాల్లో రాణించేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. మహిళలు ఆర్గానిక్ పండ్లు, కూరగాయలు సాగు చేయడం, బోటిక్ నిర్వహణ, ఆహార ఉత్పత్తుల తయారీలో మంచి నైపుణ్యం ప్రదర్శిస్తున్నారని ప్రశంసించారు. అయితే మార్కెటింగ్, ప్యాకింగ్, లేబెలింగ్?పై మరింత దృష్టి సారించి బల్క్ మార్కెటింగ్ చేపడితే వారి ఆదాయం మరింత పెరుగుతుందని, అందుకు అధికారులు చొరవ తీసుకోవాలని సూచించారు. రుణాలు పొందిన మహిళా సంఘాల సభ్యులు ఇతర అవసరాలకు వినియోగించకుండా స్వంత వ్యాపారాలు ప్రారంభించి స్థిర ఆదాయం పొందే దిశగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, డీఆర్?డీఓ అడిషనల్ పీడీ సూర్యారావు, తహసిల్దార్,ఏ పి ఎం లు, డిపిఎంలు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ రైతులను మోసం చేసిన మొక్క జొన్న కొనుగోలు నిర్వాహకుడిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

**-కొత్తగూడ మండలం తుడుం దెబ్బ అధ్యక్షుడు పూణెం సందీప్ డిమాండ్**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 24. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, ఉమ్మడి కొత్తగూడ మండలం పోగుళ్ల పల్లి లోని, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గంగారం మండలంలో ఉన్న రైతులకు ఇబ్బందిగా ఉండడంతో, మండల కేంద్రంలో ఉన్న రైతుల కోసం, మర్రి గూడెం లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సెంటర్ ని ఏర్పాటు చేశారు. ఇటీవల ప్రభుత్వం మర్రిగూడెంలో మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో, పెద్ద ఎల్లపురం గ్రామానికి చెందిన గుండాగాని శ్రీను మొక్కలు కొనుగోలు చేసే బాధ్యతలు తీసుకున్నారు. దళారుల చేతిలో మోసపోకుండా, రైతులు ప్రభుత్వం ప్రకటించే మద్దతు ధర తో రైతులకు న్యాయం జరుగుతుందని భావించిన, గంగారం మండలంలో ఉన్న ఆదివాసీ రైతులు కొనుగోలు కేంద్రంలోనికి భారీగా మొక్కలు తరలించారు. గంగారశీ మండలం మర్రి గూడెంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని, సాంకేతిక లోపంతో పెద్ద ఎల్లపురం గ్రామానికి చెందిన గుండగాని శ్రీను, తన గ్రామానికి కొనుగోలు కేంద్రాన్ని తరించారు. కొనుగోలు కేంద్రం లో మొక్కలు పోసిన ఆదివాసీ రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని, మొక్కల కాంటా తూకం లో, రైతుల వివరాలు ఆన్లైన్ చేసే విషయంలో గోల్ మాల్ చేసి రైతులను మోసం చేసి, తన పేరు మీద మొక్కలు మొత్తం పంపించుకొని, మోసానికి పాల్పడిన సదరు మొక్క జొన్న కొనుగోలు నిర్వాహకుడిపై, ఎస్సి, ఎస్టి అట్రాసిటీ, క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్య తీసుకొని శిక్షించాలి. కొనుగోలు నిర్వాహకుడి చేతిలో మోసపోయిన ఆదివాసీ రైతులకు న్యాయం చేయాలనీ ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ కొత్తగూడ మండల అధ్యక్షుడు పూనేం సందీప్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతానికి వలస వచ్చిన గిరిజనేతరులు, ఏజెన్సీ ప్రాంత హక్కులు చట్టాలకు విఘాతం కలిగించడమే కాకుండా, కొందరు గిరిజనేతరులు వ్యాపారాలు నిర్వహిస్తూ... ఆదివాసీలను అడ్డంగా దోచుకుంటున్నారు. దళారులను నమ్మి మోస పోకూడదని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో మొక్కలు పోస్తే, ఇక్కడ కూడా మోసం చేస్తే ఇక ఆదివాసీలకు రక్షణ ఎలా? అని, అసలు ఏజెన్సీ ప్రాంతంలో అధికారుల పర్యవేక్షణ ఉన్నట్టా? లేనట్టా?? అని ప్రశ్నించారు. ఏజెన్సీ ఏరియా లో విధులు నిర్వహించే అధికారులు తూతూ.. మంత్రముగా వ్యవహరించడం వల్లే! వ్యాపారులు మోసలకు పాల్పడుతున్నారని అన్నారు. ప్రభుత్వ యంత్రాంగం ఏజెన్సీ ఏరియా లో



విఫలం అవుతుందని ఘాటుగా విమర్శించారు. ప్రభుత్వం భవిష్యత్తులో నిర్వహించె సంక్షేమ కార్యక్రమాల నిర్వహణలో గిరిజనేతరులకు కాకుండా, ఆదివాసీ నిరుద్యోగ యువకులకు అవకాశం కల్పించాలని అన్నారు. ఏజెన్సీ ఏరియాలో ఇటువంటి మోసాలు మళ్ళీ మళ్ళీ పునరావృతం కాకుండా? ఆదివాసీలు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు గట్టి చర్యలు తీసుకోవాలి. లేని యెడల ఉమ్మడి కొత్తగూడ మండలంలో ఉన్న ఆదివాసీల ఆగ్రహానికిలోనై తిరుగుబాటు చేయక తప్పదని, ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ కొత్తగూడ మండల అధ్యక్షుడు పూణెం సందీప్ హెచ్చరించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను ప్రజలు గమనిస్తున్నారు

**-మాజీ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి**

సదాశివపేట, జనవరి 25 (తెలంగాణ పత్రిక)

కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కుట్రలు, మాయమాటలను ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని సదాశివపేట మున్సిపల్ ఇంచార్జి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి అన్నారు. సదాశివపేట పట్టణంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆదేశాల మేరకు మున్సిపల్ ఎన్నికల తొలి విడతగా బీఆర్?ఎస్ పార్టీ బలపరిచిన 11 మంది కౌన్సిలర్ అభ్యర్థులను ప్రకటించామని తెలిపారు. మిగిలిన అభ్యర్థుల జాబితాను రేపు లేదా ఎల్లుండి ప్రకటిస్తామని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి కాంగ్రెస్ నాయకులు పట్టణంలోకి వస్తే ప్రజలే వారిని నిలదీయడానికి సిద్ధంగా ఉన్నారని బిక్షపతి పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. గడపగడపకు బాకీ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో నమ్మకం పూర్తిగా కోల్పోయిందని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు చీల మల్లన్న, ప్రధాన కార్యదర్శి పిల్లిగుండ్ల వీరేశం, బీఆర్ఎస్ నాయకులు చింత సాయినాథ్, బీసీ సెల్ అధ్యక్షుడు సున్నం కిరణ్, యువత అధ్యక్షుడు నాని,



శాంత్ కుమార్, పెద్ద గౌడ్, ముంగిటి రాజేందర్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు అంజయ్య, మక్సూద్ హుస్సేన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అక్బర్ హుస్సేన్, టీఆర్?ఎస్ ముఖ్య నాయకుడు ఆత్మకూరు నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఓటు హక్కు పై ప్రతిజ్ఞ

ముధోల్:25జనవరి (తెలంగాణ పత్రిక)

మండలంలోని అష్ట, విట్టోలి తాండ గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద ఓటు హక్కు పై సర్పంచ్ లు,గ్రామస్తులు, జీపీవో లు ప్రతిజ్ఞ ను చేయించారు. ఈ సందర్భంగా క్రమ ప్రజలు ఓటు హక్కు బాధ్యత దాని యొక్క ప్రాధాన్యతపై వివరించారు ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో కీలకమని ప్రజాస్వామ్యానికి బలోపేతం చేయడానికి ఓటు కీలక ఆధారమని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి సుపరిపాలన కోసం ఓటరు అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అష్ట, విట్టోలి తాండ సర్పంచ్ లో రావుల లావణ్య - శ్రీనివాస్, రాథోడ్ జయశ్రీ కాంతారావు, జిపివో లు లక్ష్మి , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# సమ్మక్క-సారలమ్మ మహా జాతర కోసం కేంద్ర ప్రభుత్వం తాజాగా 3 కోట్ల 70 లక్షల నిధులను విడుదల

**-ప్రధాని నరేంద్ర మోదీ కి నర్సంపేట నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు.**
**-ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన**
**- బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**

నర్సంపేట జనవరి 25 తెలంగాణ పత్రిక

భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్ ఆధ్వర్యంలో వరంగల్ రోడ్ సర్కిల్ లో భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిజెపి శ్రేణులు ఈ సందర్భంగా వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి . మాట్లాడుతూ... కేంద్ర పర్యాటక గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖలు సంయుక్తంగా రూ. 3.70 కోట్లను 2026 జనవరి 23న విడుదల చేశాయి.కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్ చొరవతో ఈ నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులను జాతరలో భక్తులకు అవసరమైన కనీస వసతులు, తాత్కాలిక ఏర్పాట్లు పారిశుధ్య పనుల కోసం వినియోగించనున్నారు. కేంద్ర పర్యాటక శాఖ ఇప్పటికే 'గిరిజన సర్క్యూట్' పథకం కింద మేడారం దాని పరిసర ప్రాంతాల (ములుగు, లక్నవరం, బొగత జలపాతం మొదలైనవి) అభివృద్ధికి సుమారు రూ. 80 కోట్లు వెచ్చించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో..కాంటెస్ట్




అభ్యర్థి కంభంపాటి పుల్లారావు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు, సీనియర్ నాయకులు కూనమల్ల పృద్వీరాజ్, కుంభం కోమల్ రెడ్డి, బాల్నే జగన్, పంజాల శ్రీరామ్, జూలూరి మనీష్ గౌడ్,దుగ్యాల సమ్మయ్య,మాజీ కౌన్సిలర్ వీరన్న, మల్యాల సాంబమూర్తి,వఇ ఎంపీటీసీ భాషబోయిన రాజు,యువమోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్,పట్టణ ప్రధాన కార్యదర్శి సూత్రపు సరిత, తాళ్ల పెల్లి రాము, మహిళా మోర్చా నాయకురాలు మార్గ సంధ్యారాణి, ప్రత్యక్ష సింగ్, ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్, కందగట్ల నాగరాజు, వరంగంటి రాజ్ కుమార్, బట్టు మదన్,ముత్యాల శ్రీనివాస్,మాస్ శివ, బానోతు రాజేందర్, దొంతరబోయిన రమేష్, చిలువేర్ అన్వేష్, సామల ప్రవీణ్ కుమార్, మాటేటి నాగరాజు, బూరుగు సాయిరాజ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్చాలలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి "రథోత్సవం"

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) జనవరి 25





కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు గత రెండు రోజులుగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు సందర్భంగా ఉదయం స్వామి వారి రథోత్సవం ఊరేగింపు నిర్వహించారు,లక్ష్మీ చెన్నకేశవ స్వామి రథోత్సవం అత్యంత వైభవంగా జరిగే ప్రధాన వార్షిక ఉత్సవం. పవిత్రమైన రథంపై స్వామివారిని ఊరేగిస్తూ,వందలాది మంది భక్తుల జయజయధ్వానాల మధ్య, ప్రత్యేక పూజలతో ఈ రథోత్సవం కన్నులపండువగా, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రధాన వీధుల గుండా భారీ ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో మార్చాల శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై వ్యాస రచన పోటీలు

**కోటగిరి ఎస్సై సునీల్ ఆధ్వర్యంలో...**

కోటగిరి తెలంగాణ పత్రిక జనవరి 25.




కోటగిరి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అరేవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలను కోటగిరి ఎస్సై సునీల్ నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.... వాహనం నడిపేటప్పుడు ఎలిమెంట్ ధరించాలని సూచించారు వాహనం నడిపేటప్పుడు సెల్ ఫోన్ మాట్లాడ వద్దన్నారు ఫోర్ వీలర్ వాహనాలను నడిపేటప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలన్నారు మద్యం సేవించి వాహనం నడపరాదన్నారు. ప్రయాణం చేసేటప్పుడు సజీవంగా ఇంటికి చేరుకొండి అని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు పాఠశాల ఉపాధ్యాయ బృందం పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోర్కాల్ లో సమ్మక్క- సారలమ్మ జాతర పోస్టర్ ను ఆవిష్కరించిన కర్ర హరిన్ రెడ్డి

వీణవంక ప్రతినిధి, జనవరి 25 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం కోర్కల్ గ్రామంలో జనవరి 28, 29, 30,31 తేదీలలో అంగరంగ వైభవంగా జరగనున్న సమ్మక్క- సారలమ్మ జాతర ఉత్సవాల పోస్టర్ ను కమిటీ చైర్మన్ కర్ర హరిన్ రెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే, జానపద, గిరిజన, ఆధ్యాత్మిక జన జాతర, వన జాతర ఉత్సవ ఏర్పాట్లను శరవేగంగా పూర్తి చేస్తున్నామని, సమ్మక్క-సారలమ్మ ల ప్రాంగణాలు కోర్కల్ మానేరు తీరాన కనువిందు చేస్తూ, శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం ఒకవైపు, మరోవైపు బంగారు పోచమ్మ దేవస్థానం మరోవైపు కోర్కల్ గ్రామానికి కొంగు బంగారం అని, భక్తులకు కావలసిన విద్యుత్, వైద్య సదుపాయం, త్రాగునీరు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, జాతర నిర్వహణ చుట్టుపక్కల గ్రామాలైన మల్లారెడ్డిపల్లి, దేశాయిపల్లి, నరసింహులపల్లి, కిష్టంపేట, కొత్తపల్లి, శ్రీరాముల పేట గ్రామంలోని భక్తులు కలిపి కమిటీ ఏర్పాటు చేసి, జాతర నిర్వహణలో ఇలాంటి లోట్లు పాటు లేకుండా సజావుగా జరిగేందుకు పకడ్బందీగా, ముందస్తు ప్రణాళికతో జాతర ఏర్పాట్లు



జరుగుతున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో జాతర చైర్మన్ కర్ర హరిన్ రెడ్డి తో పాటు, గ్రామ సర్పంచ్, చుట్టుపక్క గ్రామాల సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బొల్లం దిష్టిబొమ్మ దగ్ధం గుడిబండలో కాంగ్రెస్ శ్రేణుల నిరసన

**-హద్దు మీరితే సహించం, ఖబర్దార్ బొల్లం**
**-కాంగ్రెస్ నాయకులు తూమాటి నాగిరెడ్డి**

కోదాడ : జనవరి 25(తెలంగాణ పత్రిక)

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలపై మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా గుడిబండలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన చేపట్టారు. సీనియర్ నాయకులు తూమాటి నాగిరెడ్డి నేతృత్వంలో కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి కోదాడ మేళ్లచెరువు రహదారిపై బొల్లం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ రాజకీయాల్లో వ్యక్తిగత దూషణలు సరికాదని, సభ్య సమాజం తలదించుకునేలా బొల్లం మాట్లాడటం విచారకరమన్నారు. తక్షణమే ఆయన బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని కాంగ్రెస్ శ్రేణులు హెచ్చరించారు.నియోజకవర్గ అభివృద్ధిపై చర్చించే దమ్ము లేకనే బొల్లం ఇటువంటి నీచమైన రాజకీయాలకు తెరలేపారని విమర్శించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యక్తిత్వాన్ని విమర్శించే స్థాయి బొల్లంకు లేదని ఎద్దేవా చేశారు. మరలా ఇటువంటివి పునరావృతం అయితే ఖబర్దార్ అంటూ గట్టిగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు



కూరుకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి,కుక్కడపు నాగరాజు గౌడ్, పులి వెంకటేశ్వర్లు, వాచేపల్లి వెంకటేశ్వర రెడ్డి, నరోత్తం రెడ్డి, నర్సిరెడ్డి, సిద్దయ్య, రాములు, వీరారెడ్డి, అఖిల్, పవన్, కుమార్ హేమంత్ అసన్ హాలీ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ డి ఎస్ పి అంత్యక్రియలకు హాజరైన మాజీ జడ్పీటీసీ

కామారెడ్డి ,జనవరి 25, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాదోమకొండ మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ డి ఎస్ పి గొల్ల లక్ష్మీనారాయణ శనివారం హైదరాబాద్ లో అయన అనారోగ్యం తొందరగా మృతి చెందారు. ఆదివారం ఆయన స్వగ్రామమైన దోమకొండ కు పార్థివ దేహాన్ని కుటుంబ సభ్యులు తీసుకొని వచ్చారు. ఆయన పార్థివా దేహానికి మాజీ జడ్పీటీసీ తీగల తిర్మాల్ గౌడ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన కుమారుడు ఆర్ టి వో యశ్వంత్ కుమార్ ను పరామర్శించారు. స్థానిక నాయకులు పెరిక సంఘం అధ్యక్షులు మరి శేఖర్, నల్లపు శ్రీనివాస్, పోచయ్య, శేఖర్, నర్సిములు నాగరాజు, తదితరులు వున్నారు.



## ఓటు హక్కుపై అవగాహన కలిగి ఉండాలి



ముధోల్:25జనవరి (తెలంగాణ పత్రిక)

ఓటు హక్కు పై ప్రతి ఒక్కరికీ అవ గాహన కలిగి ఉండాలని జిపివో అశోక్ అన్నారు. ఆదివారం మండలంలోని బోరిగాం గ్రామంలో సర్పంచ్ కల్లెడ కిష్టయ్య , రెవెన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా ఓటు హక్కు గురించి గ్రామస్తులకు తెలియజేశారు. దీంతో పలువురు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకమైందని పేర్కొన్నారు. ఓటు విలువ తెలుసుకొని ఉండాలని అన్నారు.ఓటు హక్కు ప్రాధాన్యత, 18ఏళ్ళు నిండిన యువతి , యువకులు ఓటర్లుగా నమోదు చేసుకోవాలన్నారు. ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవడం ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది దేవేంద్ర, వందన, గ్రామస్తులు ఆశన్న,పోశెట్టి, శంకర్, దిలీప్ పాల్గొన్నారు

## ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ సిలిండర్ల పంపిణీ



ముధోల్:25జనవరి (తెలంగాణ పత్రిక)

మండలంలోని అష్ట గ్రామంలో రెండో విడత ఉజ్వల యోజన కింద మంజూరైన 14 మంది లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్లను మాజీ ఎంపీటీసీ సతీష్ రెడ్డి, బీజేపీ యువ నాయకు లు ఆకుల కిషన్ లు ఆదివారం అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిరుపేదల కోసం ఉచితంగా ఉజ్వల యోజన కింద సిలిండర్లను పంపిణీ చేస్తుందన్నారు. మహిళల భద్రత కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి నట్లు పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియో గం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్ర మంలో సుభాష్ రెడ్డి, గంగాధర్ వార్డ్ సభ్యులు సాయికిరణ్, సంతోష్,సాజి త్,మనోహర్, అర్జున్, గంగాధర్, సురేష్,కిలాజి,రాజు, ముత్యం,లింగా రెడ్డి,నవీన్, శ్రీధర్ రెడ్డి,బిజెపి కార్యక ర్తలు, నాయకులు పాల్గొన్నారు

## పేదల సంక్షేమానికి కృషి

**- ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్**

ముధోల్:25జనవరి (తెలంగాణ పత్రిక)



పేదల సంక్షేమానికి నిరంతరంగా కృషి చేస్తానని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ చెప్పారు. ఆదివారం బైంసా పట్టణంలోని పార్టీ కార్యాలయంలో సీఎం సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు. దీంతో మండలంలోని బోరిగాం గ్రామానికి చెందిన పూదరి మేఘన, దండే నర్సవ్వ, కుంట రాజేశ్వర్,కన్నాల శ్రావణి,గంగాధర్ లకు చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదల ఆరోగ్యానికి అండగా ఉంటానని తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తులు చేసుకున్న వారికి చెక్కులను మంజూరు చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బోరిగాం సర్పంచ్ కల్లెడ కిష్టయ్య, మాజీ ఎంపీటీసీ పట్టెపురం సతీష్ రెడ్డి, నాయకులు పూదరి దేవన్న, ఎర్రం సాయి, సంజు, సాయికిరణ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## చల్లంగ చూడు ...పోచమ్మ తల్లి

**-గ్రామాల్లో చలి బోనాల సందడి**

ముధోల్:25జనవరి (తెలంగాణ పత్రిక)



చల్లంగ చూడు ...పోచమ్మ తల్లి అంటూ ఆదివారం మండల కేంద్రమైన ముధోల్ తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో మహిళలు ఆలయాల వద్ద ప్రత్యేక పూజలను చేశారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని దగ్గులవ్వ, పోచమ్మ, మహాలక్ష్మి, ఊరదేవత, బద్ది పోచమ్మ ఆలయాల్లో పసుపు కుంకుమ లతో నైవేద్యాలను సమర్పించి మొక్కులను చెల్లించుకున్నారు. ఉదయం రాత్రి పూట వండిన భోజనాలను నైవేద్యంగా సమర్పించారు. సాయంత్రం వేడి భోజనాలను నైవేద్యంగా అమ్మవార్లకు పెట్టారు. దీంతో గ్రామంలో ఆలయాల వద్ద పండుగ వాతావరణం నెలకొంది.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక

## పట్టణాల్లో ఓటింగ్ శాతం పెంచాలి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

సంగారెడ్డి జనవరి 25 తెలంగాణ పత్రిక న్యూస్



సంగారెడ్డి జిల్లాలోని అర్బన్ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం తక్కువగా ఉండడం పై కలెక్టర్ ప్రవీణ అందువలన వ్యక్తం చేశారు. కలెక్టరేట్లోని, పట్టణాల్లో ఓటింగ్ 50 నుంచి 60 శాతానికి పరిమితం అవుతుందని, దీనిని పెంచేందుకు బి ఎల్ వో లు ప్రత్యేకత తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకున్నప్పుడే మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం సాధ్యమవుతుందని ఆమె పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల కారణంగా పట్టణాల్లో ఓటింగ్ శాతం తక్కువ నమోదు కావడం చూసి ఆమె మాట్లాడారు. ఈసారి మున్సిపల్ ప్రాంతాలు గాక అర్బన్ ప్రాంతంలో కూడా ఓటింగ్ శాతం తక్కువ ఉండడం పై ఆందోళన వ్యక్తం చేశారు ఇలా తప్పుడు అందరూ కలిసికట్టుగా ఉండి ఓటింగ్ శాతాన్ని పెంచే విధంగా ఉండాలని ఆమె సూచించారు. ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆమె మాట్లాడుతూ ప్రభుత్వాన్ని ఎన్నుకోవడంలో ఓటర్లే ముఖ్య కీలకమని తెలిపారు ఇలాంటి అప్పుడు ప్రతి ఒక్కరు సహకరించి ఓటర్ శాతం పెంచాలని తెలియజేశారు.

## కోటగిరిలో జాతీయ ఓటర్ల దినోత్సవం

కోటగిరి తెలంగాణ పత్రిక జనవరి 25.



కోటగిరి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు తహసిల్దార్ రెవిన్యూ సిబ్బందితోపాటు బిఎల్వోలు ప్రజాప్రతినిధులు యువకులు భారీ ర్యాలీగా వెళ్లి ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఓటర్ల దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం ఈ సందర్భంగా తహసిల్దార్ గంగాధర్ మాట్లాడుతూ..... 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటర్ నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటు అనేది హక్కు మాత్రమే కాదు మన దేశ పట్ల ఉన్నత బాధ్యత అని పేర్కొన్నారు. "నా బారత్, నా ఓటు" భారత ప్రజాస్వామ్యం హృదయంలో ప్రతి పౌరుడు ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గంగాధర్ ఎస్సై సునీల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రథసప్తమి సందర్భంగా అన్నదాన కార్యక్రమం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 25, తెలంగాణ పత్రిక



మానసా దేవి టెంపుల్ లో రథసప్తమి సందర్భంగా అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.ఈ అన్నదాన కార్యక్రమానికి ఆవుల లక్ష్మారెడ్డి మరియు సహాయక కర్తలు తిమ్మాపురం రాజు, ఆవుల నాగరాజు, పెంతల బాల్రెడ్డి, కొనుకటి తిరుపతి, కూస నాగరాజు, ఆవుల కిషన్ కృషి చేశారు. వారి కృషితో కార్యక్రమం విజయవంతంగా జరిగింది.ద

## కామారెడ్డి జిల్లా కేంద్రంలో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం



కామారెడ్డి ,జనవరి 25 ,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆదివారం నాడు8వ వార్డు , హౌసింగ్ బోర్డ్ కాలనీలో జనసేన పార్టీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవం చేశారుఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కి చెందిన కామారెడ్డి బిచ్కుంద బాన్సువాడ ఎల్లారెడ్డి మున్సిపాలిటీలకు సంబంధించిన జనసైనికులు హాజరయ్యారు. 8వ వార్డు జనసేన పార్టీ అభ్యర్థి నర్సాగౌడ్ జనసేన పార్టీ నాయకులు నక్క మల్లేశం . దినేష్ జీవన్ నాయక్ శ్రీకాంత్ తోకలిసి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నర్సా గౌడ్ విలేకరులతో మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని పలు వార్డుల్లో జనసేన పార్టీ ఎన్నికల్లో పోటీలో పోటీ చేస్తుందని జనసేన కార్యకర్తలు అభిమానులు సహకారంతో పోటీ చేస్తున్న వార్డుల్లో గెలుపు దిశగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు నక్క మల్లేశం జాజారీ దినేష్, మల్లేశం, జీవన్ నాయక్, శ్రీకాంత్, కోలా శరత్, లింగంపేట్ మల్లికార్జున్, బిచ్కుంద పవన్ కళ్యాణ్, సుభాష్, రాజ్ కుమార్ పలువురు పాల్గొన్నారు.

# ఉత్తమ్ పద్మావతీ రెడ్డి గార్లకు వెంటనే క్షమాపణలు చెప్పాలి

-వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్.

``CMRF చెక్కుల స్కామ్ కు ఆజ్యం పోసిందే మాజీ ఎమ్మెల్యే బొల్లం : మండల పార్టీ అధ్యక్షుడు భూతుకూరి వెంకటరెడ్డి.

-మున్సిపల్ ఎన్నికలను అడ్డం పెట్టుకొని దళితులపై ఎనలేని ప్రేమాబిమానాలు.

-నడిగూడెంలో మాజీ ఎమ్మెల్యే బొల్లం దిష్టి బొమ్మ దగ్ధం.

నడిగూడెం జనవరి 25 (తెలంగాణ పత్రిక)



రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ల పైన కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేసిన అనుచిత వ్యాఖ్యలు ఉప సంహారించుకోని ఉత్తమ్ దంపతులకు వెంటనే బహిరంగ క్షమాపణలు చెప్పాలని కోదాడ వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భూత్కూరి వెంకటరెడ్డి లు డిమాండ్ చేశారు.ఆదివారం నడిగూడెం మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ ఐదేళ్లు ఎమ్మెల్యేగా ఉండి అభివృద్ధి చేయకుండా ఎక్కడపడితే అక్కడ మట్టి దందా, లిక్కర్ దందాలు చేసుకుంటూ కోదాడ ప్రజలను భయ బ్రాంతులకు గురి చేశారన్నారు. ప్రతిపక్ష నాయకుల పైన అక్రమ కేసులు పెట్టించిన ఘనత బొల్లం మల్లయ్య యాదవ్ కే దక్కిందన్నారు. సొంత గ్రామం కరివిరాల మహిళా సర్పంచి పైన అక్రమ కేసులు పెట్టించిన చరిత్ర హీనుడు బొల్లం మల్లయ్య అని అన్నారు.కళ్యాణ లక్ష్మి, సిఎంఆర్ఎఫ్,షాది ముబారక్ చెక్కుల అవినీతికి మూలం మల్లయ్య అని అన్నారు.మల్లయ్య ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు గ్రామాలలో కోదాడ పట్టణాలలో బిఆర్ఎస్ నాయకులు పీఏ గత షాడో ఎమ్మెల్యేతో దందాలు చేయించిన చరిత్ర బొల్లం మల్లయ్యదేనన్నారు. రెండు నియోజకవర్గాలను కాపాడుకుంటూ ఎక్కడ రూపాయి అవినీతి లేకుండా నీతిగా నిజాయితీగా పాలన కొనసాగిస్తు అభివృద్ధి చేస్తున్న మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి పైన వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు దున్న శ్రీనివాస్, వేల్పుల సోమయ్య, దాట్ల నాగేశ్వరరావు, బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు కాసాని శివలింగం, మండల మహిళా అధ్యక్షురాలు ముదిరెడ్డి నలినీ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీను, మాజీ వైస్ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుండు మహేందర్, కరివిరాల మాజీ సర్పంచ్ నీలిమా గాంధీ, పగడాల ప్రభాకర్, నాయకులు దేవబత్తిని రమేష్ ప్రసాద్, మొక్క బిక్షపతి, శెట్టి సతీష్, విజయవర్ధన్ రెడ్డి, వినయవర్ధన్ బాబు,కాసాని వెంకన్న, కంభంపాటి చైతన్య, వెంకటనారాయణ, శ్రీకాంత్,రియాజ్, లింగయ్య, ఉపేందర్, వీరబాబు, రవి, వీరబాబు,పల్లపు శ్రీను వెంకటేశ్వర్లు,మౌలానా, విజయ్,దినేష్, ఎలక, రామిరెడ్డి, కాసాని పుల్లయ్య వేణు, వీరబాబు, నాగరాజు మధు, కే శ్రీను,గ్రామ శాఖ అధ్యక్షులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు చెంతకే 'భూధార్'.. సర్వే వ్యవస్థలో విప్లవం

-క్షేత్రస్థాయిలోకి లైసెన్స్?డ్? సర్వేయర్లు

-పాత పద్ధతులకు స్వస్తి..

-ఆధునిక 'రోవర్స్'తో కొలతలు

-తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

తెలంగాణ పత్రిక జనవరి 25 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో





భూములకు సంబంధించి ప్రతి అంగుళాన్ని డిజిటలైజ్ చేసి, యజమానులకు శాశ్వత యాజమాన్య భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. గత ప్రభుత్వం 'ధరణి' ద్వారా సృష్టించిన చిక్కుముడులను విప్పుతూ.. రైతులకు చుట్టంలా ఉండేలా 'భూభారతి' చట్టాన్ని అమలులోకి తెచ్చామని ఆయన వెల్లడించారు. ఆదివారం ఖమ్మం కలెక్టరేట్? (ఐడీఓసీ)లో శిక్షణ పూర్తి చేసుకున్న లైసెన్స్?డ్? సర్వేయర్లకు ఆయన ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.అందుబాటులోకి అత్యాధునిక సాంకేతికత ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "గతంలోని టేపులు, గొలుసుల పద్ధతులకు స్వస్తి పలికి, సెంటీమీటర్ల తేడాతో ఖచ్చితత్వం వచ్చేలా 'రోవర్స్' సాంకేతికతను వాడుతున్నాం. ఇప్పటికే 600 రోవర్లను కొనుగోలు చేసి జిల్లాలకు పంపిణీ చేస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా శిక్షణ పొందిన 5,500 మంది లైసెన్స్?డ్? సర్వేయర్లను మండలాల వారీగా భూ విస్తీర్ణం ప్రాతిపదికన కేటాయించాం" అని వివరించారు. ఖమ్మం జిల్లాలో రెండో విడతలో అర్హత సాధించిన 47 మందికి నియామక పత్రాలు అందజేశామని, వీరంతా పారదర్శకతతో పనిచేయాలని సూచించారు.ధరణి అక్రమాలపై ఉక్కుపాదం ధరణిలో జరిగిన లోపాలపై ఇప్పటికే సిరిసిల్ల, సిద్ధిపేట జిల్లాల్లో ఫోరెన్సిక్ ఆడిట్ పూర్తి చేశామని, ఆ నివేదికలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని మంత్రి తెలిపారు. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా మిగిలిన 31 జిల్లాల్లోనూ ఆడిట్ నిర్వహిస్తామన్నారు. రిజిస్ట్రేషన్ల విషయంలో ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శల్లో వాస్తవం లేదని, ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. అగ్నిప్రమాద బాధితులకు ఆర్థికబ సాయం హైదరాబాద్? నాంపల్లి అగ్నిప్రమాద ఘటనపై మంత్రి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విదేశీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి బాధితులకు అండగా ఉండాలని ఆదేశించారన్నారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేస్తుందని భరోసా ఇచ్చారు.?ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మహమ్మద్ అబ్దుల్ గఫార్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



కరీంనగర్ టౌన్,జనవరి25(తెలంగాణ పత్రిక)

కరీంనగర్ పట్టణ కేంద్రంలో 43వ డివిజన్ గోదాం గడ్డ, మహమ్మద్ అబ్దుల్ గఫార్ ఆధ్వర్యంలో 43వ డివిజన్లో ఉచిత వైద్య శిబిరం ను నిర్వహించారు.మెగా క్యాంప్,ఆరోగ్య హాస్పిటల్ వారి సౌజన్యంతో డివిజన్ ప్రజలకు ఫ్రీ మెడికల్ హెల్త్ క్యాంప్ ను నిర్వహించారు ఈ కార్యక్రమంలో దాదాపు డివిజన్ ప్రజలు 500 మంది ఫ్రీ మెడికల్ క్యాంపు వచ్చి వైద్యచికిత్సలు చేయించుకున్నారు అనుభవం గల డాక్టర్ సయ్యద్ జాహిద్ డాక్టర్ జవేరియా డాక్టర్ ఆర్ లక్ష్మి డాక్టర్ దివ్య డాక్టర్ సందీప్ డాక్టర్ జాహీద్ డాక్టర్ అఖిల,వచ్చిన పేషెంట్లకు అన్ని రకాల వైద్య చికిత్సలు చేశారు మందులు ఫ్రీగా అందజేశారు. 43వ డివిజన్లో మొహమ్మద్ అబ్దుల్ గఫార్ నిర్వహించిన ఫ్రీ మెడికల్ క్యాంప్ కు భారీ సంఖ్యలో డివిజన్ ప్రజలు హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,సిటీ కాంగ్రెస్ ప్రెసిడెంట్ వి అంజన్ కుమార్, పీసీసీ జనరల్ సెక్రెటరీ రహమత్ హుస్సేన్, మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ మహమ్మద్ తాజుద్దీన్,సీనియర్ లీడర్ డిసిసి సెక్రెటరీ,సయ్యద్ జమారుద్దీన్,అబ్దుల్ రెహమాన్ అమీర్ ముసీన్ కలిముద్దీన్, కరీం,అసిఫ్ ఖాన్ అజ్మత్,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ ఫుడ్ ఇన్?స్పెక్టర్ ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

-జిల్లా ఆహార భద్రతాధికారి శరత్.

భద్రాద్రి కొత్తగూడెం జనవరి 25 (తెలంగాణ పత్రిక)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని చిన్న మరియు పెద్ద ఆహార వ్యాపార సంస్థలకు ఫోన్ ద్వారా కొంతమంది వ్యక్తులు తమను ఆహార భద్రత శాఖకు చెందిన అధికారులుగా పరిచయం చేసుకుని అక్రమంగా డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు జిల్లా ఆహార భద్రత శాఖ దృష్టికి వచ్చినట్లు జిల్లా ఆహార భద్రతాధికారి శరత్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒక వ్యక్తి తనను "ఫుడ్ ఇన్?స్పెక్టర్ విక్రమ్ నాయుడు"గా పరిచయం చేసుకుంటూ మొబైల్ నంబర్ 8886397761 నుండి ఆహార వ్యాపారదారులకు ఫోన్ చేసి డబ్బులు కోరుతున్నట్లు ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. సంబంధిత వ్యక్తికి ఆహార భద్రత శాఖతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టంగా తెలియజేశారు. అందువల్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని ఆహార వ్యాపార సంస్థల యజమానులు ఇలాంటి ఫోన్ కాల్స్?ను నమ్మవద్దని, ఫోన్, యూపీఐ లేదా నగదు రూపంలో ఎవరికి కూడా డబ్బులు చెల్లించవద్దని జిల్లా ఆహార భద్రత శాఖ సూచిస్తోంది. అధికారుల పేరుతో డబ్బులు అడగడం పూర్తిగా మోసంగా భావించాల్సిందిగా తెలియజేశారు. ఆహార భద్రత శాఖకు సంబంధించిన లైసెన్సులు, రిజిస్ట్రేషన్లు మరియు ఫీజులు కేవలం అధికారిక విధానంలో మాత్రమే వసూలు చేయబడతాయని, వ్యక్తిగత ఫోన్ కాల్స్ ద్వారా ఎలాంటి చెల్లింపులు ఉండవని మరోసారి స్పష్టం చేశారు. ఇలాంటి నకిలీ ఫోన్ కాల్స్ లేదా మోసపూరిత ప్రయత్నాలు ఎదురైనట్లయితే వెంటనే జిల్లా ఆహార భద్రత శాఖ, పాల్వంచలోని ఐడీఓసీ కార్యాలయం, రూమ్ నెంబర్ ఖీ-3 వద్ద సమాచారం అందించాలని వ్యాపారదారులకు జిల్లా ఆహార భద్రతాధికారి శరత్ తెలిపారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# జెండా ఎగరవేసే పద్ధతులు ఏమిటీ?

-లెక్చరర్ వైద్య.శేషారావు

కామారెడ్డి ,జనవరి 25,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఆగస్టు 15 నాడు జెండా ఎగరవేయడానికి , జనవరి 26 నాడు జెండా ఆవిష్కరించడానికి తేడా ఏంటో తెలుసా?ఆగస్టు 15, 1947న స్వేచ్ఛావాయువులు పీల్చుతూ భారతదేశంస్వాతం త్ర్యం పొందింది. అందుకే, ప్ర తి ఏటా ఈ తేదీన స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ఈ తేదీన దేశవ్యా ప్తం గా జెండా ఎగురవేసి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తారు. అలాగే 1950 జనవరి 26న దేశంలో రాజ్యాంగం అమ లులోకి రాగా. ప్రతి ఏటా ఈ తేదీని గణతంత్ర దినోత్సవం గా జరుపుకుంటాం. ఈ రోజు న దేశవ్యాప్తంగా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి ఘనంగాగణతంత్రదినోత్సవాన్నినిర్వ హించుకుంటాం. అయితే ఆగస్టు15న జెండాఎగరవేయడానికి.. జనవరి 26న జెండా ఆవి ష్కరించడానికి మధ్య చిన్న తేడా ఉంది. ఆ తేడా ఏమిటో తెలుసుకుందాము ప్రతి సంవత్సరం ఆగస్టు15న దేశ ప్రధాని న్యూఢిల్లీలోని ఎర్రకోటలో జాతీయ జెండాను ఎగురవే స్తారు. ఆగస్ట్ 15 రోజున, జాతీయ పతాకాన్ని స్తంభం దిగువన కడతారు. బ్రిటిష్ పాలన నుంచి భారతదేశం స్వాతంత్ర్యాన్ని పొందిందని సూచించడానికి త్రివర్ణ పతా కాన్ని పైకి లాగుతారు. మొదటి స్వాతంత్ర్య దినోత్సవం రోజు న బ్రిటిష్ దేశ జెండాను దింపుతూ మనదేశ జెండానుపైకి ఎగురవేశారు.స్వాతంత్ర్యం వచ్చిందని తెలియ జేయడానికి ఇలా త్రివర్ణ పతాకాన్ని పైకి లాగి ఎగురవేస్తారు. ఇది కొత్త దేశ ఆవిర్భావానికి ప్రతీకగా నిలుస్తుంది. గణతంత్ర దినోత్సవం జనవరి 26 నాడు రాష్ట్రపతి జెండాను ఆవిష్క రిస్తారు. జనవరి 26న గణ తంత్రదినోత్సవం సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని పైభాగంలో కట్టి, పైకి లాగకుండా విప్పు తారు. ఇలా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించడం ద్వారా ఇప్పటికే దేశం స్వతంత్రంగా ఉందని తెలియజేస్తారు ఈ రెండు తేదీలలో జెండాను రెపరెప లాడిస్తారు. గమనిక ఇక్కడ జనవరి 26 నాడు జెండాను ఖ కర్ర,పోల్ కి పైన కట్టి ఉంచు తాము కనుక ఆగస్ట్ 15 లాగా జెండాను కింది నుండి పైకి లాగము అనేది గమనించాలి. దేశ పౌరుల ప్రతినిధి, భారత పార్లమెంటుకు ప్రజలచే నేరు గా ఎన్నికైన దేశప్రధాని స్వాతంత్ర్య దినోత్సవం రోజున జండా ఎగురవేయడానికి.. గణతంత్ర దినోత్సవం రోజున రాష్ట్రపతి జెండాను ఆవిష్కరించడానికి ఒక కారణం ఉంది. స్వాతం త్ర్యం వచ్చిన సమయం నా టికి భారత రాజ్యాంగం అమ లులోకి రాలేదు. అప్పటికి రాజ్యాంగ అధిపతి అయిన రాష్ట్రపతి పదవి చేపట్టలేదు. దీంతో రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26వ తేదీన రాజ్యాంగ అధిపతి అయిన రాష్ట్రపతి రిపబ్లిక్ డే నాడు మహోన్నత జెండాను



ఆవిష్క రిస్తారు. అయితే ఇక్కడ గమనించాల్సిన వ్యత్యాసం ఏమిటంటే స్వాతంత్ర్య దినో త్సవం సందర్భంగా ప్రధాన మంత్రి జెండాను ఎగురవే స్తారు.గణతంత్ర దినోత్సవం నాడు రాష్ట్రపతి జెండాను ఆవిష్కరిస్తారు.ఇంకొక వ్య త్యాసం ఏమిటంటే స్వాతం త్ర్య, గణతంత్ర దినోత్సవ కార్యక్రమాల వేడుకలు రెండు వేర్వేరు ప్రదేశాల్లో జరుగుతా యి. స్వాతంత్ర్య దినోత్సవం ఆగస్ట్ 15 నాడు జెండా ఎగు రవేసే కార్యక్రమం ఎర్రకోటలో జరుగుతుంది. గణతంత్ర దినో త్సవం జనవరి 26 నాడు రాజ్?పథ్?లో జెండా ఆవిష్క రణకార్యక్రమం జరుగుతుంది.ఈ విషయం ఇప్పటికీ చాలా మంది ఈ దేశ పౌరులకు తెలియదు. చదువుకున్న వాళ్లకు కూడా చాలా వరకు తెలియదు. కావున ఈ సమా చారం చేసి మన వాళ్లకి అవ గాహన కల్పించడం మన బాధ్యతగా భావించండి. ముఖ్యంగా విద్యార్థులకు తెలియజేస్తారని ఆశిస్తున్నాను.

## శ్రీరంగాపూర్ కళాకారునికి ఉత్తమ క్యారెక్టర్ యాక్టర్ అవార్డు

తెలంగాణ పత్రిక శ్రీరంగాపూర్ మండల్ తేదీ 25 జనవరి 2026



శ్రీరంగాపూర్ పట్టణానికి చెందిన బుక్క ఎల్ల స్వామి కుమారుడు బుక్క విష్ణుమూర్తి “ఉత్తమ క్యారెక్టర్ యాక్టర్” అవార్డును శనివారం సాయంత్రం ఐదు గంటలకు ప్రసాద్ ల్యాబ్ హైదరాబాద్ నందు సినీ నటుడు మాజీ ఎంపీ బాబు మోహన్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. బుక్క విష్ణుమూర్తి రైతుగా నటించిన “భూమికి దాహం” తెలుగు షార్ట్ ఫిలిం లో వారు అద్భుతంగా నటించారు. వారి నటన, ప్రతిభను గుర్తించిన విజేత ఫిలిమ్స్ అవార్డ్స్ వారు ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. మా గ్రామంలో కూడా ఒక సినిమా నటుడు టీవీ సీరియల్స్ నటుడు ఉన్నారని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మునుముందు ఇలాంటి అద్భుతమైన నటనలతో మరెన్నో అవార్డులు వారు అందుకోవాలని గ్రామ ప్రజలు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కళాకారుడు బుక్క విష్ణుమూర్తి మాట్లాడుతూఈ అవార్డు రావడం నాకు చాలా సంతోషం గా ఉందని తెలియజేశారు. రాబోయే రోజుల్లో కళా రంగంలో శ్రీరంగాపూర్ పేరు ప్రతిష్టలు చిరస్థాయిగా నిలిచే విధంగా ప్రయత్నిస్తానని తెలియజేశారు.

## నారాయణపురం గ్రామంలో కట్టమైసమ్మ అమ్మవారి 15వ వార్షికోత్సవం దిగ్విజయంగా నిర్వహణ



అశ్వరావుపేట ఆర్ సి, జనవరి 25, తెలంగాణ పత్రిక.

అశ్వారావుపేట మండలం నారాయణపురం గ్రామంలో ప్రతిఏటా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే కట్టమైసమ్మ అమ్మవారి 15వ వార్షికోత్సవాన్ని ఈ సంవత్సరం కూడా ఫిబ్రవరి 4వ తారీఖు నుండి 8వ తారీఖు వరకు ఘనంగా నిర్వహించనున్న సందర్భంగా గ్రామ పెద్దలు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ని గండుగులపల్లిలో వారి నివాసం నందు మర్యాదపూర్వకంగా కలసి ఆహ్వాన పత్రికతో పాటుగా అమ్మవారి తీర్థప్రసాదాలను అందించారు.

# మేడారం జాతరకు వెళ్లే భక్తులకు ఆర్టీసీ సేవలు







**-పెద్దపల్లి నుండి 175 బస్సులు ఏర్పాటు.**

**-భక్తులకు మెరుగైన ఆర్టీసీ రవాణా సౌకర్యాలు.**

**-మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వర్తిస్తుంది.**

**-పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు.**

పెద్దపల్లి, ప్రతినిధి, జనవరి 25 ( తెలంగాణ పత్రిక )

మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు పెద్దపల్లి నుండి ఆర్టీసీ సేవలు అందిస్తున్నట్లు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. పెద్దపల్లి నుండి మేడారం జాతరకు భక్తుల ప్రయాణ, రవాణా సౌకర్యాలు మెరుగు పరిచేందుకు 175 బస్సులు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఆదివారం జాతర బస్సు సేవలను ఎమ్మెల్యే విజయ రమణారావు ఆర్టీసీ అధికారులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ జిల్లా ప్రజల చిరకాల వాంఛ పెద్దపల్లిలో బస్సు డిపో ఏర్పాటు చేయించామని చెప్పారు. డిపో పనులు శరవేగంగా సాగుతున్నాయని, అతి త్వరలోనే డిపో ప్రారంభిస్తామని పేర్కొన్నారు. మేడారం జాతరకు వెళ్లే భక్తులకు ఇబ్బందులు లేకుండా ఎక్కువ బస్సులు డిపో వద్ద అందుబాటులో ఉంచామని, భక్తులు ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆర్టీసీ ప్రయాణం సురక్షితమని తెలిపారు. జాతరకు వెళ్లే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వర్తిస్తుందని ప్రకటించారు. పెద్దపల్లి నుండి జాతరకు బస్సులు నడుపుతామని వెల్లడించారు. కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు డీ వై ఆర్ యం భూపతి రెడ్డి,డి యం కల్పన, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంచార్జి కలెక్టర్ కు బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు

-జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర గవర్నర్ నుంచి స్వీకరణ




సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 25, తెలంగాణ పత్రిక

ఓటర్ల నమోదు, ఓటరు అవగాహన కార్యక్రమాలు, పారదర్శకమైన ఎన్నికల నిర్వహణలో విశేష కృషి చేసినందుకు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు అందజేశారు. గరిమ అగ్రవాల్ గతంలో సిద్దిపేట జిల్లా దుబ్బాక శాసనసభ నియోజకవర్గానికి ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ERO) గా పనిచేసిన సమయంలో, ఓటర్ల నమోదు, ఓటరు అవగాహన కార్యక్రమాలు, పారదర్శకమైన ఎన్నికల నిర్వహణలో విశేష కృషి చేసినందుకు ఈ అవార్డుకు ఎంపికయ్యారు. 16వ జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా మై ఇండియా.. మై ఓట్ అనే థీమ్ తో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో ఆదివారం వేడుకలు నిర్వహించి, ఉత్తమ సేవలు అందించిన జిల్లా కలెక్టర్లు, ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఈఆర్ఓ)లకు అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఈఓ సుదర్శన్ రెడ్డి నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు అందుకున్నారు. ఉత్తమ సేవలు అందించి అవార్డు పొందిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు జిల్లా అధికారులు, యంత్రాంగం శు భాకాంక్షలు తెలియజేశారు.


## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తో కలిసి సింగరేణి సమీక్షకు హాజరైన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి




తెలంగాణ పత్రిక జనవరి 25 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

రెండు రోజుల జిల్లా పర్యటనకు వచ్చిన కేంద్ర బొగ్గు, గనుల శాఖల మంత్రి గంగాపురం కిషన్ రెడ్డితో కలిసి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సింగరేణి సమీక్ష సమావేశానికి హాజరయ్యారు. ఆదివారం కొత్తగూడెం క్లబ్ లో జరిగిన సింగరేణి అధికారులు, కార్మిక నాయకులతో జరిగిన సమావేశానికి కేంద్ర మంత్రి హాజరుకాగా.. ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి వెళ్లి మర్యాదపూర్వ కలిసి పుష్పగుచ్చం అందజేశారు. సింగరేణి ఇన్చార్జ్ సీఎండీ కృష్ణ భాస్కర్, తదితర ఉన్నతాధికారులతో కలిసి సలహాలు, సూచనలు స్వీకరించారు.

## పిట్లం లంబాడీల ఐక్యవేదిక నూతన కార్యవర్గం ఏకగ్రీవం



కామారెడ్డి, జనవరి 25, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాపిట్లం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జరిగిన సమావేశంలో పిట్లం మండల లంబాడీల ఐక్యవేదిక నూతన బాడీ కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర కోఆర్డినేటర్ కాట్రోత్ రవీందర్ నాయక్ ఎన్నుకున్న వారికి నియామక పత్రాలు అందజేయడం జరిగింది

అధ్యక్షులుగా: నునావత్ శ్రావణ్
జనరల్ సెక్రెటరీగా : లావుడియా శంకర్
వైస్ ప్రెసిడెంట్: కాట్రోత్ టోప్యా నాయక్
సెక్రెటరీగా: నునావత్ ప్రేమ్ సింగ్ (చిన్నా)
జాయింట్ సెక్రెటరీ : హలవత్ రాంజీ
కల్చరల్ ఆక్టివిటీ : పాతలోతు సుమన్
కోశాధికారిగా: కడావత్ దీప్ సింగ్

తదితరులను ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో బంజారా నాయకులు సవైసింగ్,శ్రీనివాస్, తుకారం, బొజ్జ నాయక్, దేవి సింగ్ టీచర్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం
## స్పందన ఫౌండేషన్ ఆధ్వర్యంలో




జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)25/01/26

ఈరోజు పచ్చర్ల గ్రామంలో రాజోలి మండలంలో జరిగిన ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ శ్రీమతి కాశపోగు బేబీ సునీల్ మరియు ఉప సర్పంచ్ దావీదు మరియు గ్రామ పెద్దలు పరమేష్ నాయుడు మాదిరెడ్డి కిరణ్ రెడ్డి రవి రెడ్డి పాస్టర్ రత్నం బాబు హాజరయ్యారు ఈ ఉచిత వైద్య శిబిరంలో ఆరోగ్య పరీక్ష నిర్వహించిన 100 మందికి మందులు పంపించేశారు మరియు కంటి పరీక్ష నిర్వహించి 225 మందికి కంటి అద్దాలు పంపిణీ చేశారు ఇట్టి కార్యక్రమానికి శ్యాం గుంటి సందర్శించి కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు మరియు నిర్వాహకులను అభినందించారు ఈ ఉచిత వైద్య శిబిరం ద్వారా దాదాపు 700 మంది లబ్ధి పొందారు...

## కార్మికులందరూ సంక్షేమ బోర్డులో సభ్యత్వం కలిగి ఉండాలి

-బిల్డింగ్ పెయింటింగ్ కార్మికునికి సహాయం అందజేత

మిర్యాలగూడ ప్రతినిధి//జనవరి 25:(తెలంగాణ పత్రిక):-



కార్మికులందరూ సంక్షేమ బోర్డులో సభ్యత్వం కలిగి ఉండాలని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు. ఆదివారం స్థానిక స్థానిక బిల్డింగ్ పెయింటింగ్ అడ్డా వద్ద సుందర్ నగర్ కు చెందిన పెయింటర్ యాట కలమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం బియ్యం నిత్యవసర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులందరూ సిఐటియు సభ్యత్వం కలిగి ఉండాలని కోరారు. ఆపద సమయంలో సంఘం ఆదుకుంటుందని చెప్పారు. కార్మికులు ఐక్యంగా ఉండి హక్కుల సాధన కోసం బలమైన పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు రాగిరెడ్డి మంగారెడ్డి, బి ఎం నాయుడు, యాదగిరి, మంద రాజు,యూనియన్ అధ్యక్షులు పాషా, గోవర్ధన్ రెడ్డి, ఎస్పీ నాయక్, బుచ్చిబాబు, కలమ్మ, వెంకటమ్మ, ఎల్లమ్మ, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల సమైక్య సమావేశం ఏర్పాటు

భిక్కనూరు జనవరి 25 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)



భిక్కనూరు మండల కేంద్రంలో గల మహిళా సమైక్య భవనంలో మండలంలోని వివిధ గ్రామ సంఘల అధ్యక్షులు, కార్యదర్శుల సమైక్య సమావేశం ఏర్పాటు చేశారు,ఈ సమావేశంలో ఏ,పీ,ఎం,సాయిలు మాట్లాడుతు గ్రామ సంఘాలలో ఎజెండాలో ఉండవలసిన అంశాలను, సబ్ కమిటీలు ఏర్పాటుకు తద్వారా బ్యాంకు లింకేజీ విధానం, శ్రీనిధి బకాయిల చెల్లింపులు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు, ఈ క్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు రాజమణి, కోశాధికారి సునీత, కార్యదర్శి లక్ష్మి, సి,ఆర్,పి పుష్ప,రాజ్యలక్ష్మి వివిధ గ్రామ సంఘాల అధ్యక్షులు, సి,సి,లు మండల సమాఖ్య అకౌంటెంట్ అన్నపూర్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల వంజరి సంఘం
## నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

జగిత్యాల, జనవరి 25 తెలంగాణ పత్రిక.



జగిత్యాల వంజరి సంఘం గంజ్ రోడ్ జగిత్యాల లో ఈరోజు జరిగిన వంజరి కుల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం మహోత్సవానికి కుల సభ్యులు అందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు. ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులుగా నవాతు ఆంజయ్య, ప్రధాన కార్యదర్శిగా కొండేరి రాము, ఉపాధ్యక్షులుగా కొండ శ్రీనివాస్, కోశాధికారిగా నవాత్ రాజ్ కుమార్ మరియు జాయింట్ సెక్రటరీగా బడంగ్ శంకర్ గార్లు ప్రమాణ స్వీకారం చేసి నారు. ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం జాయింట్ సెక్రెటరీ ఆరె శంకర్ గారు హాజరై నారు. ఆయన మాట్లాడుతూ త్వరలో జగిత్యాలలో వంజరి కుల వధూవరుల పరిచయ వేదిక జగిత్యాలలో ఏర్పాటు చేస్తానని, వంజరి కుల గోత్రముల గురించి వివరణ చేశారు , హైదరాబాదులోని ఉప్పల్ బాగాయాతులో నిర్మించే వంజరి కుల కళ్యాణమండపం, వంజరి కుల విద్యార్థుల హాస్టల్ కొరకై వసతి గృహం ఏర్పాటు చేస్తున్నామని మరియు వేములవాడలో మరియు శ్రీశైలంలో కూడా వంజరి భవన్లు నిర్మించబోతున్నామని చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో కుల పెద్దలు అమందు లింగం, నవాతు చంద్రయ్య, కొండ రాజేశం, కోశీడెరి గంగాధర్ కోయ భీమయ్య, పాపన్క శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా వరంగల్ జిల్లా కలెక్టర్‌కు రాష్ట్ర స్థాయి అవార్డు







-ఎన్నికల నిర్వహణలో ఉత్తమ కృషికి ఘన గుర్తింపు

వరంగల్ జిల్లా జనవరి 25 తెలంగాణ పత్రిక

జాతీయ ఓటర్స్ దినోత్సవం సందర్భంగా ఆదివారం హైదరాబాద్?లోని రవీంద్రభారతిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా ప్రతిష్టాత్మక అవార్డు అందుకున్నారు. జిల్లావ్యాప్తంగా ఎన్నికల నిర్వహణలో భాగంగా ఓటర్లను ఆకర్షించే విధంగా గ్రీన్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, వినూత్న ఓటర్ అవగాహన కార్యక్రమాల అమలు ద్వారా ఓటింగ్ శాతాన్ని గణనీయంగా పెంచినందుకు గాను ఈ రాష్ట్ర స్థాయి అవార్డు వరంగల్ జిల్లాకు లభించింది. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల యంత్రాంగం సమర్థవంతంగా పనిచేసిందని ప్రశంసలు వెల్లువెత్తాయి. కలెక్టర్ డా. సత్య శారదకు అధికారులు, సిబ్బంది హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## మాడుగులలో శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి కల్యాణోత్సవం

-కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) జనవరి 25




స్వామి వారి కళ్యాణం అనంతరం స్వామి వారి దర్శనం చేసుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు . ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. అదేవిధంగా దేవాలయం అభివృద్ధి కోసం తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. మొదటిసారిగా దేవాలయానికి వచ్చిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. అదేవిధంగా దేవాలయ అభివృద్ధికి సహకారమందిస్తానని హామీ ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రజిత దేవయ్య గౌడ్, వార్డు మెంబర్ లు మద్దెల గణేష్, దార అనూష విష్ణు , మొగిల్ల కృష్ణ , యేరుకలి కాటం గౌడ్, ఎమ్మె శివలీల శేఖర్ , నూనె పర్వతాలు ఐక్యత ఫౌండేషన్ మాడుగుల ఇంచార్జి జైపాల్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు చిక్కుడు జంగయ్య , దార రాములు, మద్దెల యాదయ్య, ఏనుక లక్ష్మణ్ , చిక్కుడు శ్రీశైలం, చిక్కుడు కృష్ణయ్య మరియు భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ రైస్ మిల్లర్ కొండ లక్ష్మణ్ బిజెపిలో చేరిక


జగిత్యాల: జనవరి 25 తెలంగాణ పత్రిక.



జగిత్యాల జిల్లాకు చెందిన ప్రముఖ రైస్ మిల్లర్ కె. ఎల్ ఇండస్ట్రీస్ యజమాని కొండ లక్ష్మణ్ ఆదివారం భారతీయ జనతా పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా వారికి నిజామాబాద్ యంపి ధర్మపురి అరవింద్ తో పాటు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగా శ్రావణి ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ పార్టీ కండువా వేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ సంక్షేమ విధానాలు, హిందుత్వంపై ఆయన తీసుకుంటున్న నిబద్ధత, అలాగే భారతీయ జనతా పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై పార్టీలో చేరినట్లు కొండ లక్ష్మణ్ తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచంద్రరావు తేదీ ఖరారు చేసిన వెంటనే జగిత్యాలలో భారీ బహిరంగ సభ నిర్వహించబడుతుందని, ఆ సభలో తన సతీమణి కూడా అధికారికంగా పార్టీలో చేరుతారని కొండా లక్ష్మణ్ పేర్కొన్నారు.

## ముధోల్ లో పిచ్చి కుక్క దాడిలో 12 మందికి గాయాలు

- గాయపడిన వారిని ఆసుపత్రికి తీసుకెళ్లిన సమాజ సేవకుడు




ముధోల్: 25జనవరి (తెలంగాణ పత్రిక)

నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లో శనివారం రాత్రి పిచ్చికుక్క ఆయా కాలనీలో 12 మందిపై తీవ్రంగా గాయపరిచాయి. బాసర గల్లీకి చెందిన పలోల్ల శివబాయి, శాంతాబాయి లకు తీవ్రంగా పిచ్చికుక్క దాడి చేసింది. దీంతో అర్ధరాత్రి సమయంలో సమాజ సేవకుడు గడ్డం సుభాష్ ను కుటుంబ సభ్యులు చారవాణి ద్వారా సంప్రదించారు. స్పందించిన సుభాష్ తన సొంత వాహనంలో భైంసా ఏరియా ఆసుపత్రికి అత్యవసర సమయంలో మెరుగైన వైద్యాన్ని చేయించారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని వారికి ధైర్యాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా కష్ట సమయంలో అపద్బాంధవుడిగా సుభాష్ రాత్రి ఆసుపత్రికి తీసుకెళ్లడంతో కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. సుభాష్ చేసిన సమాజ సేవ కు పలువురు అభినందనలు తెలిపారు.

## శాయంపేటలో అల్లం బాలకిషోర్ రెడ్డి మానవీయ సేవలు




-మూడు కుటుంబాలకు అల్లం బాలకిషోర్ రెడ్డి స్వప్న దేవి ఆర్థిక సహాయం...

-అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ....

పరకాల గీసుకొండ జనవరి 25 తెలంగాణ పత్రిక

గీసుగొండ మండలం శాయంపేట గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలను అల్లం బాలకిషోర్ రెడ్డి పరామర్శించి మానవీయ స్పందన చూపించారు. కొంపల్లి రోజారాణి, కొంగర కొమ్మలు, నమిండ్ల కుమారస్వామి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న వెంటనే స్పందించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు వీరగోని రాజకుమార్ , అల్లం మర్రెడ్డి అల్లం బాలకిషోర్ రెడ్డి తరఫున బాధిత కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి రూ. 5,000 చొప్పున మొత్తం రూ. 10,000 ఆర్థిక సహాయం అందజేశారు. భవిష్యత్తులో కూడా టీం ఏబిఆర్ తరపున ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అదేవిధంగా, తీవ్ర అనారోగ్యంతో నడవలేని పరిస్థితిలో ఉన్న నమిండ్ల కుమారస్వామి కి అవసరమైన వీల్?చైర్?ను అల్లం బాలకిషోర్ రెడ్డి వెంటనే అందజేయించారు, ఇది గ్రామ ప్రజల్లో ప్రశంసలు పొందింది. ఈ కార్యక్రమంలో మనుగొండ సర్పంచ్ పేర్ల శ్రవణ్, తుప్పరి వికాస్ తుప్పరి ఉదయ్, పాకనాటి మధు, మాజీ సర్పంచులు దామెర నాగార్జున, రాజబోయిన రజిత, బిక్షపతి యాదవ్,ఉపసర్పంచులు బొమ్మగాని రాజు, గాలి అరుణ భాస్కర్, వార్డు సభ్యులు గాలి కళావతి--వీరయ్య, తండ సరస్వతి--మొగిలి, మామిడి శ్రీవిద్య--రాంబాబు,సీనియర్ నాయకులు అల్లం అశోక్, మాసాని ప్రకాశ్, తాళ్లపెల్లి అనిల్, తండ మహేందర్, సముద్రాల అనిల్, తండ దిలీప్, రాజబోయిన మొగిలి, రకం అశోక్,యూత్ నాయకులు ఎండి పాషా, ముంత శ్రీకాంత్, తండ నాగేంద్ర, వెలిశోజు సాయికిరణ్, బొమ్మగాని సాయిరాం, ఆవుల నితిన్, ఇట్టబోయిన నితిన్, గాలి దుర్గేష్, బోల్ల అనిల్, నగరబోయిన నాగరాజు, కొంగర యాకయ్య, కొంగర గౌరేష్, నేషనల్ కేయూ యూత్ నాయకుడు దామెర అచ్యుత్ తదితరులు పాల్గొన్నారు. కష్ట సమయంలో రాజకీయాలకు అతీతంగా చూపిన ఈ మానవీయ సేవలు ప్రజల్లో అల్లం బాలకిషోర్ రెడ్డి పట్ల విశ్వాసం, అభిమానాన్ని మరింత పెంచాయి. అల్లం బాల కిషోర్ రెడ్డి యువ సైన్యం

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కును వినియోగించుకోవడం పౌరులందరి బాధ్యత

జనవరి,25, తెలంగాణ పత్రిక.





ప్రజాస్వామ్య దేశంలో 18 సంవత్సరాలు నిండితే ఓటరుగా నమోదు కాబడి, ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవడం పౌరులందరి బాధ్యత అని అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు. 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ఉదయం ఐడిఓసి ఆవరణలో ఓటరు దినోత్సవ ర్యాలీని అదనపు కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. పౌరులు, వివిధ శాఖల అధికారులతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఓటు ప్రాధాన్యతను తెలియజేసే ప్లకార్డులను ప్రదర్శిస్తూ నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. కలెక్టరేట్ నుంచి రైల్వే పైవంతెన మీదుగా అంబేద్కర్ చౌరస్తా అనంతరం కృష్ణవేణి చౌరస్తా వరకు ర్యాలీ చేరుకున్నాక అదనపు కలెక్టర్ ప్రసంగించారు. 1950 జనవరి 26న గణతంత్ర దేశంగా ఆవిర్భవించిన తర్వాత ప్రజలు తమకు నచ్చిన ప్రభుత్వాన్ని ఎన్నుకోవడానికి పౌరులందరికీ ఓటు హక్కును కల్పించడం జరిగిందన్నారు. విభిన్న సంస్కృతులు, సంప్రదాయాలు కలిగిన, వివిధ వర్గాల ప్రజలతో వైవిధ్య భరితంగా ఉన్న మన దేశంలో దశాబ్దాలుగా ప్రజాస్వామ్య మనుగడకు ఓటు హక్కు కీలకంగా నిలుస్తోందన్నారు. ఓటరు దినోత్సవంతో యువత పెద్ద ఎత్తున ఓటర్లుగా పేర్లు నమోదు చేసుకోవడానికి, ఓటు హక్కు విశిష్టతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవడానికి ఆస్కారం ఉందన్నారు. ఎన్నికల సమయంలో గ్రామీణ ప్రాంత ఓటర్లలో ఉన్నంత చైతన్యం నగర ప్రాంత వాసుల్లో లేకపోవడం బాధాకరమన్నారు. ఏ ఎన్నికల్లో నైనా ఓటింగ్ శాతం పెరగాలంటే ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఓటును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో ఓటు వేయడం అనేది ఎంతో ముఖ్యమని, మంచివారిని మన ప్రజాప్రతినిధులుగా ఎన్నుకోవడానికి అవకాశం ఉందన్నారు. ప్రజలకు సేవ చేసే అదృష్టం ఎవరికైనా ఉంటుందని యువత పెద్ద ఎత్తున ఎన్నికల్లో పోటీ చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. రాజకీయం అంటే చాలామంది మనకెందుకని వెనకడుగు వేస్తుంటారని, కొంతమంది ఎన్నికల్లో పోటీ చేయడానికి డబ్బు లేదని కారణాలు చెబుతుంటారని, మంచి వాళ్ళు ప్రజాప్రతినిధులుగా ఎన్నికయ్యేలా బాధ్యత కలిగిన పౌరులందరూ ఎన్నికల విధానంలో పాలుపంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఓటు హక్కుతో ప్రజాస్వామ్యయుతంగా ప్రభుత్వాలను ఎన్నుకోవడం మనకెంతో గర్వకారణమని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో రాష్ట్రంలోనే మన జిల్లా అత్యధిక ఓటింగ్ శాతంతో టాప్ 5 లో నిలిచిందన్నారు. ఇదే స్ఫూర్తితో మున్సిపల్ ఎన్నికల్లోను ప్రతి ఓటరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం అధికారులు ర్యాలీలో పాల్గొన్న వారందరితో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి రమేష్ బాబు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నుషిత, బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా, డివైఎస్ఓ కృష్ణయ్య, గద్వాల తహసిల్దార్ మల్లికార్జున్, ఇతర అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు. ....

# ఇండియన్ ఐకాన్ పురస్కారం అందుకున్న బొంగు మల్లేశం యాదవ్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 25





రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన బొంగు మల్లేశం యాదవ్ ఇండియన్ ఐకాన్ పురస్కారాన్ని అందుకున్నారు. ఆదివారం వరంగల్ లో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో తెలుగు ఇండియన్ కల్చరల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారి ఆధ్వర్యంలో ఈ పురస్కారాన్ని అందుకున్నాడు. యువ రైతు మల్లేశం యాదవ్ గత కొన్ని ఏళ్లుగా వ్యవసాయ రంగంలో ఆధునిక పద్ధతులతో సేంద్రియ వ్యవసాయం చేస్తూ గుర్తింపు పొందాడు. ఈ అవార్డును వరంగల్ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య,ప్రపంచ రికార్డ్ గ్రహిత శాంతి కృష్ణ ఆచార్య, బ్రాహ్మశ్రీ ఫో?లోజ్ రాజకుమార్ చేతుల మీదుగా అవార్డు ను స్వీకరించారు.అవార్డు పొందడం పట్ల స్నేహితులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రతి ఓటరు తన ఓటింగ్ హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలి






-ప్రజాస్వామ్యంలో ఓటు బలమైన ఆయుధం

-నా భారత దేశం - నా ఓటు అనే థీమ్ తో ఓటర్ దినోత్సవం

-జాతీయ ఓటరు దినోత్సవం వేడుకలో పాల్గొన్న పెద్దపల్లి ఆర్డిఓ బి. గంగయ్య

పెద్దపల్లి, ప్రతినిధి,జనవరి ( తెలంగాణ పత్రిక )

ప్రజాస్వామ్య దేశంలో ఓటు మనకు ఉన్న బలమైన ఆయుధమని, దీనిని ఎన్నికల సందర్భంగా పారదర్శకంగా వినియోగించు కొని మంచి పరిపాలన అందించే వారిని ఎన్నుకోవాలని పెద్దపల్లి ఆర్డిఓ బి.గంగయ్య అన్నారు.ఆదివారం పెద్దపల్లి ఆర్డిఓ బి.గంగయ్య సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరు ఎన్నికల ప్రక్రియలో పాల్గొంటూ నిజాయితీగా నాయకులను ఎన్నుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు.

పెద్దపల్లి ఆర్డిఓ బి.గంగయ్య మాట్లాడుతూ,ఓటు ప్రాముఖ్యతను మరింత బలోపేతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా 2011 సంవత్సరం నుంచి జాతీయ ఓటర్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని, మన దేశంలో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరుగుతాయని ,ఎన్నికల సమయంలో ఎలక్షన్ కమిషన్ పరిధిలో ఉద్యోగులు విధులు నిర్వహిస్తారని, ఎవరు భయపడకుండా ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. 2026వ సంవత్సరం నా భారత దేశం - నా ఓటు అనే? థీమ్ తో ఓటరు దినోత్సవం జరుగుతుందని, మనమంతా ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలని, మన సమస్యలను పరిష్కరించే నాయకులను ఎన్నుకోవాలని తెలిపారు.మన దేశంలో కులం, మతం, ప్రాంతం, వర్గం, భాష, పేదరికం, ధనికులు అనే అంతరం లేకుండా అందరికీ సమానంగా ఓటు హక్కును కల్పించడం జరిగిందన్నారు. భారత దేశ భవిష్యత్తు ఖచ్చితంగా ఓటరు చేతిలో ఉంటుందని, ఎన్నికల సమయంలో సక్రమంగా ఓటు హక్కు వినియోగించు కోవాలని ఆర్డిఓ పిలుపునిచ్చారు.అనంతరం పెద్దపల్లి ఆర్డిఓ జిల్లాలో నూతనంగా ఓటు హక్కు పొందిన యువత ను ఓటరుగా నమోదు చేసుకున్నందుకు వారిని అభినందించి ఓటర్ కార్డులు అందజేశారు. సీనియర్ ఓటర్లను ఆర్డిఓ సన్మానించారు ?ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ ప్రకాష్, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఒడితల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు





- జమ్మికుంట 16వ వార్డులో కాంగ్రెస్‌కు భారీ బలం

హుజురాబాద్ జనవరి 25 (తెలంగాణ పత్రిక)

హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట పట్టణ పరిధిలోని 16వ వార్డులో కాంగ్రెస్ పార్టీకి భారీ బలం చేకూరింది. డాక్టర్ సురంజన్ ఆధ్వర్యంలో బీజేపీ, బీఆర్?ఎస్ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్?చార్జ్ ఒడితల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఒడితల ప్రణవ్ పార్టీలో చేరిన వారికి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. డాక్టర్ సురంజన్ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తూ విశేష సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పార్టీలో చేరిన నాయకులు ప్రశంసలు కురిపించారు. ఆయనను 16వ వార్డు కౌన్సిలర్?గా గెలిపించి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వాసాల రామస్వామి అజయ్?తో పాటు పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు. జమ్మికుంటలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేశాయి.

# మానవత్వాన్ని చాటుకున్న మాజీ వార్డ్ నెంబర్ సంపత్ నాయుడు

తెలంగాణ పత్రిక శ్రీరంగాపూర్ మండల్ తేదీ 25 జనవరి 2026



శ్రీరంగాపూర్ పట్టణంలో 8వ వార్డు ప్రజల విజ్ఞప్తితో కాలనీవాసులకు వీధిలైట్లకు సంబంధించిన స్థంభం తన సొంత ఖర్చులతో వేయించడం జరిగింది. వార్డు ప్రజలు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంపత్ నాయుడు తెలుగు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వం సర్వమత సమ్మేళనానికి ప్రాధాన్యత ఇస్తుంది

-రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ, జనవరి,25, తెలంగాణ పత్రిక.

ప్రజా ప్రభుత్వం సర్వమత సమ్మేళనానికి ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వేములవాడ పట్టణంలోని పలు చర్చిలలను సందర్శించారు.. విప్ మాట్లాడుతూ సాటి మనుషుల మధ్య ప్రేమ, సమాజ శాంతి ఏసుక్రీస్తు మానవాళికి అందించిన గొప్ప బోధన అన్నారు..ప్రజా ప్రభుత్వం సర్వ మతాలను సమానంగా గౌరవిస్తూ, సర్వమత సమ్మేళనానికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు..పేదల సంక్షేమమే పరమావధిగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోందన్నారు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పాటు పడుతుందని తెలిపారు.. క్రిస్మస్ సందర్భంగా ప్రభుత్వం చర్చిలకు ప్రత్యేక నిధులు మంజూరు చేసిందని తెలిపారు..వేములవాడ పట్టణంలో 1 కోటి 30 లక్షలతో క్రిష్టియన్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.. ప్రజా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమ ధ్యేయంగా ముందుకు పోతున్నామని రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి పాటుపడాలని పిలుపునిచ్చారు.

# కేంద్ర ప్రభుత్వం నిర్ణయం పై మండిపడ్డ సంగీతం శ్రీనివాస్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 25



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో మహాత్మా గాంధీ విగ్రహం ముందు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హమీద్ అధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం పై మహా నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు

ఈ కారిక్రమానికి ముఖ్య అతిథిదులుగా జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ హాజరైనారు ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతు

ప్రియమైన మహాత్మా జాతీయ ఉపాధి పథకం పేరు మార్పు చేయడం పై కేంద్ర ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తంచేశారు, గ్రామపంచాయతీలపై ఆంక్షలు, రాష్ట్ర ప్రభుత్వంపై 40 శాతం భారం పడటంతో పాటు నిరుపేద కుటుంబంల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉందని వాక్యానించారు కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ఈ నిర్ణయం వలన పేద గ్రామీణ ప్రజలకు పని చేసే హక్కును ఎలా భరోసాగా కల్పిస్తారో స్పష్టంగా తెలుపాలని డిమాండ్ చేశారు. వాస్తవానికి కేంద్రం 125 రోజుల పనికి , 75 రోజుల పనికి డబ్బు ఇస్తుంది, మిగిలిన 50 రోజుల పనికి రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి పడుతుందని అన్నారు, ప్రస్తుత పరిస్థితుల్లో, రాంజీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని మరియు 2005లో పార్లమెంటులో ఆమోదించబడిన అసలు పని హక్కు చట్టాన్ని పునరుద్ధరించాలని ప్రజలు మరియు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. 2019 సంవత్సర బడ్జెట్?లో కేంద్ర ప్రభుత్వం భారతదేశంలోని గ్రామీణ ప్రయోజనాల కోసం 16 లక్షల కోట్లకు పైగా కేటాయించింది, దీని వలన గ్రామాలకు ప్రజలు జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయి భవిష్యత్తులో కూడా ఇదే కొనసాగించాలని ఘాటుగా వాక్యానించారు, ఈ కార్యక్రమంలో పార్టీ సోషల్ మీడియా శనిగరపు శంకర్ తో పాటు అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు వివిధ హోదాలలో ఉన్న పార్టీ శ్రేణులు సీనియర్ నాయకులు రైతులు తదీతరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యం చేస్తాం

-రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ, జనవరి, 25, తెలంగాణ పత్రిక.

అభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యం చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు..ఆదివారం వేములవాడ పట్టణంలోని పలు సంఘాల కమ్యూనిటీ హాల్ నిర్మాణం మంజూరు పత్రాలను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారికి అందజేశారు..అనంతరం 10 లక్షలతో భగవంతరావు నగర్ రోడ్డులో సీసీ రోడ్డు నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు..ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ములవాడ పట్టణాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా, టెంపుల్ సిటీగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందన్నారు.శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి కోసం ఇప్పటికే 150 కోట్ల రూపాయలు మంజూరు చేశామని,పనులు జరుగుతున్నాయన్నారు. అలాగే పట్టణంలో సుమారు 47 కోట్ల రూపాయలతో రోడ్డు వెడల్పు పనులు చేపట్టామని, ఇది గత 50 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న కీలకమైన అభివృద్ధి అని పేర్కొన్నారు.మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా పట్టణంలోని 28 వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు పూర్తయ్యాయని, అదనంగా మరిన్ని ప్రాంతాల్లో పనుల కోసం 4 కోట్ల 20 లక్షల రూపాయలు మంజూరు చేయించామని తెలిపారు.మురుగు నీరు గుడి చెరువులో,మూలవాగులో కలవకుండా నివారించేందుకు 10 కోట్ల రూపాయలతో ప్రత్యేక మౌలిక వసతుల పనులు కొనసాగుతున్నాయన్నారు.వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు..

## కొట్టే స్వరూపను గెలిపించండి..
## అభివృద్ధికి పట్టం కట్టండి

-24వ వార్డు కౌన్సిలర్ గా కొట్టే స్వరూపకి కాంగ్రేస్ టికెట్ ఖరారు
-కాంగ్రేస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించండి : ఎమ్మెల్యే విజయ రమణరావు





పెద్దపల్లి, ప్రతినిధి జనవరి 25 ( తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి పట్టణం 24వ వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసే కొట్టే స్వరూప సదానందంను భారీ మెజార్టీతో గెలిపించి, అభివృద్ధికి పట్టం కట్టాలని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. ఆదివారం పెద్దపల్లి మున్సిపల్ 24 వ వార్డులో రూ. 81 లక్షల రూపాయల యూడీఐఎఫ్ నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు భూమి పూజ, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ,కొట్టే స్వరూప సదానందంను, పెద్దపల్లి మున్సిపల్ 24వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొట్టే స్వరూపను 24 వ వార్డు కౌన్సిలర్ గా గెలిపించాలని తాజా మాజీ కౌన్సిలర్ నూగిళ్ళ మల్లన్నకు సూచించారు. కొట్టే స్వరూపను కౌన్సిలర్ గా గెలిపించాలని, 24 వ వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పెద్దపల్లి మున్సిపల్ 24 వ వార్డులో సిసి రోడ్లు, డ్రైనేజీలు పూర్తి చేస్తామని హామీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ 24 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కొట్టే స్వరూప మాట్లాడుతూ, పెద్దపల్లి పట్టణంలో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు, తాజా మాజీ కౌన్సిలర్ నూగిళ్ల మల్లన్న సహకారంతో, తాను మున్సిపల్ కౌన్సిలర్ గా విజయం సాధిస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. 24వ వార్డు ప్రజలు తనను కౌన్సిలర్ గా గెలిపించాలని వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ లోకి వలసల జోరు..
# హస్తం తీర్థం పుచ్చుకుంటున్న విపక్ష నేతలు





-కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం..

పెద్దపల్లి, ప్రతినిధి, జనవరి 25 ( తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధి పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణ రావు చేస్తున్న ప్రజా సేవకు ఆకర్షితులై పెద్దపల్లి మున్సిపల్ లోని 31, 20 25 వ వార్డుకి చెందిన పలువురు ముస్లిం మైనారిటీ సోదరులు, సోదరిమానులతో పాటు 150 మందికి పైగా కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పెద్దపల్లి క్యాంపు కార్యాలయంలోస్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ఉన్న నియంతృత్వ పాలనకు ప్రభుత్వానికి స్వస్తి పలికి ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వాన్ని ఏర్పరిచారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. అధికారం చేపట్టిన సంవత్సరన్నర కాలంలోనే ప్రజల ఆశయాలకు అనుగుణంగా ఒక్కొక్క హామీని అమలుపరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు వెళుతున్నారని గత పాలకులు చేసిన అప్పులను తీరుస్తూనే ప్రజల కలలను సహకారం చేసే విధంగా పాలను కొనసాగిస్తున్నారని అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేస్తూ రాష్ట్రాన్ని పురోగమన దిశగా నడిపిస్తున్నారని అలాగే గతంలో ఎన్నడూ లేని విధంగా పెద్దపల్లి పట్టణంలో కోట్ల రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేస్తున్నామని గుర్తు చేశారు. గత ప్రభుత్వం మరియు గత పాలకులు పెద్దపల్లి పట్టణాన్ని దోచుకున్నారని అభివృద్ధిని గత పాలకులు మర్చిపోయారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం అని నిరుపేదలకు కాంగ్రెస్ సర్కార్ అండగా ఉంటుందని తెలిపారు. పెద్దపల్లి పట్టణంలో శరవేగంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని పెద్దపల్లి పట్టణం సుందరంగా మారుతుందని గతంలో నిర్వీర్యం అయిన అభివృద్ధి పనులు కాంగ్రెస్ హయంలో సుందరంగా మారుతుందని గుర్తు చేశారు. గత ప్రభుత్వం పెద్దపల్లి పట్టణాన్ని పట్టించుకున్న పాపాన పోలేదని పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నూతన బస్సు డిపో, బైపాస్ రోడ్డు, 50 పడకల నుండి 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ఆధునీకరణ, నూతన కోర్టు భవనం లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో చేయడం జరుగుతుందని అన్నారు.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 10 లక్షల ఆరోగ్య శ్రీ. సన్న బియ్యం, రేషన్ కార్డు లతో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజలకు అందిస్తున్నామన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రానికి వచ్చే అన్ని రహదారులను అభివృద్ధి పరుస్తూ సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశామని అన్నారు. పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులో అనేక రకాల అభివృద్ధి పనులు చేసుకోవడం జరుగుతుందని వాటిని ప్రజలందరూ గమనిస్తున్నారని అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీతోనే పెద్దపల్లి మున్సిపల్ అభివృద్ధి

-మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి..
-కాషాయ కండువా కప్పుకున్న బిఆర్ఎస్ నేతలు..

,పెద్దపల్లి ప్రతినిధి, జనవరి25(తెలంగాణ పత్రిక)





పెద్దపల్లి మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తుండటంతో భారతీయ జనతా పార్టీలో వివిధ పార్టీలకు చెందిన నాయకుల వలసలు కొనసాగుతున్నాయి. బిజెపి నాయకులు బెజ్జంకి దిలీప్ కుమార్, అడిచెర్ల స్వతంత్ర కుమార్ ఆధ్వర్యంలో 9వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ నాయకులు బొల్లం అనిల్, బోల్లం భూమేందర్ వారి అనుచరులు బీజేపీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణ రెడ్డి,జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి వారికి కాషాయ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా గుజ్జుల రామకృష్ణరెడ్డి మాట్లాడుతూ, ప్రధాని నరేంద్రమోదీ సుపరిపాలన, సబ్ కా సాత్ సబ్ కా వికాస్ నినాదం అందిస్తున్న ఫలాల కారణంగాదేశంలోని అన్ని వర్గాల ప్రజలు బీజేపీకి బ్రహ్మరథం పడుతున్నారని, రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేయడం ఖాయమని తెలియచేశారు. పెద్దపల్లి మున్సిపల్ అభివృద్ధి కేవలం బీజేపీతోనే సాధ్యమని ఉద్ఘటించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ఠాకూర్ రాంసింగ్, పల్లె సదానందం, పర్శ సమ్మయ్య, జంగా చక్రధర్ రెడ్డి, శివంగారి సతీష్, మోలుగురి రాజవీరు, మోర మనోహర్, కాసనగొట్టు విజయ్, కోదాడి భాస్కర్, పిట్ట వినయ్, కుక్క వంశీ, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో మున్నూరు కాపుల సత్తా చాటాలి

-మున్నూరుకాపు ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు 2026 డైరీని ఆవిషరించిన ప్రముఖులు

తెలంగాణ ప్రత్యేక జనవరి 25 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో





ఖమ్మం అర్బన్ మండలం పుట్టకోట దగ్గరలోని PVNR ఫంక్షన్ హాల్ జరిగిన మున్నూరుకాపు ప్రభుత్వ ఉద్యోగ ,విశ్రాంతి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది..డైరీ ఆవిష్కరణను ఖమ్మం మున్నూరుకాపు సంఘం సీనియర్ నాయకులు =జీజ కృష్ణ, ఉద్యోగులు సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బాల శ్రీనివాస్ ఇతర ప్రముఖులు నూతన డైరీని ఆవిషరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతు ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది ఉన్నారు.. మున్నూరుకాపు కులస్తులు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలని వారు కోరారు.. అలాగే మున్నూరుకాపు ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులకు ఎలాంటి సమస్యలు ఉన్నా వారి సమస్యలు పరిష్కరించేందుకు మా సంఘం ముందు ఉంటుందని సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాల శ్రీనివాస్ అన్నారు..రాబోయే రోజుల్లో మున్నూరు కాపులు తమ ప్రభావాన్ని చూపాలని వారు పిలునిచ్చారు.. డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పెద్ద బోయిన నాగరాజు, కర్నాటి సోమయ్య, నిర్మల సూరిబాబు, మేకల బిక్షయ్య ,ఏనుగుల రాజు పటేల్, సత్యనారాయణ పటేల్. పసుపులేటి శ్రీనివాస్, పగడాల రాంప్రసాద్, రాకం శ్యామ్ బాబు , శారద రంగా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు..

## మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి లను అనుచిత వ్యాఖ్యలను దూషించిన
## మాజీ ఎమ్మెల్యే బొల్లం పై కేసు నమోదు చేయాలని కాంగ్రెస్ నాయకులు డీఎస్పీకి పిటీషన్

కోదాడ : జనవరి 25(తెలంగాణ పత్రిక)

మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి లను దూషించిన మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పై కేసు నమోదు చేయాలని కాంగ్రెస్ నాయకులు ఆదివారం మూకుమ్మడి గా వెళ్లి డీఎస్పీకి శ్రీనివాస్ రెడ్డి కి పిటీషన్ అందజేసారు. ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తుల పై ఇష్ట మైన రీతి లో మాట్లాడి ,వారి స్థాయిని కించ పరచడమే కాకుండా, నియోజకవర్గ ప్రజల మనోభావాలు దెబ్బ తీసేవిధంగా ఉన్నాయని పిటిషన్ లో వెల్లడించారు. శాంతి యుతంగా ఉన్న కోదాడ లో ఒక మాజీ ప్రజా ప్రతినిధి అయి ఉండి అలజడులు సృష్టించే విధంగా ఉన్న ఆయన తీరుపై తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. గతం లో కూడా పలుసార్లు ఇటువంటి వ్యాఖ్యలు చేశారని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పిల్లుట్ల శ్రీనివాస్, రావెళ్ల కృష్ణారావు, ఎండి. ఖాజా భాయ్, తిపిరి శెట్టి రాజు, వేమూరి విద్యాసాగర్, నెమ్మాది దేవమణి, ప్రకాష్ బాబు, తిప్పని శ్రీనివాస్, చామర్తి బ్రహ్మం, ముస్తఫా, వంగవీటి శ్రీనివాసరావు, ఏసు పాదం, మల్లు నాగిరెడ్డి, మల్లు వెంకట్ రెడ్డి, బోలి శెట్టి రాము, కుర్రి గోపయ్య, ఎస్కే పాషా, షేక్ ఇక్బాల్, సిరం శెట్టి వెంకటేశ్వర్లు లైటింగ్ ప్రసాద్ తదితరులు నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



# అంబేద్కర్ ఆశయాల సాధనకు యువత కృషి చేయాలి: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్చెరు నియోజకవర్గం జనవరి 24 తెలంగాణ పత్రిక**

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని చైతన్య నగర్?లో గల బాబు జగ్జీవన్ రామ్ ఫంక్షన్ హాల్?లో అంబేద్కర్ యువజన సేవా సమితి నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు ఆచరణలో పెట్టాలని, ముఖ్యంగా యువత సామాజిక న్యాయం, సమానత్వం కోసం ముందుకు రావాలని



ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు సపాన దేవ్, శంకర్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు రుద్రారం శంకర్, నర్రా బిక్షపతి,



పృథ్విరాజు, వెంకటేష్, శ్రీ రాములు పాల్గొన్నారు. అలాగే సమితి నూతన అధ్యక్షులు బి. కృష్ణ, ప్రధాన కార్యదర్శి శ్రీధర్?తో పాటు సమితి సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణలను,మూడవ బ్రిడ్జి నీ పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్







**వేములవాడ, జనవరి,25, తెలంగాణ పత్రిక.**

వేములవాడ పట్టణంలోని బస్ డిపో పక్కన నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అధికారులతో కలిసి పరిశీలించారు...నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలని విప్ సూచించారు.. విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది. .ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్నారు. గత ప్రభుత్వం పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని మోసం చేసింది. ప్రజా ప్రభుత్వం వచ్చాక పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం. 144 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి వారిని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేస్తున్నాం.5 కోట్ల పైచిలుకు నిధులతో వాటి నిర్మాణం శరవేగంగా జరుగుతోంది..లబ్ధిదారులు స్వయంగా వచ్చి ఇంటి నిర్మాణం పర్యవేక్షిస్తు ఆనందంగా ఉన్నారు..రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల పైచిలుకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశాం..ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడం జరిగింది..వేములవాడ నియోజకవర్గంలో వేగంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయి.. ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం ఊపందు కోవడంతో అన్ని వర్గాల వారు సంతోషంగా ఉన్నారు..ప్రతి ఒక్కరికి ఉపాధి లభిస్తున్నది..నిన్నటి రోజు కనగర్తి గ్రామంలో మూడు ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశాశీలో పాల్గొన్నాను.. వారి స్వంత ఇంటి కల నెరవేరడం పట్ల లబ్ధిదారుల కళ్ళలో ఆనందం కనిపించింది..మళ్లీ ప్రజా ప్రభుత్వం రావాలని ప్రతి ఒక్కరి ఆశీర్వాదాలు అందిస్తున్నారు..2015 లో గత ప్రభుత్వం తిప్పాపూర్ మూడవ బ్రిడ్జి నిర్మాణం కోసం శంకుస్థాపన చేసి అలాగే వదిలేశారు. బ్రిడ్జి నిర్మాణం లేకున్నా వీడియోళ్లలో వాహనాలు పోయినట్లు చూపెట్టారు..మూడవ బ్రిడ్జి నిర్మాణం పనులు ప్రారంభించాం త్వరలోనే పనులు పూర్తి చేస్తాం..నేడు పనులను స్వయంగా పరిశీలించడం జరిగింది.. వేములవాడ రాజన్న ఆలయం పట్టణాన్ని అభివృద్ధి చేస్తున్నాం..టెంపుల్ సీటిగా వేములవాడ అభివృద్ధి చేస్తున్నాం మూలవాగులో మురికి నీరు కలవకుండా ఉండేందుకు 10 కోట్లతో పనులు చేపడుతున్నాం ఇప్పటికే పైపులు వచ్చి ఉన్నాయి నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్నాం.:

# శ్రీ సరస్వతి శిశుమందిర్ 1971-2018 పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం








**మెదక్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక 25 జనవరి**

క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యను అందించిన విద్యా సంస్థలో వారందరు చదివారు.పాఠశాల ఆవిర్భవించిన నాటి నుంచి యాభై ఏళ్ళలో ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు చదివిన విద్యార్థులు ఒక చోట కలిశారు. గురువులను కలిసి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. గ్రూప్, సెల్ఫీ ఫోటోలు దిగి సందడి చేశారు. విద్యా బుద్ధులు నేర్పించిన ఆచార్యులను సన్మానించారు. సుదీర్ఘ విరామం అనంతరం స్నేహితులు కలవడంతో ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.ఇందుకు మెదక్ లోని వినాయక కన్వెన్షన్ హాల్ వేదికైంది. పట్టణంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ 1971-2018 వరకు ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు చదివిన పూర్వ విద్యార్థులు, పూర్వ ఆచార్యుల సమ్మేళనం అట్టహాసంగా జరిగింది. ముఖ్య వక్తగా హాజరైన శ్రీ సరస్వతి విద్యా పీఠం తెలంగాణ ప్రాంత సంఘటన మంత్రి పతకమూరి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ప్రపంచంలో అతి పెద్ద విద్య శిక్షణ సంస్థ సరస్వతి శిశుమందిర్ అని, ఇందులో చదివిన విద్యార్థులు విలువలు, సంస్కారంతో పెరిగారన్నారు. ప్రతి మండలంలో శిశు మందిర్ పాఠశాల ఉండాలని, జిల్లా కేంద్రంలో ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలకు దీటుగా ఉండాలన్నారు. మాతృ భాష ద్వారా సంస్కృతి, ధర్మం రక్షించబడుతుందన్నారు. క్షేత్ర పూర్వ విద్యార్థి పరిషత్ సంయోజక్ హరిస్మరన్ రెడ్డి మాట్లాడుతూ యువతను జాగృతం చేసేందుకు, సనాతన ధర్మం వైపు తీసుకెళ్ళేందుకు 1952 లో గోరక్ పూర్ లో శిశు మందిర్ పాఠశాల ప్రారంభం అయిందన్నారు. ఒక కోటికి పైగా ఉన్న పూర్వ విద్యార్థులు అన్ని రంగాలను ప్రభావితం చేస్తున్నారని అన్నారు. సీఐ మల్కాజి రాఘవేంద్ర మాట్లాడుతూ శిశు మందిర్ పాఠశాలలో చదవడం పూర్వ జన్మ సుకృతమన్నారు. పాఠశాలలో చిన్నప్పుడు ఖాకీ యూనిఫాం ధరించిన తనకు నిజ జీవతంలో భాగమైందన్నారు. సీఐ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ శిశు మందిర్ పాఠశాల చదువుతో పాటు విలువలు నేర్పాయన్నారు.అటవీ శాఖ రేంజ్ అధికారి విష్ణువర్ధన్ రావు మాట్లాడారు. పట్టణంలో నిర్మించే పాఠశాల నూతన భవన నిర్మాణనికి పూర్వ విద్యార్థులు పెద్ద ఎత్తున విరాళాలు ప్రకటించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాల అలరించాయి. సమ్మేళనానికి వేయి మంది పూర్వ విద్యార్థులు, 150 మంది పూర్వ ఆచార్యులు హాజరయ్యారు.కార్యక్రమంలో శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాల ప్రబంధకారిణి అధ్యక్షులు గంజి శ్రీనివాస్, కార్యదర్శి దేవదత్తు, సహా కార్యదర్శి సుధాకర్, శిశు మందిర్ సమితి అధ్యక్షులు డా. భానుచందర్, సహా అధ్యక్షులు బండి వెంకటేశ్వర్లు, మెదక్ విభాగ్ కార్యవాహ నాగభూషణం, ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ సమితి చైర్మెన్ రాజ్ కుమార్, పాఠశాల ప్రధానాచార్యులు ఆనంద్ రెడ్డి, విభాగ్ శైక్షనిక్ ప్రముఖ్ వెంకట్ రాంరెడ్డి, పాఠశాల బాధ్యులు మల్కాజీ సత్యనారాయణ, చోళ పవన్, నారాయణ, పిప్పిరి రవీందర్, సమ్మేళనం నిర్వాహకులు బండి నరేష్, రాఘవేందర్, శివ భార్గవ్, నవీన్, సంతోష్ కుమార్ , సుధాకర్, నాగరాజు, ప్రబంధకారిణి, సమితి సభ్యులు, పాఠశాల ఆచార్య బృందం పాల్గొన్నారు.

# శ్రీరంగాపూర్ లో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం




**తెలంగాణ పత్రిక శ్రీరంగాపూర్ మండల్ తేదీ 25 జనవరి 2026**

మండల కేంద్రంలో ఈరోజు తహసిల్దార్ పిలుపుమేరకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తాసిల్దార్ ఆఫీస్ నుంచి అంబేద్కర్ చౌక్ వరకు ర్యాలీ తీయడం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ రాజు మాట్లాడుతూ ఓటు యొక్క ఆవశ్యకత గురించి క్షుణ్ణంగా వివరించారు జనవరి 25న ప్రతి ఏటా జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా జరుపుకోవాలని ఓటును అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రాధాకృష్ణ సూపరిండెంట్ ఎమ్మార్వో ఆఫీస్ స్టాఫ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీహరి రాజు, రామచంద్రయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.ద

# అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

**జుక్కల్ ఆర్సి/ తెలంగాణ పత్రిక జనవరి 25**



నిజాంసాగర్ మండలం మంగ్లూరు గ్రామానికి చెందిన గైనీ శ్యామయ్య శనివారం మధ్యాహ్నం తన ఇంటిలోని దూలానికి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. తండ్రి ఇల్లు నిర్మించడం, ట్రాక్టర్ కొనుగోలు చేయడం వల్ల అప్పులు ఎక్కువై తీవ్ర మనస్తాపానికి గురై శ్యామయ్య ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడని మృతుని కుమారుడు దుర్గాప్రసాద్ ఆదివారం నిజాంసాగర్ పోలీస్ స్టేషన్?లో ఫిర్యాదు చేశారు.

ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్?ఐ శివకుమార్ తెలిపారు.

# రంగస్థలం రారాజు రమేష్ కు అరుదైన అవార్డు




**తెలంగాణ పత్రిక జనవరి 25 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో**

రంగస్థలం రారాజుగా వెలుగొందుతున్న ఎర్ర రమేష్ కు అరుదైన అవార్డు దక్కింది.రుద్ర బెస్ట్ హెల్పింగ్ ఫౌండేషన్ హైదరాబాదు వారి ఆధ్వర్యంలో బంగారు నంది మరియు ఆల్ ఇన్ వన్ టాలెంట్ అవార్డులో శ్రీ సత్య సాయి నిఘా మగం శ్రీనగర్ కాలనీ పంజాగుట్ట హైదరాబాదు నందు రెండు తెలుగు రాష్ట్రాల కళాకారులు కవులు రచయితలు వివిధ కళా రంగాల్లో నిష్ణులైన ప్రముఖులకు ఈ అవార్డుతో సత్కరించడం జరిగింది.ఇందులో భాగంగా ఖమ్మం జిల్లా వాసి ప్రభుత్వ రహదారులు పవనముల శాఖలో టెక్నికల్ ఆఫీసర్ గా పని చేస్తూ రుతుతో పాటు ప్రవృత్తిగా వివిధ సామాజిక సేవా కళా రంగాలలో తనదైన ప్రతిభ చాటుతూ ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ వైస్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న ప్రముఖ కళాకారుడు కవి రచయిత కాస్ట్యూమ్స్ డిజైనర్ మిమిక్రీ కళాకారుడు ఎర్ర రమేష్ కు ఆల్ ఇన్ వన్ టాలెంట్ అవార్డును చైర్మన్ రుద్ర శ్రీనివాసరావు చేతుల మీదుగా అందుకున్నారు.యాంకర్స్ అండ్ డైరెక్టర్ శిరీష రెడ్డి చేతుల మీదుగా వారు సమక్షంలో ఈ అవార్డును పొందారు.అనంతరం అవార్డు గ్రహీత అయిన రమేష్ ను ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ కార్యదర్శి కే శ్రీనివాస్ ప్రముఖ హైకోర్టు న్యాయవాది నేరెళ్ల శ్రీనివాసులు అదే వేదికపై వారికి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తమకు అవార్డు ఇచ్చినటువంటి ఫౌండేషన్కు ఈ అవార్డు రావడానికి సహాయ సహకారాలు అందించినటువంటి ప్రతి ఒక్కరికి ప్రముఖులకు ముఖ్యులందరికీ తమ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.

# బోధన్ కంటి వైద్యునికి భగవద్గీత పుస్తకం బహుకరణ

**-బీర్కూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు సీతాలే రమేష్**



కోటగిరి తెలంగాణ పత్రిక జనవరి 25.

బీర్కూరు మండల కేంద్రంలోని డాక్టర్ కె.వి.రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ తరుపున బోధన్ లయన్స్ కంటి ఆసుపత్రి వైద్యుడు సతీష్ ప్రతి మంగళవారం బీర్కూర్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తుంటారని లైన్స్ క్లబ్ ఆఫ్ బీర్కూర్ అధ్యక్షులు సితాలే రమేష్ తెలిపారు. డాక్టర్ సతీష్ బీర్కూరు మండలంలోని చుట్టుపక్కల గ్రామాల వారికి ఉచితంగా కంటి పరీక్షలు చేస్తూ మోతి బిందు ఉన్న వారిని గుర్తించి వారికి బోధన్ ఆసుపత్రి నందు ఉచిత కంటి ఆపరేషన్ చేయుటకు తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. ఆయనకు బీర్కూర్ క్లబ్ తరపున భగవద్గీత గ్రంధాన్ని (బహుకరణ) అందజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి మేకల గాలయ్య జోన్ చైర్మన్ పొట్టూరి సంతోష్ భరత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

# సేవే లక్ష్యంగా రాజకీయ ప్రస్థానం ఉప సర్పంచ్ మూగు నాగరాజు శర్మ



ఇల్లంతకుంట జనవరి 25 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట ప్రజలకు దగ్గరుండి సేవ చేయాలనే ఉద్దేశంతో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చినట్లు ఉపసర్పంచ్, ప్రముఖ పురోహితుడు మూగు నాగరాజు శర్మ తెలిపారు. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ వాసులకు గంగాధర క్షేత్ర వ్యవస్థాపకుడు కీర్తిశేషులు శ్రీ మూగు దామోదర శర్మ జ్ఞాపకార్థంగా ప్రతి ఇంటికి మంచినీటి బబుల్ క్యాన్‌లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొత్తం 66 బబుల్ క్యాన్‌లను గంగాధర క్షేత్రం తరపున కాలనీవాసులకు అందజేశారు.ఇదివరకే మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద మినరల్ వాటర్ ప్లాంట్?ను ఏర్పాటు చేసినట్లు ఆయన గుర్తు చేశారు. భవిష్యత్తులో గ్రామంలో మూడు మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఉపసర్పంచ్ మూగు నాగరాజు శర్మ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో గంగాధర క్షేత్ర సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుడి కుమారుడి, కుమార్తెల నూతన వస్త్ర అలంకరణ మహోత్సవంలో పాల్గొన్న బిజెపి నేతలు



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 25, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని ~వీ= గార్డెన్లో బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ మల్లారపు సంతోష్ రెడ్డి కుమార్తెలు మరియు కుమారుడి నూతన వస్త్ర అలంకరణ మహోత్సవంలో బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు శ్రీ రెడ్డబోయిన గోపి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముస్తాబాద్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ సిరికొండ శ్రీనివాస్ , జిల్లా ఉపాధ్యక్షులు శీలం రాజు , జిల్లా కార్యదర్శి మీస సంజీవ్ , జిల్లా కౌన్సిల్ మెంబర్ చందుపట్ల లక్ష్మారెడ్డి, ముస్తాబాద్ మండల అధ్యక్షులు శ్రీ సౌల్ల క్రాంతి కుమార్, ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షులు శ్రీ రేపాక రామచంద్రం రెడ్డి మరియు బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐక్యమత్యంతోనే సంఘం అభివృద్ధి చెందుతుంది గుండాటి కృష్ణారెడ్డి




ఇల్లంతకుంట, జనవరి 25 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర కళ్యాణ మండపంలో మండల శాఖ అధ్యక్షుడు భూంపల్లి రాఘవరెడ్డి అధ్యక్షతన ఆదివారం రెడ్డి సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధుల ఆత్మీయ సన్మాన కార్యక్రమం చేపట్టగా, గుండాటి కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా గుండాటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో నిర్ణయాత్మక శక్తిగా రెడ్డిలు ఎదగాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను నిరుపేద రెడ్డిలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సంఘ సభ్యులు తరచుగా సమావేశాలు నిర్వహించుకుంటూ ఐక్యంగా ముందుకు సాగాలని అన్నారు. జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వసతి గృహం, వృద్ధాశ్రమం ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో అధిక స్థానాలు కైవసం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఇటీవల ఎన్నికైన సర్పంచ్?లు, ఉపసర్పంచ్?లు, వార్డు సభ్యులను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు భూంపల్లి రాఘవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, సెస్ డైరెక్టర్ రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ రమణారెడ్డి, ఏఎంసీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఫ్యాక్స్ చైర్మన్ తిరుపతి రెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, ఎంఎస్ అధ్యక్షురాలు కట్ట సౌమ్య, రెడ్డి సంఘం నాయకుడు రవీందర్ రెడ్డి, ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తూముకుంట్ల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్లిష్టమైన విపుల్ శాస్త్రచికిత్స ద్వారా రోగిప్రాణాలను కాపాడిన మలక్ పేట యశోద హాస్పిటల్ వైద్యులు





**-ఫ్యాంక్రియస్ సంబంధిత వ్యాధులు ప్రారంభ దశలోనే చికిత్స చేయించుకోవాలి**

నల్గొండ జిల్లా బ్యూరో// జనవరి 25:(తెలంగాణ పత్రిక):-

ఫ్యాంక్రియాస్ అగ్న్యాశయం సంబంధిత వ్యాధులు ప్రారంభ దశలో ఎక్కువగా లక్షణాలు చూపించకపోయినా కీలక అవయవాలను ప్రభావితం చేసినప్పుడు ఆకస్మికంగా ప్రాణాయాపేస్థితికి దారి తీస్తాయి ముఖ్యంగా ప్యాంక్రియాస్ తల భాగంలో ఏర్పడే గడ్డ లేదా కణితి కాలేయం నుంచి పిస్తరసం ప్రవహించే నాలాన్ని అడ్డుకోవడం వల్ల అబ్ స్ట్రెక్టీస్ జాండీస్ ఏర్పడుతుంది. ఈ పరిస్థితి సకాలంలో గుర్తించి చికిత్స చేయకపోతే తీవ్రమైన ఇన్ఫెక్షన్లు అవయవ వైఫల్యము కొన్ని సందర్భాల్లో ప్రాణ నష్టం కూడా సంభవించే అవకాశం ఉంటుంది. ఇటువంటి క్లిష్ట పరిస్థితులు తొందరగా నిర్ధారణ ఆధునిక ఇమేజింగ్ పరీక్షలు మరియు సమయానికి జరిగే క్లిష్టతరమైన శాస్త్ర చికిత్స ప్రాణాలను కాపాడగల మార్గం ఇలాంటి అత్యంత క్లిష్టమైన మరియు అధిక ప్రమాద స్థితిలో యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మలక్పేట్ వైద్యులు ఒక మధ్య వైస్ కూడా అయిన రోగిప్రాణాలను వీపులు ఫ్యాం క్రియాటి కోడ్యూడెనెకట్టమి అని అత్యంత క్లిష్టమైన చాతర శిక్ష ద్వారా విజయవంతంగా కాపాడారు. నల్గొండ జిల్లా షాపల్లికి చెందిన కే ఉపేందర్ 48 సంవత్సరాలు ఒక వారం రోజులుగా కళ్ళల్లో పసుపు రంగు కనిపించడంతో 6 9 2025న యశోద హాస్పిటల్ లో చేరారు వైద్య పరీక్షలు మరియు ఆధునిక ఇమేజింగ్ లో ఫ్యాంక్రియాస్ తల భాగంలో పెద్ద గడ్డ ఉండటం వల్ల మూత్రనాలం ఒత్తిడికి గురై రసం ప్రవాహం ఆగిపోయినట్లు నిర్ధారణ అయింది. దీంతో ఆబ్స్ట్రక్టన్ జాండీస్ ఏర్పడు ఏర్పడింది అదనంగా రోగికి టైప్ టు డయాబెటిస్ హైపర్ టెన్షన్ మరియు శ్వాస సంబంధిత సమస్యలు కూడా ఉండటంతో యేసు మరింత క్లిష్టంగా మారింది. రోగిని సమగ్రంగా పరిశీలించిన అనంతరం సర్జికల్ గ్యాస్ట్రాలజీ అంజలని అనస్తీసియా మరియు క్రిటికల్ కేర్ విభాగాల వైద్యులు కలిసి చర్చించారు వ్యాధి స్వభావం పరిమాణం మరియు వ్యాప్తిని పరిగణలోకి తీసుకొని వీపులు శాస్త్ర శిక్ష రోగి ప్రాణాలను కాపాడగల ఏకైక మార్గమని వైద్య బృందం నిర్ణయించింది అత్యంత క్లిష్టమైన శాస్త్ర చికిత్స ప్రాంతీయ తల భాగంలోని గడ్డతోపాటు ప్రభావిత పిత్తనాళాన్ని తొలగించారు అనంతరం పితారసం మరియు ఆహార జీర్ణక్రియ సజావుగా కొనసాగేందుకు జాగ్రత్త పునర్నిర్మాణం చికిత్స చేశారు. ఈ ప్రక్రియ కీలకమైన రక్తనాళాలు మరియు అవయవాలను రక్షించారు ముఖ్యమైన శాస్త్ర చికిత్సలు ప్యాంక్రియాస్ తల భాగంలో గడ్డ తొలగింపు, పిత్తనాలం మరియు జీర్ణనాళాల పునర్నిర్మాణం, కీలక రక్తనాళాలు మరియు అవయవాల సంరక్షణ ఇది అత్యంత క్లిష్టమైన మరియు తీవ్రమైన ప్రమాదంతో కూడిన ఫ్యాంక్రియాస్ విధానం అత్యంత సాంకేతిక నైపుణ్యం మరియు వివాదాల మధ్య సమన్వయం అవసరమైన శాస్త్ర చికిత్స రోగికి అనేక వైద్య సమస్యలు ఉన్నప్పటికీ శాసన చికిత్స విజయవంతమై ఐసీయూ సమయంతో రోగి క్రమంగా కోరుకున్నారు ఈ యొక్క శాసనసభ్యులు అత్యధిక శాస్త్ర చికిత్స సదుపాయం అనుభవమైన అనుభవం అగ్నిలైన సర్జికల్ వైద్యులు ఐసియు మరియు క్రిటికల్ కేర్ సేవలు యశోద హాస్పిటల్ లో అన్ని శాఖలలో అందుబాటులో ఉన్నాయని అత్యంత క్లిష్టమైన ఫ్రాంక్రియస్ మరియు గ్యాస్ట్రాలజీస్ చికిత్సలు అత్యవసర పరిస్థితులు కూడా సమర్థవంతంగా నిర్వహించగల సామర్థ్యం యశోద హాస్పిటల్ ఉందని యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మాలక్పేట్ డైరెక్టర్ గోర్కంటి పవన్, యూనిట్ హెడ్ కె శ్రీనివాస్ రెడ్డి, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర తెలిపారు.

# నేడు పంచాయతీ కార్యాలయాలలో కొత్త శోభ

## నూతన సర్పంచుల ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకం రెపరెప





అశ్వరావుపేట ఆర్ సి, జనవరి 25, తెలంగాణ పత్రిక.

తెలంగాణ రాష్ట్రంలోని పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వ పంచాయతీ అభ్యర్థులు రికార్డ్ స్థాయిలో గెలుపొందడం జరిగింది అనే విషయం అందరికీ తెలిసిందే. గత ప్రభుత్వశీ చేసిన తప్పును ఎత్తిచూపుతు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతిష్టాత్మకంగా పంచాయతీ ఎన్నిక లు నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికలలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అభ్యర్థులు అత్యధిక స్థాయిలో గెలుపొందడం తో పంచాయతీ కార్యాలయాలలో నేడు జరగబోవు గణతంత్ర వేడుకలు నూతన సర్పంచుల చేతులు మీదుగా త్రివర్ణ పతాకం ఎగరనుండటం కొత్త శోభ సంతరించుకోనుంది. గత కొన్ని సంవత్సరాలుగా పంచాయతీ కార్యాలయాలలో త్రివర్ణ పతాక ఆవిష్కరణ పంచాయతీ కార్యదర్శుల మధ్య జరిగింది. నేటి నుండి ప్రజల చేత ఎన్నుకోబడినటువంటి ప్రజాప్రతినిధుల ద్వారా జరగనుండటం స్థానిక ప్రజలకు ఆనంద దాయకం. ముఖ్యంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గ స్థాయిలో నేడు జరగబోవు జనవరి 26 గణతంత్ర వేడుకలలో మువ్వన్నెల జెండా మురిసిపోనుందని, ఈ నియోజకవర్గ ప్రాంత అత్యంత గిరిజన మహిళ సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొందడంతో ఇంతటి ప్రతిష్టాత్మక కార్యక్రమం తమ చేతుల మీదుగా జరుగుతున్న సందర్భం కోసం కొన్ని సంవత్సరాలుగా వేచి ఉన్నామని వారు ఆనందానికి లోనయ్యారు. ఇంతటి మహత్కార్యం కోసం నూతన సర్పంచులు మరియు ఉప సర్పంచులు, వార్డ్ మెంబర్లు స్థానిక పంచాయతీ కార్యాలయాలను అత్యంత సుందరంగా తీర్చిదిద్ది స్థానిక ప్రజలకు, ప్రభుత్వ అధికారులకు కొత్త తరహాగా ఆహ్వానం పలకడం గమనార్హం.